శ్రీమతే రామానుజాయ నమః

శ్రీవైకుంఠగద్యమ్

***యామునార్యసుధామ్భోధిమవగాహ్య యథామతి ।**

ఆదాయ భక్తియోగాయ రత్నం సందర్శయామ్యహమ్ ॥

(యామునాచార్యులవారు గా చెప్పబడే ఆళవందార్ అనే అమృతసాగరంలో అవగాహించి నా బుద్ధికి అందినంత వరకు భక్తియోగమనే రత్నమును ఎత్తి లోకమునకు నేను చూపుచున్నాను.)

అవతారిక: శ్రీభాష్యకారులు ఇదివరకే రెండు గద్యలని సాయించినప్పుడు మూడవగద్యని సాయించాలని ఎందుకు అనుకున్నారు? అంటే, మొదటి రెండు గద్యలున్నూ శ్రీభాష్యకారులు తమంతట తామే అనుసంధించినట్లు ఉన్నది. "ఈవిధంగా తమ మనోభావంచేత నిశ్చయించుకొని ఈ శరణాగతి అనే అర్థము, తాటిచెట్టునీడ దాని మూలంతోటే ఉన్నట్టుగా తమ ఒక్కరివరకే ప్రసరించి ఆగిపోకుండా, కల్పకవృక్షఛాయలాగ అందరికీ ఉపకరించేదిగా ఉండాలి, అందరూకూడా ఉపాయోపేయాలని గురించిన అనుష్ఠానాన్ని పొందాలి అని భావించి, ఈ గద్యలో ఇతరులకి ఉపదేశం చెయ్యనారంభించేరు. పెద్దదైన శరణాగతిగద్యలో సామాన్యంగా సర్వేశ్వరుడిని గురించిన తమ ప్రార్థనగా సాయించేరు. శ్రీరంగగద్యలో సౌలభ్యానికి పరాకాష్ఠ చివరిమెట్టు అయిన సర్వేశ్వరుడిని గురించి ఆయన ఎదురుగా తాము ప్రార్థించినట్లు సాయించేరు. ఈ శ్రీవైకుంఠగద్యలో పరత్వానికి చివరిహద్దైన శ్రీవైకుంఠ నాథుడినిగురించి తన శిష్యులకీ,దాసులకీ వాళ్ళు చెయ్యవలసినవాటిని ఉపదేశం చేస్తున్నారు.

శ్రీభాష్యంలో భక్తిని ఉపాయంగా నిర్ణయించి, ఈ గద్యల్లో ప్రపత్తిని ఉపాయంగా చెప్పటం ఒకదానికొకటి వ్యతిరేకంకాదా అనే ప్రశ్న వస్తోంది. శ్రీభాష్యంలో భక్తిని ఉపాయంగా నిర్ణయం చెయ్యటం – లోకంలోనున్న వేదబాహ్యములైన మతాలకి చెందినవాళ్ళు ఉపాయాలని గురించి ఎన్నో విధాలుగా చెప్పటంచేత, బ్రహ్మసూత్రాలను అనుసరించి వేదాన్తసిద్ధమైన ఉపాయమేది అనేదాన్ని చూపించటంకోసమే. ఆ మతాలకి చెందినవాళ్ళు కొందరు (శాస్త్రవిరుద్ధమైన) స్త్రీపురుషసంయోగం, నిర్వాణస్త్రీపూజ మొదలైన వాటిని మోక్షానికి ఉపాయం అంటున్నారు. మరికొంతమంది "శివుడు మొదలైన దేవతలని ఉపాసించటమే మోక్షానికి ఉపాయము" అని అంటారు. పూర్వమీమాంసకులు "దేవతలు అవసరం లేదు, కర్మమే మోక్షోపాయము" అంటారు. మాయావాదులు "నిర్విశేషజ్ఞానమైన బ్రహ్మమును గురించిన జ్ఞానమే మోక్షపాయము" అంటారు. ఈవిధంగా ఎన్నోరకాలుగా చెప్పే వేదవిరోధులని, అపార్థాలని చెప్పేవాళ్లనీ నిరసించటానికి "మీరు చెప్తున్న శాస్త్రవాక్యాలకి అర్థం మీరు

---

*శరణాగతి గద్యప్రారంభమందును. శ్రీరంగగద్యప్రారంభమందును ప్రారంభశ్లోకమువలెనే ఈ శ్లోకముకూడ తనియను కాదు. సందర్శయామ్యహమ్ (నేను చూపుచున్నాను) అని పూర్తిచేయుటచే ఇది శ్రీభాష్యకారుల శ్లోకమే. పెరియవాచ్చాన్పిళ్ళై వ్యాఖ్యానించకపోయినను, శ్రీ వేదాంతదేశికులు దీని భావమును వివరించియున్నారు. "ఇచ్చట భక్తియోగము అని చెప్పబడినది స్వయంప్రయోజనముగా సర్వేశ్వరుని అనుసంధించు భక్తిని చెప్పునదే. అట్లు చెప్పుకొననిచో ఈ గద్యములోనే పైన "సర్వేశ్వరుని పొందుటకు ఆయనయొక్క శ్రీపాదకమలములయందు ప్రపత్తి తప్ప వేయి కల్పకోటులకాలమైనను నాకు వేరు సాధనము లేదు అని తలంచినవాడై" అని సాయించినది వ్యతిరేకించును" అని వేదాంతదేశికులు సాయించియుండుటచేత ఈ శ్లోకము శ్రీభాష్యకారులదే అని నిశ్చయించవచ్చును.

చెప్తున్నట్లు కాదు, యుక్తులతోను, స్మృతులు మొదలైన ఇతరప్రమాణాలతో చూచినప్పుడు "కర్మయోగం జ్ఞానయోగం అనే అంగాలచేత ఉపకారం పొందిన భక్తియే మోక్షానికి ఉపాయం" చెప్పటమే ఉపనిషత్తులలో అధికంగా కనబడుతున్న నిర్ణయం." అని సాధించవలసి ఉన్నందున, భక్తియోగాన్ని ఉపాయంగా చూపించేరు. తమ మనోభావ మైన ప్రపత్తినికూడ అక్కడక్కడ తెలిపినప్పటికీ, బాగా ఎక్కువగా చెప్పబడిన బ్రహ్మవిద్యలని ముఖ్యంగా తీసుకొని అలా వివరించేరు. దీనిని గమనించని మందబుద్ధులకి అనుష్ఠించటానికి కష్టసాధ్యమైన ఉపాసనరూపమైన భక్తి ఒక్కటే మోక్షానికి ఉపాయమని భ్రమించి వదలి వెళ్ళకుండా ఈ మూడు గద్యలలో వారికి ఉపాయమై యున్నది ప్రపత్తియే అని చూపుతున్నారు. అందులో మొదటి గద్యమైన శరణాగతిగద్యలో ఉపనిషత్తులలో బాగా ఎక్కువగా చెప్పబడిన భక్తి కలగటానికి, బ్రహ్మప్రాప్తి అయిన పురుషార్థం లభించటానికీ చివరి ఉపాయం ప్రపత్తే అనే విషయాన్ని వివరించేరు. భక్తి పరిపూర్ణమవటానికి ప్రపత్తియే అవసరమని ప్రపత్తియొక్క గొప్పదనాన్ని ఈ గద్యలో చెప్పటాన్ని చూచిన కొందరు "ప్రపత్తి భక్తికి అంగమై భక్తియే ముఖ్యమైన ఉపాయమౌతుందా?" అని సందేహించటానికి అవకాశం ఉన్నది. అట్లు సంశయించకుండా ఉండటానికి రెండవగద్యమైన శ్రీరంగగద్యలో అనుష్ఠించటానికి సులువైనదై జీవాత్మయొక్క అత్యన్తపరతంత్రస్వరూపానికి తగినదై మరొకదాన్ని దేన్నీ అంగంగా ఎదురుచూడని, స్వతంత్రమైన ప్రపత్తియే ఉపాయము అనే విషయాన్ని తెలిచేసేరు. ఇక ఈ విధంగా ఉపాయాన్ని గురించిన నిర్ణయం కలిగిన తరువాత, ఈ శ్రీవైకుంఠగద్యలో ఈ ఉపాయంచేత పొందబడే పరమపదంతాలూకు గొప్పతనాన్నీ, ఆ దేశపు స్వామియై అనుభావ్యుడైన శ్రీవైకుంఠనాథుడి గొప్పతనాన్నీ ఆయనని అనుభవించినందువలన కలిగే కైంకర్యాన్నీ, అడిగేవారికి అభినివేశం కలగటానికీ ప్రసాదించి, "ఈ విషయంలో అభినివేశం పొందే భాగ్యశాలులు ఈ అరుదైన ప్రయోజనాన్ని పొంది సుఖముగా జీవింతురు గాక!" అని మొదటి రెండు గద్యలలో విస్తారంగా చెప్పబడిన ఉపాయాన్ని సంగ్రహంగా చెప్పి, పొందవలసిన ఉపేయాన్ని విస్తారంగా ప్రసాదించి పూర్తి చేస్తున్నారు.

ఈ గద్యము ఆరు చూర్ణికలతో నున్నది. అందులో మొదటి చూర్ణికతో శరణ్యుడైన పరమాత్మస్వరూపం, రూపం, గుణము, విభూతి (ఐశ్వర్యం) అనేవాటి విశిష్టతనీ శరణుపొందేవాడైన తాను శేషత్వాది లక్షణాలను గలిగినవాడనీ అనుసంధించుకొని "ఇటువంటి నాకు ఆ పరమాత్మని పొందటానికి ప్రపత్తి తప్ప ఎప్పటికీ వేరు ఉపాయము లేదు" అనే నిశ్చయంతో పరమాత్మయొక్క సౌశీల్యం, సౌలభ్యం మొదలైన గుణాలనే తనకి పట్టుకొమ్మలుగా, ఆయన శ్రీపాదాలను శరణుకోరవలెను అంటున్నారు. రెండవ చూర్ణికలో ఈ విధంగా శరణు పొందటం, ప్రయోజనాన్ని పొందటానికి ఒకసారే శరణుపొందితే చాలినప్పటికీ, మనస్సు ఇతరవిషయాల్లో ములిగిపోకుండా ఉండటానికి, తమకి కాలక్షేపం కావటానికీ ఈ శరణాగతిని ప్రతినిత్యమూ అనుసంధానము చేసుకొనవలెనని అన్నారు. మూడవ చూర్ణికలో ఈ శరణాగతినిష్ఠుడికి పరమపదాన్ని పొందటంకోసం అర్చిరాదిగతి ద్వారా వెళ్ళి ప్రకృతిమండలాన్ని దాటే ప్రకారాన్నీ, మూలప్రకృతిని దాటివెళ్ళిన తరువాత పొందే నిత్యవిభూతి అనబడే పరమపదంతాలూకు గొప్పదనాన్నీ, ఆ దేశం ఎలా అమరి ఉన్నవిషయమున్నూ అక్కడున్న అలంకారాలనీ, ఆవిధంగా అలంకరించబడిన ఆ దేశంలో లోకాలకి స్వామినులైన లక్ష్మీదేవీ, భూదేవి, నీళాదేవిలతో వేంచేసి యుండటాన్నీ, వారిచేత శ్రీపాదకైంకర్యం చెయ్యబడుతూన్న శ్రీవైకుంఠనాథుడినీ ఆ నాయ్చ్చిమారులచే అనుభవించబడే ఆయనయొక్క అవయవసౌందర్యాన్నీ, ఆ అందానికీ ఒక గొప్పదనాన్నిచ్చే దివ్యాభరణముల శక్తినీ వీటిని రక్షించటానికి ఏర్పడిన శంఖచక్రాది దివ్యాయుధసమూహాన్నీ, వీటన్నింటినీ దర్శించి అనుభవించి, ఆ అనుభవంచేత కలిగిన ఆనందంతో అనేకవిధములైన దివ్యదేహములని పొందుతూ కైంకర్యం చేసే

1. స్వాధీనత్రివిధ చేతనాచేతన స్వరూపస్థితి ప్రవృత్తిభేదం

నిత్యసూరులసమూహాన్నీ, వారిచేత సర్వకాలములయందూ శ్రీపాదములయందు కైంకర్యం లభించినవాడై వేంచేసి యున్న చేర్తినీ, అనుసంధించుకొని "ఈ లభించబోయే ప్రయోజనాన్ని మనం సర్వకాలాల్లోనూ పొందబోతున్నాము" అని ఆశించి ఆ కోరికకి తగినట్లుగా పరమాత్మని మనస్సులో దగ్గరగా చేరి "స్వామీ! నాచేత నిత్యమైన కైంకర్యాన్ని నీవు చేయించుకొనటం దాసుడికి ప్రసాదించప్రార్థన" అని కోరి తన ఆత్మను ఆయన శ్రీపాదములయందు సమర్పించుకొనవలెను అని ఉపదేశిస్తున్నారు. నాలుగవ చూర్ణికలో ఇతడికోరికకి తగినట్లుగా ఆయనయొక్క అంగీకారంపొంది కైంకర్యంచెయ్యవలెను అని చెప్పబడింది. అయిదవ చూర్ణికలో ఈ మహాప్రయోజనాన్ని చాలా కాలంపోగొట్టుకొన్న లోటు తీరిపోయేటట్లు మనస్సు ఇతరమైనవాటిలో వేటిలోనూ వెళ్ళకుండా పరమాత్మను ఎల్లప్పుడూ కన్ను రెప్పవేయకుండా దర్శించి అనుభవించుతూండే దశని చెప్పుతున్నది. ఆరవ చూర్ణికలో పరమాత్మ ఈతడితో మాటలుచెప్పి చల్లగా కటాక్షించి తనశ్రీపాదములను ప్రపన్నుడొ శిరస్సుమీద ఉంచటంచేత, "దాససామ్రాజ్య పట్టాభిషిక్తుడు" (పెరుమాళ్ తిరుమొళి-10-7) అన్నట్లు ఇతడు కైంకర్యసామ్రాజ్యాన్ని పొంది అనాదికాలంగా కర్మవశ్యత అనే దశలోంచి విడిపించబడి నిత్యసూరులదేశాన్ని నిర్వహించేవారిలో ఒకడుగా ఉండే దశని చెప్పుతున్నది.

ప్రవేశవివరణము సంపూర్ణము.

1.మొదటిచూర్ణిక అవతారిక- అందులో మొదటి చూర్ణికలో "స్వాధీన" అని ఆరంభించి "నారాయణమ్" అన్నంతవరకూ పరమాత్మ, స్వేతరచేతనాచేతనములకంటె భిన్నమైన స్వరూపాన్ని, ఆ స్వరూపానికి తగిన గుణాలను గలవాడని చెప్పుతున్నది. తరువాతి భాగంలో ప్రవేశంలో చెప్పినక్రారం ఆయన శ్రీపాదాలను శరణుపొందాలి అంటున్నారు.

వ్యా.: (స్వాధీన) ఈ పదంచేత చెప్పబడే మూడువిధములైన చేతనాచేతనాలు ఈయనకి వశపడియుంటా యని భావం. దీనిచేత సర్వేశ్వరుడికి వశపడియుండే సమస్తదశలనీ గల చేతనాచేతనాల వలె కాకుండా ఈయన తన చేష్టలన్నింటినీ తనవశంలో ఉండే స్థితులుగలవాడు అని చెప్పుతున్నది.

133. ససురాసురగంధర్వం సయక్షోరగరాక్షసమ్ । జగద్వశే వర్తతేదం కృష్ణస్య చరాచరమ్॥ (వి.స.స్తో)

(దేవతలు, అసురులు, గంధర్వులతో కూడినదియు, యక్షులు, నాగులు, రాక్షసులుతో చేరినదియు, చరాచరములతో చేరినదియు అగు ఈ జగత్తు కృష్ణుని వశములోనున్నది) అని చెప్పినట్లుగా, స్వేతర(తనకంటే ఇతర)మైన సమస్తవస్తువులును తన ఇష్టప్రకారమే నడుచుకునేవి అని చూపుతున్నది. ఈ విధంగా ఈయనవశంలోనే ఉండే వస్తువులు ఏవి? అంటే (త్రివిధచేతనాచేతన) సంసారంలో కట్టుబడి ఉండే బద్ధులు, సంసారంనుండి విడుదల పొందిన ముక్తులు, పిరాట్టిమారులు మొదలైన నిత్యులు అనే మూడివిధములైన ఆత్మలున్నూ, ప్రకృతివికారమైన లీలావిభూతి, శుద్ధసత్త్వమైన నిత్యవిభూతి, కాలము అని మూడువిధములైన అచేతనములు అనే ఇవి. ఈయనకి వశపడియుండేవి ఇవి మాత్రమేనా అంటే (స్వరూపస్థితిప్రవృత్తిభేదమ్) వీటియొక్క ధర్మిస్వరూపమున్నూ. ధర్మములైన లక్షణాలున్నూ, వీటి వ్యాపారాలైన క్రియలున్నూ ఈయన ఇష్టప్రకారమే ఉంటాయి అని చెప్పబడుతున్నది. (స్థితి) అవస్థయొక్క లక్షణాలని చెప్పుతున్నది.

134. నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం। ఏకో బహూనాం యో విదధాతి కామాన్ ॥

(కఠ.2-5-13, శ్వే. 6-13)

క్లేశకర్మ(విపాకాది)

(ఎవడు నిత్యుడును పరమచేతనుడును అయి నిత్యులైన ఎంతోమంది జీవులయొక్క, కోరికలను తీర్చుచున్నాడో) అని చేతనుల లక్షణాలను,

135. అచేతనా పరార్థా చ నిత్యా సతతవిక్రియా । త్రిగుణా కర్మిణాం క్షేత్రం ప్రకృతే రూపముచ్యతే॥
(పరమసంహిత-2)

(జ్ఞానము లేనిదనియు, ఇతరులకోసమేయున్నదనియు, స్వరూపనాశము లేనిదనియు, ఎల్లప్పుడును మార్పును చెందుచునే యున్నదనియు, సత్త్వరజస్తమోగుణములను గలదనియు, కర్మములను చేయు జీవులు దానిని అనుభవించుస్థానముగా నున్నదనియు చెప్పబడు ప్రకృతియొక్క స్వరూపమును చెప్పబడుచున్నది)అని అచేతనాల లక్షణాలు నిత్యమైనవి అని చెప్పబడింది గదా!. 'స్వరూప'శబ్దంచేత ప్రథమక్షణసంస్థానము, "స్థితి" శబ్దముచేత రెండవక్షణమునుండి ప్రారంభమై, తరువాతి క్షణములయొక్క స్థితిని చెప్పటం ఉన్నది. చేతనాచేతనాలు నిత్యాలు గనుక ఆ అర్థం ఇక్కడ కుదరదు. "స్వరూపభేదం' అని- మాయావాదులు చెప్పినట్లు ఒకే ఆత్మకాదు. ఆత్మలు ఒక్కొక్కటీ వేరువేరు అని చూపుతున్నది. ఇంతకు ముందు 134వ ప్రమాణంలోకూడా జీవులను నియమించే ఏకైకుడైన పరమచేతనుడై ఉన్నవాడు పరమాత్మ అని సూచించబడిందనిన్నీ,

136. నానాత్మానో వ్యవస్థాతః (వైశేషికసూత్రం 3-2-20)

(సుఖదుఃఖాదిభేదం కనబడుతున్నందున ఆత్మలు అనేకములున్నవి అని సిద్ధించుచున్నది) అని వైశేషికసూత్రంలో ఆత్మలు వేరువేరు అని నిరూపించబడటం ఇచ్చట గమనీయం. కనుక, సుఖదుఃఖములు వేరువేరుగా ఉండటం చేత ఆత్మలు అనేకములుగా ఉండటమే 'స్వరూపం' అని సిద్ధించినది. **స్వభావభేద**మనగా- ఈ ఆత్మలు తెలుసుకొనేవిగా(జ్ఞాతలు) ఉండటం, కర్తలుగా ఉండటం, అనుభవించునవిగా ఉండటం, నిత్యములుగా నుండటం, స్వయంప్రకాశములుగా ఉండటం, సర్వేశ్వరుడికి శేషములుగా ఉండటం మొదలైన ఎన్నోలక్షణాలు గలవి అవుతాయి. **ప్రవృత్తిభేద**మంటే, ప్రతీ ఒక్క వస్తువును గురించిన్నీ తెలిసికొనటం, ప్రతీ కర్మనీ ఆరంభించాలనే కోరిక, ప్రతీ కర్మనీ చెయ్యటం మొదలైనవి. అప్రాకృతమైన **అచేతనానికి స్వరూపభేద**మంటే ప్రకృతి, దానినుండి పుట్టే మహత్తు, దానినుండి పుట్టే అహంకారం దానినుండి వచ్చే తన్మాత్రలు, పంచభూతాలు ఏకాదశేంద్రియాలు అనే భేదాలు గలదిగా ఉండటం. "**కాలము**" అనబడే అచేతనానికి **స్వరూపభేద**మంటే ఒకదానికొకటి కార్యకారణాలుగా ఉండే కలా,కాష్ఠ, ముహూర్తం, పక్షం, మాసం, మొదలైన అనేకవిధాలైన దశలు గలదిగా ఉండటం. **ప్రాకృతమైన అచేతనానికి స్వభావభేద**మంటే తానుగా ప్రకాశించని జడంగా ఉండటం, పరిణమించేదిగా ఉండటం, నిత్యమైనదిగా ఉండటం, పరార్థంగా ఉండటం, సత్త్వరజస్తమోగుణాలకి స్థానంగా ఉండటం మొదలైనవి. కాలమనే అచేతనానికి ప్రాకృతానికి చెప్పినవాటిలో సత్త్వరజస్తమోగుణాలకి స్థానమై ఉండటం అనేది లేదు. దానికి బదులుగా ఈ మూడుగుణాలూ లేకుండా ఉండటం అనే గ్రహించాలి. అన్ని అచేతనాలకీ ప్రవృత్తిభేదమంటే కర్మలని ప్రారంభించటం అన్నమాట. మట్టి కుండకివలె తన కార్యవస్తువుకి తాను ఉపాదానంగా ఉండటం. ఆత్మ పరమాత్మలని కప్పివేసేదిగా ఉండటం, తనంతతానుగా ప్రకాశించకపోవటం మొదలైనవి.

రాజు మొదలైనవాళ్లకి, తమ అంతఃపురం, శ్వేతచ్ఛత్రం, చామరం మొదలైన ఉపకరణాలు, సేవకులు మొదలైనవాటి స్వరూపస్వభావవ్యాపారాలన్ని వశంలో ఉన్నాయా? అంతమాత్రమేనా? అంటే. వాళ్ళకిలేని మరొక గొప్పతనం పరమాత్మకి ఉన్నది అంటున్నది తరువాతి పదం. (క్లేశకర్మ(విభాగా)ద్యశేషదోష-అసంస్పృష్టం)

వారికి క్లేశము (లోటుపాటులు), పుణ్యపాపాలనే కర్మలు మొదలైన దోషాలుంటాయి. ఈయనకి అవి లేవు అనంటున్నది.

137. క్లేశకర్మవిపాకాశయైరపరామృష్టః పురుషవిశేషః ఈశ్వరః (పాతఞ్జలయోగసూత్రం 1–24) (క్లేశం, కర్మం, విపాకం, ఆశయం అనేవాటివల్ల స్పృశింపబడని పురుషవిశేషం ఈశ్వరుడు) అని పతంజలి యోగసూత్రంలో చెప్పబడినట్లు క్లేశం, కర్మ, విపాకం ఆశయం అనే దోషాలచేత స్పృశింపబడనివాడు సర్వేశ్వరుడు. (క్లేశ)

114. అవిద్యాస్మితాభినివేశరాగద్వేషాః పఞ్చక్లేశాః (పాతఞ్జలయోగసూత్రం 2–3) (అవిద్య, అహంకారము, పేరాశ, కోరిక, కోపం– ఈ అయిదున్నూ క్లేశములు) అని యోగసూత్రాల్లో చెప్పినట్లు అజ్ఞానం, అహంకారం, పేరాశ, శబ్దాదివిషయాలమీద కోరిక, కోపం అనే అయిదున్నూ క్లేశములు అనబడుతున్నాయి. (కర్మ) పుణ్యం, పాపం అనే రెండు క్రియలున్నూ కర్మమనబడుతాయి. (విపాక) అంటే

138. సతి మూలే తద్విపాకా జాత్యాయుర్భోగాః (పాతంజలయోగసూత్రం 2–13) (క్లేశరూపమైన కారణమున్నపుడు దాని ఫలమైన జాతి, ఆయుస్సు, భోగం అనబడేవి కలుగుతాయి) అని చెప్పినట్లు క్లేశంతాలూకు ఫలములైన జాతి, ఆయుస్సు, భోగము అనేవి విపాకమని చెప్పబడుతాయి. (ఆది) శబ్దం 'ఆశయం' అని యోగసూత్రం(1–24)లో చెప్పబడిన వాసననే చెప్పుతున్నది.

139. ఆశయో నామ వాసనా (ఆశయమనేది వాసనయే యగును) అని చెప్పబడిందిగదా! ఈ దోషాలకి వశపడనివాడు సర్వేశ్వరుడు అని భావం. ఇక్కడ క్లేశం మొదలైన నాలుగు దోషాలని చెప్పటం అన్ని దోషాలకీ ఉపలక్షణం.

140. ఏవంప్రకారమమలం నిత్యం వ్యాపకమక్షయమ్ । సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్॥

(వి.పు. 1–22–53)

(ఇటువంటి విష్ణువుయొక్క పరమప్రాప్యమైన స్వరూపం, మాలిన్యం లేనిది, నిత్యమైనది సర్వవ్యాపియై దోషములు లేనిదై హేయత్వమేదీ లేనిదిగా నున్నది) అనే శ్లోకంలోకూడా వెనకశరణాగతి ప్రారంభంలోచెప్పిన శ్లోకాల్లోనూ విష్ణుపురాణంలో పరమాత్మ సమస్తహేయములకూ ప్రత్యనీకుడని చెప్పబడటం ఇక్కడ అనుసంధేయం.

ఈ విధంగా సమస్తహేయప్రత్యనీకుడుగా ఉండటం తప్ప వేరు గొప్పతనాలేమీ లేవా? అంటే, "సమస్త కల్యాణగుణాలకీ ఏకైకస్థానమైనవాడూ అనే గొప్పతనం ఉన్నది" అంటున్నారు తరువాతి పదంచేత. (స్వాభావికానవధికాతిశయ జ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజః) ఆయనయొక్క కల్యాణగుణాలు చెప్పబడ్డాయి.

141. పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే । స్వాభావికీ జ్ఞానబలక్రియా చ॥ (శ్వే. 6) (ఈ పరమాత్మకు ఎన్నోవిధములైన, గొప్పదైనటువంటి శక్తియు, సహజమైన జ్ఞానము, బలము (సృష్టించటం మొదలైన) కార్యములున్నూ ఉన్నవని తెలియుచున్నది)

142. త ఇమే సత్యాః కామాః (ఛాం. 8–3–1) (అటువంటి ఈ భగవద్గుణాలు ఎప్పటికీ యున్నవి) అని ఉపనిషత్తులలో చెప్పబడినట్లుగా, ఒక సాధనమును అనుష్ఠించటంచేతనో ఒక దేవతయొక్క ప్రసాదంచేతనో వచ్చినవి కావు. ఒకప్పుడు నశించిపోయేవీ కావు, సహజమైనవి అనేవిషయాన్ని **స్వాభావిక**శబ్దం చూపుతున్నది. ఈ గుణాలు భగవత్స్వరూపం ఉన్నకాలమంతా

దానితో కలిసే ఉండేవి అని భావం. ఈవిధంగా సహజమైన ఈ గుణాలు పరిమితంగా ఉంటాయా అంటే (అనవధికాతిశయ)

143. యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ । ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనేతి॥

(తై.ఆ.9-1)

(ఏ బ్రహ్మమునుండి మనసుతోబాటు కూడిన వాక్కులు (దానిహద్దులు కనిపెట్టలేక) వెనుకకుతిరిగి పోయినవో, ఆ పరమాత్ముని ఆనందమును తెలిసినవాడు దేనివలనను భయపడడు) అని ఉపనిషత్తులోనూ, "ఉయర్వఱ ఉయర్నలమ్ ఉడైయవన్ యవనవన్" (తి.వా.మొ.1-1-1)అని ద్రావిడవేదములోకూడా చెప్పబడినట్లు అనంతములైన అనేకగుణములు గలవాడుగానున్నవాడు పరమాత్మ అంటున్నది. ఉన్న గుణాలకి హద్దు లేకపోయినా, లేని గుణాలుకొన్ని ఉంటాయా? ఉన్నగుణాలేవి? అనే ప్రశ్నవస్తే, చెప్తున్నది- **(జ్ఞానబల ఐశ్వర్యవీర్యశక్తి తేజః ప్రభృతి అసంఖ్యేయ కల్యాణగుణగణౌఘమహార్ణవమ్)** ఈ గుణాల్లో **జ్ఞానం** అంటే మరొకదానికి అధీనముకాకుండా తానే ప్రకాశించేపదార్థం. ఈ జ్ఞానమే ఆనందాన్ని కలిగించినప్పుడు "ఆనందం" అని చెప్పబడుతున్నది. ఈవిధంగా నాథమునుల న్యాయతత్వశ్లోకంప్రకారం సర్వకాలమందును సర్వపదార్థములను ప్రత్యక్షముగా చూడటం ఆనందం అవుతుంది.

144. స దాధార పృథివీం ద్యాముతేమామ్ (తై.సం.4-2)

(ఆ పరమాత్మ ఈ భూమినీ, దేవలోకాన్నీ ధరించియున్నాడు) అని వేదంలోనూ,

145. అథవా బహునోక్తేన కిం జ్ఞానేన తవార్జున। విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ ॥ గీ.10-42

(అర్జునా! ఈ జ్ఞానమును గురించి ఎంతో చెప్పటం ఎందుకు. నేను ఈ లోకాన్నంతటినీ నా శక్తిలో ఒక చిన్న భాగంతో ధరించి యున్నాను) అని గీతలోకూడా చెప్పినట్లు రెండువిభూతులనీ అనాయాసంగా ధరించగలది **బలము. ఐశ్వర్యమంటే-**

146. క్షరం ప్రధానమమృతాక్షరం హరః। క్షరాత్మానావీశతే దేవ ఏకః॥ (శ్వే.1-10)

(క్షరమనబడునది ప్రకృతియే. అమృతముగనుక అక్షరమనుబడువాడు జీవుడే. ప్రకృతి జీవులను ఒక దేవుడు నియమించుచున్నాడు) అని చెప్పినట్లు మూడువిధాలుగా ఉన్న చేతనాచేతనాలని తన ఏకఛత్రచ్ఛాయలో ఉంచి పాలించగల సామర్థ్యము, శక్తి. **వీర్యమనగా,**

147. న శ్రమో న చ ఖేద స్తే జగద్ధారణశాసనే

(జగత్తుని ధరించుటలోనూ నియమించటంలోనూ మీకు శ్రమ లేదు, దుఃఖమును లేదు) అని చెప్పినట్లు లోకాన్ని ధరించటంలోనూ నియమించటంలోనూ శరీరమున్న ఇతరులకు కలిగే శ్రమలు ఇతడికి ఎప్పుడూ లేకనే ఉండుట. **శక్తి** అనగా, ఈ పదవ్యాఖ్యానప్రారంభంలో ఎత్తుకొనబడిన 141వ ప్రమాణమైన ఉపనిషద్వాక్యం (పరాస్య శక్తి...)లోనూ,

148. నహి పాలనసామర్థ్యం ఋతే సర్వేశ్వరం హరిమ్ । స్థితౌ స్థితం మహాప్రాజ్ఞ భవత్యన్యస్య కస్యచిత్॥

(వి.పు.1-22-21)

(మహాబుద్ధిమంతుడా! రక్షణలో స్థిరముగా ఉండే సర్వేశ్వరుడైన హరినితప్ప వేరెవరికిని రక్షించగల సామర్థ్యము లభించదుగదా!) అనే విష్ణుపురాణశ్లోకంలోనూ,

అసంఖ్యేయ

149.చేష్టా తస్యాప్రమేయస్య వ్యాపినోవ్యాహతాత్మికా –(కొలుచుటకు సాధ్యముకాని సర్వవ్యాపియైన ఆయనయొక్క చేష్ట అడ్డులేనిదేయగును) అనే ప్రమాణంలోనూ చెప్పినట్లుగా తాను ఎత్తుకొనిన చేష్టను అడ్డులేకుండ పూర్తిచేయగల సామర్థ్యం. **తేజస్సనగా–**

150. రకారాదీని నామాని రామత్రస్తస్య రావణ । రత్నాని చ రథాశ్చైవ త్రాసం సంజనయన్తి మే॥(రా.అర.39.17) (రావణా రాముడికి భయపడుతున్న నాకు ర అనే అక్షరంతో ఆరంభమయే రత్నములు మొదలైన నామాలుకూడా భయాన్ని కలిగిస్తాయి)అని శ్రీరామాయణంలో మారీచుడు చెప్పినట్లు ఇతడు ఏమీ చేయకున్నప్పుడుకూడా ఇతడి పేరువినగానే శత్రువులు కడుపులో ఆవేదనపడేటట్లుగా నున్న గొప్పతనం (గౌరవం). అలా కాకుండా చాలా ప్రయత్నంచేసి చెయ్యవలసిన కార్యాన్ని అల్పప్రయత్నంచేతనే పూర్తిచేయగలసామర్థ్యం చెప్పేదనికూడా చెప్పవచ్చు. అలా కాకుండా,

151. న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః। (తై.నా.1–9) – (ఆ పరమాత్మను నియమించేవాడు ఎవడూ లేడు. ఆయనకొక్కడికే గొప్పయశస్సు(కీర్తి) యున్నది) అని ఉపనిషత్తులో చెప్పినట్లు **వీర్యము, శక్తి మొదలైన గుణములచేత కలిగే కీర్తిని తేజస్ శబ్దం చెప్తుందనికూడా చెప్పవచ్చు.**

ఈ ఆరు గుణాలేనా ఉన్నాయి ఈయనకి అంటే (ప్రభృతి) మొదలైన

152. తవానన్తగుణస్యాపి షడేవ ప్రథమే గుణాః । యైస్త్వయైవ జగత్ కుక్షావన్యేప్యన్తర్నివేశితాః ॥ (భగవానుడా!లెక్కలేని గుణాలను గలవాడివిగా నున్నప్పటికీ మీకు ఆరే గుణాలు ముఖ్యమైనవి. దేవరవారు లోకాన్ని కడుపులో పెట్టుకున్నట్లుగా ఈ గుణాలు మిగతా గుణాలని తమలో పెట్టుకొని యున్నాయి గదా!) అని చెప్పినప్రకారం ముఖ్యమైన గుణాలుగనుక వీటిని ఎత్తి చూపించటం జరిగింది. వీటితో ఆరంభమైన గుణాలు అనేకములు వీటిలోపల ఉన్నాయంటున్నారు. ఈవిధంగా అనేకగుణాలు ఉన్నప్పటికీ ఎన్ని అని వాటికి లెక్క ఉన్నదా? అంటే (అసంఖ్యేయ)

153. సంఖ్యాతుం నైవ శక్యన్తే గుణా దోషాశ్చ శార్ఙ్గిణః। ఆనన్త్యాత్ ప్రథమో రాశీరభావాదేవ పశ్చిమః॥ (శార్ఙ్గమను వింటిని ధరించినవాని గుణములను, దోషములను లెక్కించలేము. వెనుక చెప్పిన గుణములు లెక్కకు మించినవిగనుక లెక్కించలేనివి. తరువాత చెప్పిన దోషములు లేవుగనుక లెక్కించుటకు సాధ్యము కాదు) అనే ప్రమాణంలోనూ,

64.చతుర్ముఖాయుర్యది కోటివత్తరో భవేన్నరః క్వాపి విశుద్ధచేతాః। స తేగుణానామయుతైకదేశం వదేన్న వా దేవవర ప్రసీద ॥ (వరాహ 73–94) (ఎంతోమంది బ్రహ్మల ఆయుస్సుగలవాడై కోటిముఖములు గలవాడై, అత్యన్తపరిశుద్ధమైన మనస్సుగల మనుష్యుడుగాని ఉంటే, అతడు నీయొక్క గుణములలో పదివేలలో ఒకవంతు చెప్పగలడో లేడో తెలియదు. దేవతలలో శ్రేష్ఠుడా! కటాక్షించవలెను) అనే ప్రమాణంలోనూ, ఈయనయొక్క గుణాలు లెక్కించసాధ్యముకానివి అని చెప్పబడినది. ఈవిధముగా లెక్కకుమించినవిగా నుండుట హేయగుణాలతో కలిపా? అంటే, (కల్యాణ) వెనుక 153వ ప్రమాణంలోను, 140వ ప్రమాణంలోనూ, సమస్తకల్యాణగుణాత్మకోసౌ స్వశక్తిలేశోద్ధృతభూతసర్గః। ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహస్సంసాధితాశేషజగద్ధితోసౌ॥ (విపు.6–5–84) (ఈ భగవానుడు సకలకల్యాణగుణములను సహజముగా గలవాడు; తనయొక్క శక్తిలో ఒకచిన్నభాగముచేతనే ధరింపబడిన భూతములను గలవాడు. తన ఇచ్ఛచేతనే ఎత్తుకొనబడినవియు, ఇష్టమైనవిన్నీ అనేక విశేషమైన

దేహములను గలవాడు ఇతడు సమస్తజగత్తునకును మంచిని చేయువాడు) అన్న శ్లోకంలోనూ,

154 "బహవో నృప కల్యాణగుణాః పుత్రస్య సన్తి తే" (రా.అ.2.25) (ఓ రాజా నీ కుమారునిలో అనేకకల్యాణ గుణములున్నవి) అనే శ్రీరామాయణశ్లోకంలోనూ చెప్పినట్లు హేయగుణాలు ఏమీ లేకుండా, కల్యాణగుణాలు లెక్కలేనన్ని యుండును. (కల్యాణ) వాటికి స్థానమైన ఆయనకీ, వాటిని అనుభవించేవారికీ మంగళములను కలిగించేవై, సుఖాన్ని అందించేవై ఉంటాయి.

155 కల్యాణం మంగళం శుభమ్ (అమరమ్ 1-4-25) కల్యాణము, మంగళము, శుభము అనునవి పర్యాయపదములు) అని అమరకోశములో చెప్పబడిందిగదా!. లోకంలో గుంపులుగా చేరి యుండే ప్రదేశాల్లో "ఇక్కడ ఎంతమంది జనాలో ! దుఃఖమో, సుఖమో అని అడగటంవల్ల, దుఃఖానికి ప్రతిభటమైన సుఖాన్ని కల్యాణశబ్దంచేత ఇక్కడ చెప్పడం జరిగింది. (గుణ) విన్నవెంటనే చెవిమూసుకొనవలసిరాకుండా "గుణ్యన్త ఇతి గుణాః" (తిరిగి తిరిగి చెప్పి అనుభవించబడటంచేత గుణములు అనబడుతున్నాయి) అన్న వ్యుత్పత్తిప్రకారం "ఈర్కిన్ఱ గుణఙ్గళైయుడైయాయ్" (తి.వా.మొ.8-1-8) అన్న ద్రవిడవేదంప్రకారం "ఆహా ఆహా అని ఎన్నోసార్లు మళ్ళీమళ్ళీ చెప్పుకొనేటట్లు ఉన్నవి. ఈ విధంగా కొన్ని గుణాలు మాత్రమే లెక్క, హద్దు లేకుండా ఉన్నాయా? అంటే (గణ)

156. తం దృష్ట్వా తే తదా దేవాః శఙ్ఖచక్రగదాధరమ్ । అపూర్వరూపసంస్థానం తేజసాం రాశిమూర్జితమ్॥

(వి.పు. 1-9-67)

(శంఖచక్రధరుడై, అపూర్వమైనదివ్యమఙ్గళవిగ్రహంగలవాడై దృఢమైనతేజోరాశియైనవానిని అప్పుడు చూచి దేవతలు స్తుతించిరి) అని శ్రీ విష్ణుపురాణంలోనూ "ఒణ్ శుడర్కత్తై-అద్వితీయమైన, ఒకచోటచేర్చిన తేజోరాసులయొక్క గుత్తి"అని తి.వా.మొ-1-7-4లో చెప్పబడినట్లు శూరత్వము, చాతుర్యము, స్థైర్యము, మొదలైన గుణాలు అందరికీ నాయకుడుగా ఉన్నటువంటి స్వామిత్వములతో చేరియుండుట శరణ్యుడగుట అనే భవ్యత్వం, కృప, దోషసహిష్ణుత, శ్రమలను దుఃఖాలను సహించగలిగే శక్తి, దోషాలనికూడా గుణాలుగా భావించేస్వభావం, ప్రత్యుపకారాన్ని ఆశించకపోవటం, అనే గుణాలు సౌలభ్యంతో చేరినవి. తన గొప్పతనాన్ని తెలియకపోవటం, ఇతరుల దోషాలని చూడకపోవటం, కపటంలేకుండ ఉండటం మొదలైన గుణాలు సౌశీల్యమనే అందరితోటీ సులువుగా కలిసిపోవటమనే గుణంతో చేరినవి. ఆశ్రితులమీద పక్షపాతం కలిగి ఉండటం, దోషభోగ్యత్వం, నిరపేక్షత మొదలైన గుణములు, వాత్సల్యగుణంతో కలిసి ఉండటం, ప్రియత, మోదం, ప్రమోదం, ఆనందం మొదలైన గుణాలు సంతోషగుణంతో చేరినవి. ఈ విధంగా ప్రతీ గుణంతో చేరి ఉన్నవి ఎన్నో గుణాలు. అటువంటి గుణముల సమూహములు. వాటికి అంతు లేదు అని చెప్తున్నది. ఇటువంటి గుణాలే వేరువేరుగా ఉన్నాయా అంటే, (ఓఘ) ఊళ్ళోనుండి వచ్చే పిల్లకాలువ, అడివిలోంచి వచ్చిన ప్రవాహం, కొండలమీంచి వచ్చిన జలప్రవాహం చెరువులుకొట్టేసి వచ్చిన ప్రవాహం ఇలా అన్ని జలప్రవాహాలు వచ్చి చేరినట్లైతే ఆనకట్టలు, గట్లు తెంచుకొని ఒడ్లు కనబడకుండా అలలతో నిండిన ప్రవాహం వస్తున్నట్లు అన్ని గుణాలూ ఒక పెద్ద ప్రవాహంలాగ ఉంటుందంటున్నారు. "ఎన్నో జలప్రవాహాలు కలిసిపోయిన నదీప్రవాహం వేరువేరునీళ్ళని వేరు చేసి చెప్పటానికి వీలుకాకుండా ఉంటుంది. ఒడ్లు తెంచేసుకొని పెరిగినా ఒకచోట ఉండకుండా పరుగులు పెట్టి పారుతుంది. కొండమీది నీటిప్రవాహం క్రిందికి పరుగుపెడితే, ప్రవాహం ఎండిపోతుంది. అలాగ ఈయనదగ్గరున్న

మహార్ణవం పరమపురుషం భగవన్తం,

గుణాలప్రవాహాలున్నూ స్థిరంగా ఉండవా, ఎప్పుడో ఒకప్పుడు నశించిపోతాయా? అంటే (అర్ణవమ్) సముద్రంవలె స్థిరమైనదీ, నిత్యమై ఉండేవీ అని చెప్తున్నారు.

158. సర్వదాభిగతస్సద్భిస్సముద్ర ఇవ సింధుభిః (రా.బా. 1-16) (నదులు సముద్రాన్ని చేరినట్లే మంచివారిచేత ఎల్లప్పుడూ ఆశ్రింపబడేవాడు శ్రీరాముడు.) అని శ్రీరామాయణంలో చెప్పినట్లు అన్ని నదులనీరున్నూ చేరి సముద్రంలో పడగా, ఆనీళ్ళు ఆ సముద్రాన్ని వదలి వెళ్ళక, ఎండిపోకుండా, ఎలా ఉంటాయో అదేవిధంగా ఇక్కడకూడా అన్ని గుణాలూ ఒకటిగా చేరిపోయి నిత్యంగా ఉంటాయి. (అర్ణవమ్) నీటి సముద్రం. అంటే శుద్ధ మైన నీటి సముద్రం. పురాణాల్లో జంబూ, ప్లక్ష, శాక, శాల్మలి, కుశ, క్రౌంచ, పుష్కర అనే ఏడు ద్వీపాలున్నట్టుగను వాటిని చుట్టి వరుసగా ఉప్పునీరు, చెరుకురసం సముద్రం, సురాసముద్రం, సర్పి(నెయ్యి)సముద్రం, దధిసముద్రం క్షీరసముద్రం, శుద్ధజలసముద్రం అనేవి ఉన్నాయని చెప్పబడుతున్నది. వీటిలో మొదటివైన ఆరు సముద్రాలవలె పరిమితమైనవిగా కాకుండా, చివరగానున్న శుద్ధజలసముద్రంవలె ఈయనగుణాలుకూడా చాలా ఎక్కువగా మితిమీరి ఉంటాయి అని అర్థం. అలా అయినా, ఆ శుద్ధజలసముద్రం "లోకాలోకాచలమ్" అని చెప్పబడే పర్వతంతోనూ, శ్వేతద్వీపం అనే ద్వీపంచేతను చుట్టబడినదై అంతులేనిదిగా ఉంటుంది. ఈయన గుణాలుకూడా అదేవిధంగా ఉంటాయా అంటే, (మహార్ణవమ్)

158. ధాతూనామివ శైలేన్ద్రో గుణానామాకరో మహాన్ (రా.కి. 15-21) (ఒక విశేషమైన కొండ ధాతువులకి స్థానమై ఉన్నట్లు శ్రీరాముడుకూడా గుణాలన్నింటికీ పెద్దస్థానమై ఉన్నాడు) అని శ్రీరామాయణంలోనూ,

159. వశీ వదాన్యో గుణవాన్ ఋజుశ్శుచిర్మృదుర్దయాళుః మధురస్థిరస్సమః । కృతీకృతజ్ఞస్త్వమసి స్వభావతస్సమస్త కల్యాణగుణామృతోదధిః" (ఆశ్రితులకి వశపడినవాడును, తనని తనవారికి ఇచ్చుకునే వదాన్యుడై, సౌశీల్యగుణం గలవాడై, ఎప్పుడూ ఒకే విధంగా ఉండేవాడై, నిర్హేతుకంగా ఉపకరించే భావశుద్ధిని గలవాడై, తనదాసులని వదలలేని దయగలవాడై, అందరికీ ప్రీతిపాత్రుడై, ఆశ్రుతులను రక్షించే విషయంలో దృఢమైనవాడై, ఆశ్రయించే వారందరిమైన సమానభావం గలవాడై, ఆశ్రితుల కార్యములను తనవిగా భావించి కార్యం చేసేవాడై, ఆశ్రితులు చేసిన చిన్న ఆనుకూల్యాలనికూడా పెద్దవిగా భావించేవాడై, యుండే నీవు స్వభావంచేతనే సమస్తకల్యాణగుణాలకిన్నీ స్థానమైన సముద్రమైనవాడవు) అని స్తోత్రరత్నంలో చెప్పబడినట్లు ఈయన గుణములు అమృతమయమైన మహోదధి(పెరుమ్బుఱక్కడల్ - విశాలమైన సముద్రంలాగ. అంతులేని స్వరూపస్వభావాలు గలవాడు- పె.తి.మొ. 7-10-1) అనబడుతున్నవాడు. ఇటువంటి స్వరూపరూపగుణములను గల ఆవస్తువు ఏదంటే "పరమపురుషుడై భగవానుడైన నారాయణుడే" అని తరువాతి మూడుపదాలతో చూపుతున్నారు.

ఇటువంటి స్వరూపరూపగుణములుగల ఆ పదార్థంఏది అంటే "పరమపురుషుడై భగవానుడైన నారాయణుడే" అని తరువాతి మూడు పదాలతో చూపుతున్నారు, ఆ పరమపురుషుడు ఎటువంటివాడు అంటే, (పరమపురుషం) తనకంటే మీదను మరొకరులేని పురుషుడిని. పురుషశబ్దం జీవుడికీ, ఈశ్వరుడికీ సామాన్యమైనది గనుక "పరమ" అనేశబ్దాన్ని విశేషణంగా చేర్చి జీవుడికంటే వేరైనవాడినిగా చూపుతున్నది. "పరో మా అస్మాత్ ఇతి పరమః" (తనకు పైన ఒకరు లేనివాడుగనుక పరముడు అనబడుతున్నాడు.) అన్నది ఈ శబ్దం వ్యుత్పత్తి. ఇటువంటి అందరికంటె గొప్పవాడైన పరముడికి పేరేమి? అంటే (భగవన్తం) భగవాన్ అనే పేరు గలవానిని. ఈ చూర్ణికలో "స్వాధీన త్రివిధ" అని ఆరంభించి లోకాన్ని సృష్టించి, రక్షించి, సంహరించటం అనే జగత్కారణత్వం

చెప్పటంచేతనున్నూ, దానికి కావలసిన జ్ఞానము, బలము, మొదలైన ఆరు గుణములను "జ్ఞానబలైశ్వర్య" అని ఆరంభించి చెప్పటంచేతనున్నూ, వెనుక శరణాగతి గద్యలో "భగవన్నారాయణ" అన్నప్పుడు ఎత్తుకొనబడిన శ్రీవిష్ణుపురాణం 6-5-72,73 శ్లోకాలప్రకారం ఇతడికి "భగవాన్" అనే తిరునామం అని తెలుపబడుతున్నది. దీనివల్ల జ్ఞానం, బలం మొదలైన ఆరుగుణాలనీ సంపూర్ణంగా గలవాడు షాడ్గుణ్యపరిపూర్ణుడు అని, జగత్కారణ-భూతుడనిన్నీ చెప్పబడింది. ఇంకా పైగా బ్రహ్మాది దేవతలకిన్నీ జ్ఞానాదిగుణాలు కొంత ఉండటంతో "భగవాన్" అనే నామం ఉపచారంగా ఉన్నదే అనే సందేహం రాగా, వేరెవరినీ చెప్పని శబ్దాన్ని చూపుతున్నారు- నారాయణం అని. వేరెవరినీ చెప్పనటువంటి నారాయణానువాకంనుండి స్పష్టమౌతున్నటువంటి వాడై.

160. నారాయణాత్ బ్రహ్మా జాయతే । నారాయణాత్ రుద్రో జాయతే । (నారాయణోపనిషత్)

(నారాయణునినుండి బ్రహ్మ పుట్టుచున్నాడు, నారాయణునినుండి రుద్రుడు పుట్టుచున్నాడు) అని చెప్పినట్లుగా, బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు మొదలైనవాళ్ళనికూడా సృష్టించినవాడై, వాళ్ళచేతకూడా పొందబడదగినవాడైన నారాయణుడే అని అంటున్నది. (నారాయణం) "భగవాన్" అనే శబ్దంచేతను, జ్ఞానం, బలం మొదలైన ఆరు గుణాలని మాత్రమే చెప్పటం జరిగింది. (ప్రభృత్యసంఖ్యేయ కల్యాణగుణగణౌఘ మహార్ణవమ్) అని ఈ చూర్ణికలో "సమస్తకల్యాణ గుణములకున్నూ వాసస్థానము" అని చెప్పటంచేత, ఆ అర్థాన్ని చూపించే "నారాయణ"నామాన్ని చెప్పుతున్నది. "పరమపురుషమ్" అనటంచేత పురుషసూక్తప్రమాణంతో చెప్పబడేవాడు అని చూపబడింది. "భగవన్తం" అనటంచేత,

161-164:- "భగవాన్ పవిత్రం వాసుదేవః । పవిత్రం వాసుదేవో భగవాన్ । సంకర్షణో భగవాన్ । ప్రద్యుమ్నో భగవాన్॥ (రహస్యామ్నాయమ్)

(పరిశుద్ధుడైన భగవాన్ వాసుదేవుడు, పరిశుద్ధుడై వాసుదేవుడు అనబడే భగవానుడు, సంకర్షణుడైన భగవానుడు; ప్రద్యుమ్నుడైన భగవానుడు) అని పాంచరాత్రానికి మూలవేదమైన రహస్యామ్నాయ బ్రాహ్మణంలో ప్రతిపాదింపబడేవాడు అని చూపబడింది. "నారాయణమ్" అనటంతో నారాయణానువాకంచేత ప్రతిపాదింప బడినవాడు అని చూపుతున్నది. ఈ విధంగా దీనితో

165. వేదే రామాయణే చైవ పురాణే భారతే తథా । ఆదౌ మధ్యే తథాన్తే చ విష్ణు స్సర్వత్ర గీయతే ॥

(వేదాల్లోనూ, రామాయణమహాభారతాలనే ఇతిహాసాల్లోనూ పురాణాల్లోనూ, మొదట, మధ్యని, చివరనీ కూడా ఇంకా సర్వత్ర(అంతటా) విష్ణువే స్తుతించబడుతున్నాడు)

166. సర్వస్యచాహం హృదిసన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞాన మపోహనంచ ।
వేదైశ్చ సర్వై రహమేవ వేద్యో వేదాన్తకృత్ వేదవిదేవ చాహమ్ ॥ (గీ.15-15)

(అందరి హృదయాల్లోనూ నేను ఉన్నాను, నావలననే తలంపు, జ్ఞానము, మరుపు కలుగుతున్నాయి. అన్ని వేదాలచేత తెలియబడేవాడిని నేనే. వేదంలో చెప్పబడిన ఫలాలను ఇచ్చేవాడూ, వేదాన్ని తెలిపేవాడూ నేనే) అన్న ప్రమాణాలనుండి, వేదాలన్నింటిచేతనూ చెప్పబడేవాడు నారాయణుడే అనే అర్థాన్ని చెప్పుతున్నది.

ఇంతవరకూ పొందబడవలసినవాడైన పరమాత్ముడి విశేషం (గొప్పదనం) చెప్పబడింది. ఇక "స్వామిత్వేన" అని ప్రారంభించి "తత్ప్రాప్తయే" అంతవరకూ ఆయనవద్ద చెయ్యబడే కైంకర్యప్రార్థన చెప్పబడుతున్నది (స్వామిత్వేన గురుత్వేన సుహృత్త్వేన చ పరిగృహ్య) నారాయణశబ్దంచేత చెప్పబడే గుణములను అనుసంధించుకుంటున్నారు.

స్వామిత్వేన గురుత్వేన సుహృత్త్వేన చ పరిగృహ్య

1. స్వామిత్వము, 2. సౌలభ్యము, 3. సౌశీల్యము, 4. వాత్సల్యము. అనే గుణాలు గదా ద్వయంలో పూర్వఖండంలో నారాయణశబ్దంతాలూకు అర్థంగా చెప్పబడుతున్నది!. వీటిలో చివరి మూడుగుణాలూ గురుత్వేన సుహృత్త్వేన అనే పదాలచేత తెలుపబడుతున్నాయి, స్వామిత్వేన అన్నపదంచేత తనకు తానే స్వామిగా ఉండటంచేత స్వామిత్వగుణం చెప్పబడుతున్నది.**"గురుత్వేన"** అనటంచేత "పీతకవాడై ప్పిరానార్ పిరమకురువాకి వన్దు- పీతాంబరధారియైన సర్వేశ్వరుడు బ్రహ్మోదేష్ట అయిన ఆచార్యుడుగా వచ్చి" అన్నపెరియాళ్వారి తిరుమొళి(5-2-8) పాశురంలో సౌలభ్యం అంటే సులువుగా లభించటం చెప్పబడుతున్నది. "సుహృత్త్వేన" అనటంచేత స్నేహితుడివలె ఏకతత్త్వంలాగ కలిసిపోయి ఉపకరించే "సౌశీల్యం" చెప్పబడుతున్నది. "చ"కారం మిగతా వాత్సల్యగుణాన్ని అనుక్తసముచ్చయంప్రకారంగా చూపుతున్నది. అలా కాకుండా, చకారం ఉక్తసముచ్చయంగా తీసుకున్నట్లైతే, 'వాత్సల్యం'- ఈరెండుగుణాలచేతను ఉపలక్షణపద్ధతిలోతెలుపబడుతున్నది. మరొకవిధంగాకూడా వీటికి అర్థం చెప్పవచ్చు. "పరమపురుషమ్" అనే పదంచేత తెలుపబడే పురుషసూక్తంలో చెప్పబడిన స్వామిత్వాన్ని "స్వామిత్వేన" అనే పదం చెప్పుతున్నది. "భగవన్తం" అనేపదంచేత కొంచెం ముందుగా ఎత్తుకొనబడిన 163వ ప్రమాణంలో "సంకర్షణో భగవాన్" అనే రహస్యామ్నాయవాక్యభాగంచేత సంకర్షణుడికి చెందిన జ్ఞానాన్నిచ్చే లక్షణం "గురుత్వేన" అని చెప్పబడుతున్నది. "నారాయణం" అనే పదంచేత తెలుపబడే నారాయణానువాకంలో ఉన్న

167-"యచ్చ కించిత్ జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేపి వా। అన్తర్బహిశ్చ తత్ సర్వం వ్యాప్య నారాయణః స్థితః॥

(తై.నా.11)

(ఈ లోకంలో కనబడేవీ, వినబడేవీగాఉన్న పదార్థాలన్నింటిలోనూ లోపలా, బయటా నారాయణుడు వ్యాపించి ఉన్నాడు) అనే మంత్రంచేతను,

168. తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా। నీవారశూకవత్తన్వీ పీతాభా స్యాత్ తనూపమా । తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః । స బ్రహ్మ స శివస్సేన్ద్ర స్సోక్షరః పరమస్స్వరాట్॥ (తై.నా.11)

ఆ హృదయకమలం మధ్యను, మృదువైనదీ మీదివైపు చూసేదీ అని అగ్నిశిఖ (పరమాత్మయొక్క దివ్యమంగళవిగ్రహం) ఉన్నది. (అది) నీలమేఘాన్నిలోపలపెట్టుకున్న మెరుపువలె ప్రకాశమున్నదిగను, ధాన్యపు చివరవలె చిన్నదిగాను పసుపుపచ్చని వర్ణముగలదిగను సాటిలేనిదిగను ఉన్నది. ఆ శిఖమధ్యలో పరమాత్మ ప్రకాశిస్తున్నాడు. ఆయనే బ్రహ్మకి, అంతర్యామి, ఆయనే శివుడికీ అంతర్యామి, ఆయనే ఇంద్రుడికీ అంతర్యామి. బ్రహ్మ మొదలైనవాళ్ళకంటే మీదివాడున్నూ, కర్మవశ్యుడుకానివాడున్ను, నాశం లేనివాడున్నూ అయిన ముక్తాత్మకీ, అతడే అంతర్యామి) అనే మంత్రంచేతనున్నూ ఇతడు తన సొత్తులను వదలలేక వారిలోపలనే ప్రవేశించి కలిసి ఉండే స్నేహదశని చెప్పటంద్వారా "సుహృత్త్వేన" అనే పదానికి అర్థం చెప్పబడుతున్నది. మరోవిధంగాకూడా అర్థం చెప్పవచ్చు. "స్వామిత్వేన"అనటంచేత మనం శిష్యుడిగను ఆయన ఆచార్యుడుగను ఉండే మనకీ ఆయనకీ ఉన్న సంబంధాన్ని చెప్పుతున్నది. "సుహృత్త్వేన" అనటంచేత

99."మాతా పితా భ్రాతా నివాస శ్శరణం సుహృత్ గతిర్నారాయణః" అన్న సుబాలోపనిషత్16వ మంత్రంచేత చెప్పబడే స్నేహంచేత కలిగే బంధుత్వాలు చెప్పుతున్నది. స్నేహితుడికి చెందిన సౌశీల్యగుణాన్ని చెప్పుతున్నది అని చెప్పవచ్చును. దీనివల్ల మనకి ఆయనతో సర్వవిధబంధుత్వమున్నూ ఉన్నదని చూపబడుతున్నది.

ఐకాన్తిక(ఆత్యన్తిక) తత్పాదామ్బుజద్వయ పరిచర్యైకమనోరథః తత్ప్రాప్తయే చ

(పరిగృహ్య)ఏకపక్షప్రీతి కాకుండా, అంటే, తానుమాత్రమే తలుచుకొనేవాడిగా ఉండకుండా లోకంలోనున్న గొప్పవాళ్ళందరూ ఈయననే అన్నివిధములైన బంధువుగా గ్రహిస్తున్నారని తెలుపుతున్నది. (పరిగృహ్య) "పరితో గృహీత్వా", 'పరి' అనే ఉపసర్గ బహువిధాలుగా గ్రహించబడియుండటాన్ని చూపుతున్నది. అంటే, శాస్త్రాన్ని పరిశీలించటంచేతను, ఆచార్యుడి ఉపదేశంచేతను పరమాత్ముడు అవతారాల్లో స్వామిగానూ, గురువుగానూ, స్నేహితుడుగాను, వ్యవహరించటంచేత ఆ పరమాత్మను అన్నివిధాలుగానూ స్వామిగాను, గురువుగాను, స్నేహితుడిగాను మనసులో భావించి అని అర్థం.

ఈ విధంగా పరమ్మాతయందున్న స్వామిత్వాన్ని అనుసంధానం చేసినవెంటనే,

169. స్వోజ్జీవనేచ్ఛా యది తే స్వసత్తాయాం స్పృహాయది ।
ఆత్మదాస్యం హరేః స్వామ్యం స్వభావంచ సదా స్మర ॥(విష్ణుతత్త్వం)

(నీ ఉజ్జీవనంలో నీకు ఇచ్ఛ ఉన్నట్లైతే, నీ సత్తలో ఆశ ఉన్నట్లైతే, ఆత్మయొక్క దాసుడుగా ఉండే లక్షణాన్ని, హరియొక్క స్వామిగా ఉండే లక్షణాన్నీ (వీటిని) సహజమైనవిగా సర్వదా తలుచుకొనవలెను)అన్నదానికి తగినట్లు –(ఐకాన్తిక తత్పాదామ్బుజద్వయపరిచర్యైకమనోరథః) అనే వాక్యఖండంచేత "ఆ స్వామిత్వానికి ప్రతిగా తనకున్న దాస్యమనే కైంకర్యస్వభావానికి కావలసిన కైంకర్యాన్ని ఆశించే ప్రకారాన్ని చెప్పుతున్నది. (ఐకాన్తిక) ఏకాన్తమైన సంబంధం కలిగి ఉండటం. అంటే, అంరంగమైన (దగ్గరగానున్న)సంబంధంగలదన్నమాట. ఈ పదాన్ని 'తత్' అనే పదంతో చేర్చవలెను. "పాదామ్బుజద్వయ" అనే పదంతోకూడా చేర్చవచ్చు. చివరగానున్న "పరిచర్యా" అనే పదంతోకూడా చేర్చవచ్చు. తత్ అనే పదంతో చేరినప్పుడు పరమాత్మ సహజమైనబంధుత్వం గలవాడు అని చూపుతుంది. "పాదామ్బుజద్వయ"పదంతో చేర్చినప్పుడు

170. త్వత్పాదపంకజపరిగ్రహధన్యజన్మా భూయాసమిత్యభినివేశకదర్థ్యమానః ।
భ్రామయన్ నృమాంసపణనాయపరేతభూమావాకర్ణ్య భీరురుదితాని తవాగతోస్మి ॥ (మాలతీమాధవం)

భయపడే స్వభావమున్నవాడా! తామరవంటినీ పాదాలని ఆశ్రయించినందువల్ల జన్మఫలం పొందవచ్చుననే ఆశచేతనే మనస్సు కష్టపెట్టుకొని నరమాంసాన్ని పొందటంకోసం మయానంలో సంసారంలో చుట్టుకుపోయిన నేను నీ ఏడుపు శబ్దాన్ని విని వచ్చేను. అనిన్నీ,

171. కిం శీతలైః క్లమవినోదిభిరార్ద్రవాతాన్ సంచారయామినళినీదళతాలవృన్తైః ।
అంకే నిధాయ కరభోరుయథాసుఖం తే సంవాహయామి చరణావుతపద్మతామ్రౌ॥ (శాకుంతలం 3-18)

(కరభంవంటి ఊరువులుగల ఓ శకుంతలా! శ్రమని పోగొట్టే చల్లని తామరరేకులనే విసనకఱ్ఱతో చల్లని గాలిని నీమీద విసిరేదా? లేక తామరవలె ఎఱ్ఱని నీ పాదాలని నా ఒడిలో పెట్టుకొని సుఖంగా ఒత్తేదా) అనే ప్రాకృతలైన స్త్రీపురుషులమధ్యనున్న కోరికవలె, ఆత్మస్వరూపానికి తగనిదిగా ఉండకుండా, స్వామియొక్క శ్రీపాదాలపై అమిరియున్నది అని తెలుపబడుతున్నది "ఐకాంతిక" పదం పరిచర్యకి విశేషణమైనప్పుడు అంతరంగకైంకర్యాన్ని చూపుతున్నది. (తత్ పాదాంబుజద్వయ) ఇక్కడ తత్ అనే శబ్దం దగ్గరగానుండటాన్ని చెప్పటంచేత దగ్గరగానున్న "నారాయణం" అనే పదంచేత చెప్పబడేవాడిని చూపుతున్నది. దీనిచేత నారాయణచరణౌ అనే ద్వయంతాలూకు పూర్వఖండంలో ఉన్నదాన్ని జ్ఞాపకం చేస్తోంది. "తత్" అని పరమాత్మనిగురించి చెప్పబడియున్నప్పటికీ పాద అని శ్రీపాదాలని చెప్పటం చంటిపిల్లకి తల్లిస్తనంవలె దాసుడైన చేతనుడికి పరమాత్ముడి శ్రీపాదాలు స్వరూపానికి తగినవి అని చూపుతున్నది. తల్లిస్తనంలో ఊరేవి పాలే

172. తదస్య ప్రియమభి పాదో అశ్యామ్ నరోయత్ర దేవయవో మదన్తి ।
ఉరుక్రమస్య స హి బన్ధురిత్థా విష్ణోః పదే పరమే మధ్వ ఉత్సః॥ (ఋక్, అష్టక-2.2.24.5)

(ఏ గంగాతీర్థవిషయంలో దేవత్వమును కోరే మనుష్యులుసంతోషిస్తున్నారో మధురంగానున్న ఈ భగవానుడి ఆ శ్రీపాదతీర్థాన్ని ఆదరంతో పానం చేయుదునుగాక. ఆ విధంగా పానం చేసినవాడు త్రివిక్రముడికి బంధువౌతాడు. ఈ విధముగా విష్ణువుయొక్క గొప్పవైన శ్రీపాదాలలో అమృతపు ప్రవాహం కలుగుతున్నది) అనిన్నీ,

173. తవామృతస్యన్దిని పాదపఙ్కజే నివేశితాత్మా కథమన్యదిచ్ఛతి?
స్థితేరవిన్దే మకరందనిర్భరే, మధువ్రతో నేక్షురకం హి వీక్షతే ॥ స్తో.ర.27.

(అమృతమును ప్రవించుచున్న నీ పాదపంకజములలో (నీ కృపచేత) ఉంచబడిన మనస్సు, వేరొకదానిని ఎట్లు కోరును? తేనెనిండిన ఎఱ్ఱతామరయుండగా తుమ్మెద ముళ్ళపూవును చూడనుకూడ చూడదుగదా!) అని చెప్పినట్లు ఇతడికిని శ్రీపాదములపైప్రీతి అనే తేనెధార ఎడతెగకుండా ఉంటుందిగదా! (అంబుజ) తామర. శ్రీపాదాలని ఆశ్రయించటం శాస్త్రమర్యాదచేత కలిగేదైతే కషాయం తాగినటులగా చేదుగా ఉంటుందిగదా! కాని అలా లేకుండా ఇతడే కావాలని ఆశ్రయించేటట్లు తామరవలె భోగరూపమైనదిగా ఉంటుందని చూపుతున్నది.

(అమ్బుజ) "అమరర్శెన్నిప్పూ - నిత్యసూరులు శిరస్సుమీద ధరించే పుష్పం" అని తిరుక్కుఱున్దాణ్డకం-6లో చెప్పినట్లుగా, నిత్యసూరుల తలమీద ధరించే శ్రీపాదతామరగనుక, ఈ ద్వంద్వాన్ని ధరించటం భోగరూపంగానే ఉంటుంది. చల్లగా, తలలో పూవులు పెట్టుకున్నప్పుడు "తలలో పువ్వులు పెట్టుకోవాలి" అని ఒక శాస్త్రవిధి అవసరం లేదుగదా! (ద్వయ) ఉపాయం(రెండై) ద్వయమై (1. ద్వయమంత్రమై, 2. రెండు శ్రీపాదాలై) ఉన్నందు వలన పొందదగిన ఉపేయంకూడా ద్వయమై (రెండై) ఉన్నది.

174. దేవానాం దానవానాంచ సామాన్యమధిదైవతమ్। సర్వదా చరణద్వంద్వం వ్రజామి శరణం తవ॥ (జి.స్తో)

(విష్ణుభక్తి గలవారును, భగవద్భక్తిలేనివారును ఎల్లప్పుడూ సమానంగా ఆశ్రయించటానికి ఉన్న నీ శ్రీపాదద్వంద్వాన్ని ఉపాయంగా నిశ్చయించుకొన్నాను.) అని జితంతేలోనూ శ్రీపాదద్వంద్వమే ఉపాయంగానూ, ఉపేయంగానూ చెప్పబడింది గదా! దీంతో ద్వయంలోనున్న చరణౌ అన్న ద్వివచనాన్ని (జోడీని) చెప్పుతున్నది. (పరిచర్యా) "చర్యా" అన్నది "చరిత్రం" అయి అనుష్ఠానాన్ని చూపుతుంది. ఇక్కడ కైంకర్యాన్ని చెప్పుతున్నది. "పరిచర్య" అంటే అన్నివిధాలైన కైంకర్యాలనీచూపుతున్నది. ఈవిధంగా శ్రీపాదాలతో మోక్షాన్ని పొందడమే కాకుండా, "పరిచర్య" అనేపదం ఋషి అనే వ్యవహారపు పేరై గౌరవించదగినవారి విషయంలో కైంకర్యాన్నిచెప్పి ఆ క్రమంలో కైంకర్యం అనే అర్థంగా చెప్పవలెను. అలా కాకుండా, "పరితః చర్యా పరిచర్యా" అనే వ్యుత్పత్తిని తీసుకొని,

175. విశ్వతః పర్యేతి

(పరమాత్మని చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడు.) అని వేదంలోను, "కొణ్డకోయిలై వలం శెయ్‌తు-పరమాత్ముడు వేంచేసియున్న దేవాలయానికి ప్రదక్షిణం చేసి" అని తి.వా.మొ.(10×1×5)లోనున్నూ, "వలమ్ శెయ్‌తు నాళుమ్ మరువుతల్ వళ్ళక్కు- ప్రదక్షిణములు మొదలైనవాటిని చేసి నిరంతరము సంశ్లేషించటం న్యాయం" అని తి.వా.మొ.(2-10-8) అనిన్నీ ద్రావిడవేదంలోకూడా చెప్పినట్లుగా ప్రదక్షిణాది అనుకూలవృత్తులను చెప్పేదిగానూ తీసుకొనవచ్చు. (ఏకమనోరథః) ఇతరప్రయోజనాలన్నింటినీ త్యజించి కైంకర్యం ఒక్కదాన్నే ఫలంగా పొందవలెను అన్న ప్రయత్నంచేసేవాడై. (తత్ప్రాప్తయే) కొంచెం ముందుగా చెప్పబడిన ప్రయత్నానికి విషయమైన పరిచర్య

అనే కైంకర్యాన్ని పొందటానికి (చ) దీనికిముందు మరొకదాన్ని పొందటాన్ని గురించి చెప్పనందువల్ల ఇది ఇదివరకు చెప్పబడినదాంటో చేరదు. కనుక ఈ చకారం ఇదివరకు చెప్పబడని (ఇక్కడ చెప్పబడని) ఒకదాన్ని కలుపుతుందనే గ్రహించవలెను. అంటే,

176. సకృత్ త్వదాకారవిలోకనాశయా తృణీకృతానుత్తమభక్తిముక్తిభిః ।
మహాత్మభి ర్మామవలోక్యతాం నయ క్షణేపి తే యద్విరహోతిదుస్సహః ॥ (స్తో.ర.56)

(ఏ పెద్దలని విశ్లేషించటం నీకు ఒక క్షణకాలంకూడా సహించలేనిదిగా ఉన్నదో, ఒక సారి నీ విగ్రహాన్ని దర్శించాలనే ఆశచేత తృణమువలె తలంచబడిన గొప్ప భేదాలనీ, మోక్షాన్నీ గలవారైన ఆ పెద్దలచేత కటాక్షించేవాడిగా ఉండే లక్షణాన్ని (పొందేటట్లుగా నన్ను చేసి కటాక్షించవలెను) అనిన్నీ, "అడియార్క్కు ఎన్నై ఆట్పడుత్త విమలన్ – భాగవతులకి నన్ను దాసుడుగా చేసిన పరమపావనుడు"(అమలనాదిపిరాన్–1) అనిన్నీ చెప్పినట్లుగా పరమాత్మని పొందిన ఫలంగానున్న భాగవతకైంకర్యంకొరకు అని భాగవతపరిచర్యని అనుక్తసముచ్చయప్రక్రియలో చేర్చేదిగా గ్రహించాలి. అలా కాకుండా, "పరిచర్యైకమనోరథః" అని వెనుక చెప్పబడిన మనోరథమైన ప్రయత్నం ఉక్తసముచ్చయపద్ధతిలో చేర్చేదిగానూ చెప్పవచ్చు. అంటే "నిన్ పుకళ్ళిల్ వైకుమ్ తమ్ శిన్దైయిలుమ్ మన్ఱినితో? నీ యవర్క్కు వైకున్ద మెన్ఱరుళుమ్ వాన్– నీ కల్యాణగుణాలలో అభినివేశాన్ని పొందే తమ మనస్సుకంటే నువ్వు వాళ్లకి గొప్పగా చెప్పి ఇచ్చే వైకుంఠమనే పరమాకాశం గొప్పదా?అని పెరియతిరువందాది 53లో అనిన్నీ,

177. దుర్గతావపి జాతాయాం త్వద్గతో మే మనోరథః ।
యది నాశం నవిన్దేత తావతాస్మి కృతీ సదా ॥ (జి.స్తో.2)

(దేవరవారివిషయంలో అభినివేశంతోనున్న నా మనోరథం, నాకు చాలా హీనమైనదశ కలిగినా, నశించకుండ ఉన్నట్లైతే దాంతో సర్వదా కృతజ్ఞుడనై కృతకృత్యుడనై యుంటాను) అనిన్నీ చెప్పినట్లుగా, కైంకర్యం చెయ్యాలి అనే ప్రయత్నమే సరిపోతుండగా, అంతకుమించి కైంకర్యాన్నికూడా పొందాలి అని ఆశించినట్లైతే– అని కైంకర్యప్రాప్తిని కైంకర్యమనోరథంతోబాటు చేర్చుతున్నదన్నమాట.

ఇంతవరకూ పొందదగిన ఉపేయమైన కైంకర్యాన్ని చెప్పటం జరిగింది. ఇక ఈ చూర్ణికలో మిగతా భాగంచేత ఈ ఉపేయాన్ని పొందటానికి తగిన ఉపాయాన్ని నిర్ణయించి దానికి అంగమైన అనుష్ఠానాన్ని చెప్పుతున్నది. (తత్పాదామ్బుజప్రపత్తేః) అని ప్రారంభించి (మన్వానః) అన్నంతవరకూ, ఉపాయం నిర్ణయించబడుతున్నది. (తస్యైవ) అని ప్రారంభించి (చరణారవిన్దయుగళమ్) అన్నంతవరకూ ఉపేయం ఫలానిది అని చూపిస్తున్నారు. (అనన్యాత్మ) అని ప్రారంభించి (అనుప్రజేత్) అన్నంతవరకూ ఉపాయాన్ని ఆశ్రయించటం అనే స్వీకరించటం చెప్పబడుతున్నది. (తత్పాదామ్బుజద్వయ) ప్రాప్యమైన శ్రీపాదతామరపుష్పముల ద్వంద్వమే(జోడీయే) ప్రాపకంగానూ ఉన్నదని చెప్తున్నది.

ఇక్కడ ఒక ఆక్షేపం వస్తున్నది.– ప్రాప్యమూ, ప్రాపకమూ ఒకటే అయితే కారణమూ, కార్యమూ ఒకటే అవవలసివస్తుందే! కారణం కార్యాన్ని సాధిస్తుందని చెప్పటం కుదరదుగదా! ఈ దోషాన్ని ఒప్పుకుంటే, కారణమైన ఉపాయంలో ఎవరూకూడా దిగనేదిగరు. ఈవిధంగా అనుష్ఠించేవారు ఎవరూ లేనందున శరణుపొందాలి అనే శాస్త్రం వ్యర్థమైనదిగాను, ప్రమాణం కానిదిగాను అయిపోతుంది. ఇన్ని అనర్థాలు రాకుండా ఎలా పరిహారం

చెయ్యగలం అన్నదే ఆ ఆక్షేపం. శ్రీపాదకమలాలే ఉపాయంగానూ ఉపేయంగానూ అయినప్పటికీ, శ్రీపాదకమలాలకి కైంకర్యం ప్రాప్యం. ఆ శ్రీపాదకమలద్వంద్వములనే ప్రపత్త్యుపాయం అని భేదమూ, ఉన్నందువలన ఏ విరోధమూ లేదని దీనికి పరిహారం. దీనిమీద మరొక ఆక్షేపం. అదేమిటంటే, కైంకర్యం ఉపేయమై, ప్రపత్తి ఉపాయమైతే,

178. బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి (ముండ.3-2-9)

(బ్రహ్మాన్ని ఉపాసించేవాడు బ్రహ్మమువలెనే అగును)

179. బ్రహ్మవిదాప్నోతి పరమ్ (తై.ఆ.1)

(బ్రహ్మమును తెలిసినవాడు ఉత్తమమైన ఫలమును పొందును) అనిన్నీ వేదవాక్యాల్లోనూ, గీతాచరమశ్లోకంలోనూ,

129వ ప్రమాణమైన"అహమస్త్యపరాధానామాలయోऽకిఞ్చనోऽగతిః । త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః ॥ శరణాగతిరిత్యుక్తా సా దేవేస్మిన్ ప్రయుజ్యతామ్॥ (అహిర్బుధ్న్యసంహిత-37-30)

("నేను అపరాధాలకి స్థానమైనవాడను, నన్ను రక్షించుకొనటానికి ఏ ఉపాయములేనివాడను, నువ్వుతప్ప వేరుగతి లేనివాడను, నువ్వే నాకు ఉపాయముగా నుండవలెను" అని ప్రార్థించే బుద్ధియే శరణాగతి అనబడుతున్నది. అది ఈ భగవానుడి విషయంలో చెయ్యబడుగాక) అని అహిర్బుధ్న్యసంహితావాక్యంలోనూ ప్రాప్యమూ, ప్రాపకమూ రెండూ ఒకటే అనిన్నీ, పరమాత్ముడే ఉపాయంగానూ, ఉపేయంగానూ ఉన్నాడని చెప్పుతున్న ప్రమాణవాక్యాలకి ఎలా అర్థం చెప్పుకొనటం అంటే, పరిచర్య అనే (కైంకర్యమైన) ఉపేయానికి విషయమైయున్నవాడు పరమాత్మే. ప్రపత్తి అనే ఉపాయస్వీకారానికి విషయమైయున్నవాడూ పరమాత్మే. ఈవిధంగా రెండు విషయాలూ ఒకటిగా ఉన్నందున ఉపాయోపేయములు ఒకటే అని చెప్పటానికి అడ్డులేదుగదా! ఇట్లు రెండూ ఒకటే అంటే రెండింటికీ భేదం సిద్ధిస్తుందా? అంటే, విశేషణమైన కైంకర్యమూ, స్వీకారమూ భేదాన్ని చూపుతున్నాయి. వీటిచేత వేరుచెయ్యబడుతున్న భగవత్స్వరూపం విశేష్యం అని గ్రహించినందువల్ల కైంకర్యంవల్ల కలిగిన ఆనందంతోనున్న పరమాత్మే ఉపాయస్వీకారమైన ప్రపత్తిచేత కలిగిన కటాక్షంతోనున్న పరమాత్మ. కనుక, పరమాత్మైన వస్తువు ఒక్కడే అయినా, విశేషణంతో భేదం గనుక భేదానికీ లోటు లేదు. అలా అయితే, "ఖణ్డో ముణ్డః పూర్ణశృఙ్గః గౌ" (విరిగిపోయిన కొమ్ములు గలది, కొమ్ములులేనిదీ, కొమ్ములు పూర్తిగా వచ్చినదీ, అయిన ఆవు) అనే వాక్యంలో సగం కొమ్ము, పూర్ణమైన కొమ్ము మొదలైన విశేషణాల భేదంచేత విశేష్యమైన పశువు వేరువేరు అని తెలుస్తోందే! అంటే, ఒకదానితో మరొకటి వ్యతిరేకంగా నున్న విశేషణంగనుక విశేష్యం ఇక్కడ వేరైనది గనుక "దేవదత్తః శ్యామో, యువా, సమపరిమాణః" (దేవదత్తుడు, నల్లనివాడు, యువకుడు, సమపరిమాణములైన అంగములు గలవాడు) అనే వాక్యంలాగ, వ్యతిరేకం కాని విశేషణాలుఉన్నప్పుడు విశేషణాల భేదంచేత విశేషణవిశిష్టమైన పదార్థంతాలూకు ఆకారంలో భేదం ఉన్నప్పటికీ విశేష్యస్వరూపంలో భేదం రాలేదు.

180. స ఏవ సృజ్య స్సచ సర్గకర్తా స ఏవ పాత్త్యత్తి చ పాల్యతే చ ।
బ్రహ్మాద్యవస్థాభి రశేషమూర్తి ర్విష్ణుర్వరిష్ఠో వరదో వరేణ్యః॥ (వి.పు.1-2-70)

(సృష్టిచెయ్యబడేవాడూ ఆయనే, బ్రహ్మ మొదలైన దశలతో సృష్టించేవాడూ ఆయనే, ఆయనే లోకాన్ని రక్షిస్తున్నాడు. లోకాన్ని సంహరించేవాడూ ఆయనే, ఆయనే కాపాడబడేవాడు, అన్నింటినీ శరీరంగా గల విష్ణువే గొప్పవాడు, వరాలనిచ్చేవాడు, వరింపబడదగినవాడు) అని శ్రీవిష్ణుపురాణంలో చెప్పినట్లుగా బ్రహ్మం ఒక్కటే కార్యమైన లోకంగానూ, కారణంగానూ, అయినప్పుడు సూక్ష్మమైన చేతనాచేతనములతోకూడిన బ్రహ్మం కారణం, స్థూలమైన చేతనాచేతనములతోనున్న బ్రహ్మం కార్యం అని విశేషంలో భేదం ఉన్నా, విశేష్యమైన బ్రహ్మం ఒక్కటే అని వ్యతిరేకత లేకుండా నిర్వహించటంలాగనే దీన్నికూడా గ్రహించవలెను.

ప్రపత్తేః అన్యత్ నమే కల్పకోటిసహస్రేణాపి సాధనమస్తీతి మన్వానః తస్యైవ భగవతో నారాయణస్య అఖిలసత్త్వదయైకసాగరస్య

(ప్రపత్తేః) 73వ ప్రమాణంప్రకారంగా "అనుష్ఠించటానికి కష్టమైన ఉపాయాలతో నాకు సంబంధంలేదు. రక్షకుడైన పరమాత్మే ఉపాయం కావాలి" అని కలిగిన నిశ్చయమైన ప్రార్థనే ప్రపత్తి అవుతుంది. (అన్యత్) ఈ ప్రపత్తితప్ప కర్మజ్ఞానభక్త్యాది ఇతరోపాయాలు లేవా? అంటే, అన్యత్ అనే పదంనుంచి, "మన్వానః" అన్నంతవరకు "అవన్నీ స్థిరమైన మనస్సుగలవారికి మంచి తీర్థంవలె పునీతములైన ఉపాయాలౌతాయి. మనవంటి చంచలమైన మనస్సు గలవారికి వాటిలో దిగటానికి అర్హత లేదు అని యుండవలెను" అంటున్నారు. (అన్యత్) భక్తి, దానిఅనేకవిధాలైన సద్విద్య, ఉపకోసలవిద్య మొదలైనవి ఈ భక్తికి అంగమైన జ్ఞానయోగ కర్మయోగాలు మొదలైన ప్రాప్తిలోకూడా వేరైన ఉపాయాలని చెప్పుతున్నది. ఈ విధంగా శాస్త్రాల్లో దృఢంగా విధించబడిన ఇవి ఉపాయాలు కావా? అంటే (నమే) "అస్తి" అనే పదాన్ని ఇక్కడ చేర్చి "నమే అస్తి"(నాకు లేదు) అని అర్థం చెప్పుకోవాలి. ఇవన్నీ శక్తిగలవాళ్ళే అనుష్ఠించదగినవి. జ్ఞానం లేనివాడై, శక్తిలేనివాడై, కామ్యములలో ములిగి, అదే కారణంగా "మాఱిమాఱి పలపిరప్పుమ్ పిఱన్దు" అని తి.వా.మొ.2-6-8లో చెప్పినట్లు ఎన్నో జన్మలెత్తి, "మాతరార్వన ములైప్పయనే పేణినేన్" అనిపెరియతిరుమొఴి1-6-1లో చెప్పినట్లు నీచవిషయాల్లో అభినివేశం పొంది, ఈవిధంగా శాస్త్రవిరుద్ధమైన అనేకకర్మలను చేసి, 9వ ప్రమాణంప్రకారం, 10వ ప్రమాణప్రకారమును పరమాత్ముడి నిగ్రహానికి గురియైన నాకు ఇవి ఉపాయములు కావు అని భావం. "ఈ విధంగా మళ్ళీమళ్ళీ ఎత్తిన అనేక జన్మలలో, ఇంతకుముంది వేరు ఉపాయానుష్ఠానాలకి అర్హతలేకపోయినా, ఇక రాబోయే జన్మలలో ఈ సాధనాలని అనుష్ఠించవచ్చునుగదా!" అని పరమాత్మ మనస్సులో తలిచినట్లు చెప్పుతున్నారు. (కల్పకోటి సహస్రేణాపి)వెయ్యికోట్ల కల్పములు అయినా, తాలవిత్తనాన్ని వెయ్యిసంవత్సరాలు నీళ్ళలో ఉంచినా, అది మొలక ఎత్తనట్లే కాలతత్త్వమున్నంతవరకూ జన్మిస్తూవచ్చినా, నాకు వీటిని అనుష్ఠించటానికి తగిన అర్హత కలగదు. (సాధనమస్తి) అనేదాన్ని (న మే)అన్నపదాలతో చేర్చి వెనుక అర్థం చెప్పబడింది. అదే విధంగా, 'న' అన్నదాన్ని దీనితో చేర్చి, సాధనమ్ నాస్తి అని దానికి అర్థాన్ని చెప్పవచ్చు. ఎన్ని ఉపాయాలని అనుష్ఠించినా, నేను చేసినపాపాలకి ప్రాయశ్చిత్తమౌతుందే తప్ప, కోరిన ఫలమైన మోక్షాన్ని అవి సాధించి ఇవ్వలేవు. "సాధనం నాస్తి" అంటే సాధనం లేదు అనే అర్థం వస్తుంది. అలా చెప్పకుండా, సాధనం న భవతి అని అర్థంతీసుకొని "నాకు సాధనం కాలేదు" అని (ఇతి మన్వానః) ఈ విధంగా నిశ్చయించి. మన్వానః అనే వర్తమానంతో ఈ అనుకోవటం ఇక్కడ ఇతడు ఉన్నంతవరకూ ఉంటుంది అని చూపుతున్నది.

(తస్యైవ భగవతో నారాయణస్య) ఈ చూర్ణికలోనే ముందర 'భగవంతం నారాయణం' అని చెప్పబడిన ఆ భగవానుడైన నారాయణుడి అని అర్థం. మొదట చెప్పబడిన "భగవన్తం నారాయణం" అనే పదాలతో వెనక శ్రీరంగగద్యలో ఉదాహరించబడిన 112వ ప్రమాణం "సోశ్నుతే సర్వాన్ కామాన్ సహబ్రహ్మణా విపశ్చితా" అనే తైత్తిరీయ ఆనందవల్లి వాక్యం(ముక్తపురుషుడు సమస్తకల్యాణగుణములను సర్వజ్ఞుడైన బ్రహ్మంతోబాటుగా అనుభవిస్తున్నాడు)లో చెప్పబడిన, ఆయనయొక్క ప్రాప్యత్వానికి అంగములైన గుణములను, ఆ గుణాలకి ఏకైకమైన స్థానమైన స్వరూపాన్నీ చెప్పటం జరిగింది. ఇక్కడ "భగవతో నారాయణస్య" అని ఆయనయొక్క ప్రాప్యత్వానికి అంగములైన గుణాలనీ, స్వరూపాన్నీ వివరిస్తున్నది. (అఖిలసత్వదయైకసాగరస్య) - సమస్తప్రాణుల విషయంలోనూ కరుణాసముద్రుడైనవానియొక్క అని అర్థం. (అఖిలసత్వ) ఫలానావాడు సాటియైనవాడు అని అతడి జన్మ, నడువడి, గుణం మొదలైనవాటిలో ఎక్కువతక్కువలని లెక్కచెయ్యకుండా సమస్తప్రాణుల విషయంలోనూ అని భావం. (దయా) తనమంచిని కోరకుండా, ఇతరుల దుఃఖాన్ని చూసి సహించలేకపోవటాన్ని దయ అని అంటారు. తాను ఏ ప్రయోజనాన్ని తలవకుండా, ఇతరుల దుఃఖాన్ని చూస్తే అయ్యో అని ఉండటం అని భావం. "ఏకసాగరస్య" దయ అనేనీటికి మరొక స్థానమనేది లేకుండా ఈయనే స్థానంగా ఉండటం. ఈ గొప్పదనం ఇతరుల దుఃఖంలో

అనాలోచితగుణాగుణాఖణ్డజనానుకూలామర్యాదశీలవతః స్వాభావికానవధికాతిశయ గుణవత్తయా (తు) దేవతిర్యఙ్మనుష్యాది అఖిలజనహృదయానన్దనస్య

హెచ్చుతగ్గులని చూచి దాన్ని అనుసరించి చెయ్యబడుతుందా? అంటే (అనాలోచితగుణానుగుణాఖండజనానుకూల అమర్యాదశీలవతః) ఈవిధంగా ఇతరులగుణదోషములను పరిశీలించనియ్యని సౌశీల్యగుణంగలవాడు అని చెప్పుతున్నది. మనసుతో పరిశీలించి చూడనివిధమైన మంచిచెడులను గల సమస్తమనుష్యులును ఉజ్జీవించటానికి ఉపకరించే అంతులేని సౌశీల్యగుణము గలవానియొక్క" అని ఈ పదసముచ్చయానికి అర్థం. దోషం వారి మనస్సుకి తట్టలేదు అంటే అది ఒక గొప్పదనమే గదా! ఉన్న గుణాలని చెప్పవలసి యుండగా, అదికూడామనస్సులో పడలేదు అంటే అది ఎలా గొప్పదనం అవుతుంది? అంటే ఇతనిని త్రోసిరాజనటానికి కారణమైన దోషాలని పరిశీలించకపోవటంవలెనే, ఇతడిని రక్షించటానికి అంగములైన గుణాలనీ ఆశించడు. తాను ఇతడిని రక్షించేటప్పుడు వీడిలో నున్న గుణాలని ఆశించి రక్షించడు అని భావం. (అనాలోచిత) "ఆలోచిత" అంటే ఈ చేతనుడిలో మంచిగుణాలున్నాయా? చెడ్డగుణాలున్నాయా? అని గుణాలని వేరుచేసి పరిశీలించటం. "అనాలోచిత" శబ్దం ఆవిధంగా చెయ్యకపోవటాన్ని చూపుతున్నది.అవి ఏమంటే- (గుణాగుణ) మంచిచెడులు, అజ్ఞానియా లేక జ్ఞానియా అనిగాని శాస్త్రవిశ్వాసం లేని నాస్తికుడా, లేక శాస్త్రవిశ్వాసమున్న ఆస్తికుడాధర్మమార్గంలో నడిచేవాడా లేక వాటిని పట్టించుకొననివాడా? విధేయుగా లేక విధేయతలేనివాడా? అని పరిశీలించడు అని భావం. (అఖండజన) దేవ,మనుష్య, బ్రాహ్మణ,క్షత్రియాది చాతుర్వర్ణములు, వాటి కలగలుపు వాసనలవల్ల కలిగే అనులోమ, ప్రతిలోమజాతులనే తేడాలు లేకుండా అందరివిషయంగా, (అనుకూల) ఇవి తప్పుదారులను తప్పించుకొని, మంచిమార్గాల్లో నడుచుకొని సంసారంనుండి ఆవలి ఒడ్డుకి చేరటానికి ఉపయోగించే విధంగా ఉండటం. (అమర్యాద)మర్యాద అంటే హద్దు. "అమర్యాద" అన్నది హద్దులేని అన్నమాట. హద్దు లేనిది ఏది? అంటే (శీల) పెద్దవాడు అల్పుడితో కలవవలసినప్పుడు తన ఉత్కృష్టతతో గర్వం చూపించి వాడికి దూరంగా పోవటం, వాడి అల్పత్వాన్నిచూసి భయపడి దూరంగా పోవటం మొదలైనవి చెయ్యకుండా అంటే అరమరికలు లేకుండా కలిసిపోవటాన్ని సౌశీల్యమని అంటారు. (శీలవతః) ఈ శీలగుణాన్ని ఎల్లప్పుడూ కలిగియున్నవాడు అని అర్థం.

181. భూమనిందాప్రశంసాసు నిత్యయోగేతిశాయినే ।
సంబంధేస్తివివక్షాయాం భవతి మతుబాదయః ॥ (వార్తికం- 5-2-14)

(మతుప్ మొదలైన వికృతులమీద చెప్పబడే అర్థాల్లో వస్తున్నవి 1. అధికంచెప్పటానికి. ఉదా. గోమాన్- అధికమైన గోవులు గలవాడు), 2. నింద (రోగవాన్- వ్యాధిగలవాడు) 3. స్తోత్రం (రూపవతీ- అందమైనరూపము గలది)4. నిత్యయోగం - ఎప్పుడూ చేరి ఉండటం. (క్షీరిణో వృక్షాః- ఎల్లప్పుడు పాలుకారే చెట్లు, 5. అధికగుణముగలది (శక్తిమాన్ -అధికమైన శక్తి గలవాడు) 6.కలిసియుండటం (దండవాన్×దండీ= దండము గలవాడు) 7. కలిగియుండటం ఉదా: పర్వతో వహ్నిమాన్- కొండమీద నిప్పుఉన్నది.) అనే అర్థాల్లో ఇక్కడ మతుప్ప్రత్యయం నిత్యయోగమనే ఎప్పుడూ కలసియుండటాన్నే చెప్పుతున్నది.

ఈవిధంగా అతడు తనయొక్క సౌశీల్యంచేత అందరితో వాళ్ళలో ఒకడుగా కలవటంచేతను, వారు తనని చూస్తే భయపడిపోయి దూరంకావలసివచ్చేటట్లుగా ఉన్నాడా? అంటే, (దేవతిర్యఙ్మనుష్యాది అఖిలజన హృదయానందనస్య) విచక్షణాజ్ఞానం గలదేవతలు, మనుష్యులనేవారూ, విచక్షణాజ్ఞానం లేని జంతువులు, పక్షులు అనే తిర్యక్కులు, స్థావరాలు అనే భేదం లేకుండా, అందరి మనస్సులు కరిగేటట్లున్న ప్రీతిని కలిగించేవాడై ఉన్నవాడు. ఈ విధంగా ఉండటానికి కారణమేమిటి? అంటే ఈ పదానికి ముందున్న "తు" శబ్దం ఒక కారణం ఉన్నదని చూపుతున్నది. అది ఏదంటే దానికి ముందున్న "స్వాభావిక అనవధికాతిశయ గుణవత్తయా" అనే పదసముచ్చయం చూపుతున్నది. సహజంగానే ఉన్నటువంటి అంతులేని అతిశయించిన గుణంగలవాడై ఉండటం చేత. వెనక పదాల్లో దయ, శీలం, అని ఒక్కొక్క గుణాన్నీచెప్పినప్పుడు ఈ పదంలో సాధారణంగా "గుణం" అని

చెప్పటంలో భావం ఏమిటి? అంటే వెనకటి పదాలన్నింటిలోనూ ఆత్మగుణాలు చెప్పబడ్డాయి. ఇక్కడ
182. "రామరామ నయనాభిరామతామాశయస్య సదృశం సముద్వహన్, సర్వదేవహృదయజ్గమోసి"
(రామా! (వారివారి ఇష్టానుసారంగా కంటికి ప్రియంగా ఉన్నవాడై దేవతలందరి హృదయాలనీ ఆనందింపజేసే వాడును) అనే కంటికి ప్రియమైన కాంతి, మృదుత్వం మొదలైన శరీరగుణాలనీ, చేర్చి చెప్పుతున్నది. దేవతిర్యఙ్మనుష్యాది అఖిలజనహృదయానందనస్య (దేవ)
183. "రామమిన్దీవరశ్యామం కన్దర్పసదృశప్రభం। బభూవేన్ద్రోపమం దృష్ట్వా రాక్షసీ కామమోహితా॥"(రా.ఆ.17.9)
(నల్లకలువపుష్పంవలె నల్లని రంగుగలవాడై, మన్మథుడివంటి అందంగలవాడై ఇంద్రుడితో సరిసమానమైన రాముడిని చూడగానే రాక్షసియైన ఆమె కామంతో మోహం చెందింది)
184. "తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ। పుణ్డరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ॥ (రా.ఆ.19.14)
((రామలక్ష్మణులు) యౌవనవంతులు, అందంనిండుగా ఉన్నవారు, సౌకుమార్యం గలవారు, మంచి బలమున్నవారు, తామరలవంటి విశాలమైన నేత్రములు గలవారు, నారబట్టలను, లేడిచర్మమును ధరించువారు) అని దేవతలకి చెందినవారైన కశ్యపులకీ, దతు అనే ఆమెకీ పుట్టిన దానవ(రాక్షస)వంశంలో పుట్టిన శూర్పణఖకూడా ఈయనని ఆశపడిందిగదా! అలా కాకుండా,
185. "అధిజ్యధన్వానమవేక్ష్య రామం చరన్తమేకాన్త విలాసినీభిః। నూనం బభూవు ర్వనదేవతాశ్చ మర్త్యాంగనాజన్మ-కుతూహలిన్యః॥"(152)
(అందమైన స్త్రీలతో ఎక్కుపెట్టిన నారిగల వింటిని ధరించి నడిచే రాముడిని చూసిన వనదేవతలు, మనుష్యస్త్రీల రూపాన్ని ధరించాలని ఆశపడ్డారు) అని చెప్పిట్లుగా వనదేవతలు ఆశపడటం చెప్పుతున్నట్టుగా చెప్పవచ్చును. (తిర్యక్)
186. రామః కమలపత్రాక్షః సర్వసత్త్వమనోహరః । రూపదాక్షిణ్యసంపన్నః ప్రసూతో జనకాత్మజే॥(రా.సుం35-8)
(జనకరాజకుమారీ! తామరరేకులవంటి నేత్రములుగలవాడును, (వానరజంతువైన నాతోబాటుగా)సమస్తప్రాణుల మనసును ఆకర్షించిన విగ్రహసౌందర్యమును, గుణములను గలవాడై రాముడు అవతరించేడు) అని జంతువైన హనుమకూడా ఈయనయందు అభినివేశంపొందేడుగదా! "వాతమామకన్ మర్కటమ్ విలజ్గు- వాయుపుత్రుడైన మర్కటమైన జంతువు" అని పెరియతిరుమొళి 5-8-1లో చెప్పినట్లుగా దేవుడైన వాయువుకి పుట్టినవాడుగనుకను, మనుష్యులవలె ఉండటంచేతనూ, జంతువుగా పుట్టటంచేతనూ , దేవ,తిర్యక్, మనుష్యులు అనబడే మూడింటికీ ఆంజనేయుడినే ఉదాహరణంగా చెప్పవచ్చును. (మనుష్య)
187. రూపసంహననం లక్ష్మీం సౌకుమార్యం సువేషతామ్। దదృశు ర్విస్మితాకారా రామస్య వనవాసినః॥
(రా.ఆ.1-13)
(రాముడియొక్క దివ్యరూపాన్ని అందాన్నీ, సౌకుమార్యాన్నీ అందమైన వేషంగలవాడినీ, వనవాసులు ఆశ్చర్యభూతులై దర్శించేరు) అని మనుష్యజాతికి చెందిన ఋషులుకూడా ఈయనమీద అభినివేశంగలవారే అన్నమాట. (ఆది) శబ్దంచేత స్థావరములను సూచిస్తున్నది. అంటే
188. పాషాణగౌతమవధూవపురాప్తిహేతుః (పాషాణంగానున్న గౌతమపత్నిని స్త్రీగా అవటానికి కారణమైన విగ్రహసౌందర్యం) అని చెప్పినట్లుగా, రాయికూడా కరిగిపోయి అహల్య అనే స్త్రీ అయేటట్లు ఉండటం. రాముడు అడవికి వెళ్ళినప్పుడు వాడిపోవటం, తిరిగి వచ్చినప్పుడు చిగిర్చిన వృక్షాలుకూడా ఆయనంటే అభినివేశాన్ని కలిగినవేనని వాల్మీకికూడా సూచించేరు. (అఖిలజన) ఇతడికి కావలసినవారని, ఇతడిని ఎదిరించినవారని తేడా లేకుండా అందరూ ఈయనమీద అభినివేశాన్ని పొందినవారే. (హృదయానన్దనస్య) కంటికిమాత్రమే అందమైనవాడై మనసులో తల్చుకున్నపుడు వ్యగ్రత కలిగించేవాడుకాకుండా

నిత్యజ్ఞానక్రియైశ్వర్యాది భోగసామగ్రీసమృద్ధస్య, మహావిభూతేః శ్రీమతః చరణారవిన్ద

82. రూపౌదార్యగుణైః పుంసాం దృష్టిచిత్తాపహారణం (రా. ఆ.3-29)

(విగ్రహసౌందర్యం, ఔదార్యము ఇంకా మిగిలిన గుణాలచేత పురుషుల చూపుని, మనస్సునీకూడా అపహరించే రాముడిని) అన్నట్లుగా "కణ్డవర్ తమ్ మనమ్ వళ్ళుమ్ దర్శించినవారి మనస్సునృత్యం చేస్తుంది" అని పెరుమాళ్ తిరుమొళి(8-2)లోసాయించినప్రకారంగానూ, అందరి మనస్సులనీ కరిగించి, మనసున్నవాళ్ల మనసులని కదల్చివేసి కరిగినీరైపోయేటట్లు చేస్తుంది. ఇదే విషయాన్ని "ఎన్ నెఞ్జినారై క్కణ్డాల్- నా మనసుగారిని అక్కడ, (ఆ స్వామివద్దచూసినట్లైతే" అని నమ్మాళ్వారు తిరువిరుత్తం(30)లో సాయించినట్లుగను తమమనస్సుని పోగొట్టు కుంటారు అన్నంతగా ఉన్న అందంతో ఉన్నాడు.

ఈ విధంగా అందరికీ సాధారణమైయున్నది మాత్రమై భాగవతులపై పక్షపాతం లేదా? అంటే (ఆశ్రితవాత్సల్యైక జలధేః) వారివిషయంలోదోషాన్నే గుణంగా భావించి ఉంటాడు. గోవుతాలూకు గుణమైన వాత్సల్యగుణం గలవాడు అని భావం. (ఆశ్రిత)ఆశ్రయించటానికి వచ్చిన దాసులు.

189. తే వయం భవతా రక్ష్యా భవద్విషయవాసినః ।
నగరస్థో వనస్థోవా త్వం నో రాజా జనేశ్వరః ॥ (రా.ఆ,1-20)

(మీ దేశంలో నివసించే మేము మీచేత రక్షింపబడవలసినవారము. నరపతియైన మీరే నగరంలో ఉన్నా, అడివిలో ఉన్నా మాకు రాజుగారు) అని తన దేశంలో ఉన్నవారు రామచరమశ్లోకంప్రకారం ఒకసారి శరణుపొందినవారు,

190. "పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహంభక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః॥ గీ.9-26)

(ఒక ఆకుగాని, పుష్పంగాని, పండుగాని నీరుగాని ఎవరు భక్తితో నాకు ఉపహారంగా సమర్పిస్తారో, మనస్సుకి హత్తుకొనే ఆ భక్తుడిచేత ఇయ్యబడిన వాటిని (అలభ్యమైనవి లభించినట్లుగా) తింటాను) అని ఒక పచ్చటి ఆకు, ఒక పుష్పం, ఒక ఫలం, ఏమీ లేకపోతే తీర్థం అనేవాటిని 'స్వీకరించవలెను' అనే మాటతో శ్రీపాదాలమీద సమర్పించినవాళ్ళందరూ దాసులే అవుతారు. (వాత్సల్య) అప్పుడే పుట్టిన దూడశరీరంమీదనున్న మురికిని, తల్లిపశువు ప్రీతితో నాకి తినివేసినట్లుగా "కున్ఱనైయ కుఱ్ఱమ్ శెయినుమ్ గుణమ్ కొళ్ళుమ్ - కొండవలె పెద్దదైన పాపాలని చేసినా, వాటిని చూడకుండాపరమాత్ముడు గుణాలనే భావిస్తాడు" అని ము.తిరువం.41 లో చెప్పినట్లు భక్తిని(ప్రేమని) వర్షిస్తుంది. అంటే, "మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన । దోషో యద్యపి స్యాత్ సతామేతదగర్హితమ్" అనే 57వ ప్రమాణంప్రకారం, దోషమున్నప్పటికీ దాన్నే గుణంగా స్వీకరించి దాని కారణంగా వాడిని వదలకుండా ఉండటం. (ఏకజలధేః) ఈ గుణంకూడా ఈయన ఒకరివద్దనే ఉన్నదన్నట్టుగా ఉండటం. ఈ విధంగా చేతనుడు తననిపొందితే, అతడికి ఫలం ఇయ్యటమే తప్ప, దీన్ని తన ప్రయోజనమని తలంచలేదా? అంటే (భక్తజనసంశ్లేషైకభోగస్య) తనమీద ఆశగలవాళ్లతో చేరటమే తనకి గొప్ప ప్రయోజనంగా గలవాడుగా ఉండటం. (భక్తజన)

191. "స్నేహపూర్వమనుధ్యానం భక్తిరిత్యభిధీయతే । భజ ఇత్యేషధాతుర్వై సేవాయాం పరికీర్తితః ॥
తస్మాత్ సేవా బుధైః ప్రోక్తా భక్తిశబ్దేన భూయసీ ॥ (లైంగపురాణోత్తరభాగమ్)

(స్నేహంతోకూడుకొన్న ధ్యానం భక్తి అనబడుతున్నది. 'భజ'అనే ధాతువు సేవ అనే అర్థంలో చెప్పబడుతున్నది. కనుక ఉత్తమమైన సేవయే పెద్దలచేత భక్తిశబ్దంచేత చెప్పబడుతున్నది) అని చెప్పినట్లుగా, ఇక్కడ "భక్తి" అనేది ప్రేమని చెప్పేదై, భక్తజనాలని భక్తినిష్ఠులు, ప్రపన్నులు, మొదలైన ప్రేమగలవాళ్ళనీ అర్థంగా చెప్తున్నది (సంశ్లేషైకభోగస్య) 176వ ప్రమాణమైన "సకృత్త్వదాకారవిలోకనాశయా, తృణీకృతానుత్తమభుక్తిముక్తిభిః। మహాత్మభి ర్మామవలోక్యతాం నయ క్షణోపి తే యద్విరహోతిదుస్సహః" అనే స్తోత్రరత్నశ్లోకంప్రకారమున్నూ, "ఒరుమానొడియుమ్ పిరియాన్- ఒకక్షణకాలంకూడా నిన్ను విడవను" అనే తి.వా.మొ.(10-7-8)పాశురం

యుగళం అనన్యాత్మసంజీవనేన తద్గతసర్వభావేన శరణం అనువ్రజేత్॥

క్రారమున్నూ, ఇతరప్రయోజనాన్ని కోరనట్టివారితో ఒకక్షణంపాటు విశ్లేషాన్ని సహించలేక కలిసే ఉండటమే తనకి ధారకము, పోషకము భోగ్యము మొదలైన సమస్తమని తలిచేవాడని భావం.

ఈ విధంగా లెక్కకుమించిన ఆత్మలతోబాటు అనుభవించేటప్పుడు, అనుభవించటానికి కావలసిన జ్ఞానాదులైన తప్పక కావలసినవి ఈయనవద్ద తక్కువై యుంటాయేమో అంటే (నిత్యజ్ఞానక్రియైశ్వర్యాది భోగసామగ్రీసమృద్ధస్య) – ఎల్లప్పుడూ ఉన్నదై, కొన్నిసమయాల్లో ఉపయోగించకపోవటం అనేది లేనిదీ, ఇష్టమైన సమస్తపదార్థాల స్వరూప, రూప, గుణ,క్రియారహితమై, కాలాదులని గురించిన జ్ఞానక్రియలు, ఆ ప్రియమైనవాటిని తలుచుకొనినప్పుడు తన చేతిలోవే అనే ప్రభుత్వం, కాకపోతే సంపద అనే ఐశర్యాది భోగసామగ్రులు (అనుభవించటానికి తప్పక అవసరమైనవి) సమృద్ధిగా పొందియున్నవారియొక్క. ఈవిధముగా అనుభవమూ, (అనుభించుటకు అవసరమైన సామగ్రులును ఉన్నను, ఉండి అనుభవించుటకు కావలసిన భోగస్థానము లేనిచో అనుభవించుట కుదరదు గదా! అన్నచో (మహావిభూతేః) పాదోస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" (పు.సూ. 3) అని పురుషసూక్తంలో చెప్పబడినట్లు లీలావిభూతివలెనే ఒకనాలుగవవంతు అని చెప్పదగినట్లుగా పరిచ్ఛిన్నముగాకుండ, దానికి మూడురెట్లు అని చెప్పినట్లు ఈయన అనుభవముకొఱకే ఏర్పడిన నిత్యవిభూతిని గలవానియొక్క. ఇటువంటి స్థానములో ఉండి అపరిమితమైన ఆనందమును అనుభవించునపుడు వేరొక సహాయము లేకనే బ్రహ్మచారినారాయణునిగనే ఉన్నాడా? అంటే (శ్రీమతః) అనుభవప్రవాహంలో తీరాన్ని చూడటానికి సహాయముగా ఉండే సాక్షాల్లక్ష్మిని తనకు పట్టపురానిగా గలవానియొక్క.

దీనిపై ఒక ఆక్షేపము వస్తున్నది. ఈయన అనుభవము సంసారుల అనుభవమువంటిదై ఉంటే, సహాయం కావలెను. అన్నికోరికలు తీరినవాడు, (అవాప్తసమస్తకాముడు), ఆనందమే రూపుదాల్చినవాడైయున్న ఈయనకు పిరాట్టితో చేరియుండటంచేత కలిగిన ఆనందం అంటే అది యేమి? అందులో సహాయం ఏమి? అంటే, ఈయనకు అనుభవమనేది దాసులను ఉజ్జీవింపజేసి వారితో కలిసియుండటమే. దానికి ఈ పిరాట్టి పురుషకారభూతురాలై యుండి దాసులను ఈయనతో చేర్చటంచేత ఈయనకి సహాయంగా నున్నది. ఈవిధంగానున్న ఈయన స్వరూపాన్నా ఆశ్రయించటం? అంటే, (చరణారవిందయుగళం) చేతనుడి పారతంత్ర్యస్వరూపానికి తగియున్నవై, అనంతమైన మాధుర్యంగలవియై, తాము అందంగా చేరియున్నట్లే అందరిని చేర్చుకొనగలవియైయున్న ఆయనశ్రీపాదపద్మముల జోడీని(ద్వంద్వమును). ఆ శ్రీపాదకమలద్వంద్వమును ఆశ్రయించటం ఎట్లా? అంటే, (అనన్యాత్మసఞ్జీవనేన) ఆత్మను ఉజ్జీవింపజేయటానికి ఈ ద్వంద్వం తప్ప వేరొకటి లేదు అనే నిశ్చయముతో. (తద్గతసర్వభావేన) ఉజ్జీవింపజేసేది వేరొకటి ఏదీ లేనందున, ఈ ద్వంద్వమే రక్షించును అనే నిశ్చయభావంతో. ఈ భావంతో కలసి చేయబోయే కార్యమేమిటి? అంటే, (శరణం అనువ్రజేత్) పరమపురుషార్థానికి సాధనము పరమపురుషుడైన ఈయనే అని నిశ్చయించుకొనినవాడు. "వ్రజ"ధాతువు గతిని చెప్పేదై ఇక్కడ మనోగతియైన నిశ్చయాన్ని చెప్పుతున్నది. అలా అయితే, "వ్రజేత్" అన్నదాంతో సరిపోతుందిగదా! "అనువ్రజేత్" అను ప్రయోగమెందుకు? అంటే "వ్రజ–గతౌ" అను ధాతువు జ్ఞానాన్ని మాత్రం చెప్పుతూ "అనువ్రజేత్" అనటంచేత ఆ జ్ఞానంలో నిశ్చయాన్ని చూపటానికి అని చెప్పవచ్చును. లేదా, "అనుస్యూతం వ్రజేత్" (తలుచుచునే యుండవలెను)అని వీరే శ్రీరంగగద్యలో "ద్వయమును అర్థానుసంధానముతో సర్వదా చెప్పుచుండుము" అని ప్రసాదించిన ప్రకారమే సర్వకాలములయందును చెప్పటాన్ని సూచించేదిగా చెప్పవచ్చును. అలాగాక, శరణమంటే ఉపాయాన్ని చెప్పేదై "శరణమను వ్రజేత్" అని విడదీసి "ఉపాయమను భావనతో ఆశ్రయించువాడు" అని చెప్పవచ్చును.

2. తతశ్చ ప్రత్యహం ఆత్మోజ్జీవనాయ. 3. చతుర్దశభువనాత్మకం అండం దశగుణి-తోత్తరం చ ఆవరణసప్తకం సమస్తం

2. రెండవ చూర్ణికకి అవతారిక. – ఈవిధంగా ఒకసారి శరణుపొంది, దానితో వదలివేయటమేనా? అంటే – "తతశ్చ ప్రత్యహం ఆత్మోజ్జీవనాయ ఏవం అనుస్మరేత్" అని ఫలమును పొందటానికి ఒకసారి శరణాగతి చేసినా సరిపోయినప్పటికీ, తాను సత్తపొందటానికీ, ధరించి నిలబడటానికీ ప్రతిరోజూ ఈ విధంగా అనుసంధిచుకొనవలెను అని అంటున్నారు ఈ చూర్ణికలో.

వ్యా. – (తతశ్చ)

192. తత్ ద్వయం సకృదుచ్చారో భవతి (ద్వయోపనిషత్)

(ఆ ద్వయమును ఒకసారి ఉచ్చరించినచో సరిపోవును) అని ద్వయోపనిషత్తులోనూ, శరణాగతిగద్య ప్రవేశంలోనూ ఎత్తుకొనబడిన అయిదవ ప్రమాణమైన రామచరమశ్లోకంలోనూ చెప్పినట్లు సర్వేశ్వరుడు ఉపాయ మవటానికి ఒకసారి శరణాగతిచేస్తే సరిపోతూండగా, తరువాతకూడా ఇంకా చేస్తూండవలెను అంటున్నది ఎంతవరకూ చేయాలి అనే ప్రశ్నవస్తే, (ప్రత్యహం) ఒకసారి శరణుపొందియున్నామే అని వదలివేయకుండా ప్రతిదినమూ దీనిని అనుసంధించవలెను. ఈవిధంగా ప్రతిదినమూ అనుసంధించటం, ఒకసారి శరణాగతి చేస్తే శరణాగతి పూర్తిఅవకనా? అంటే (ఆత్మోజ్జీవనాయ)

193. యన్ముహూర్తం క్షణం వాపి వాసుదేవో న చిన్త్యతే। సాహానిస్తన్మహచ్ఛిద్రం సా భ్రాన్తి స్సా చ విక్రియా ॥

(గారుడపూర్వ. 222-22)

(ఏ ముహూర్తంలో క్షణంలో వాసుదేవుడు తలంచబడటం లేదో, ఆముహూర్తమే, ఆ క్షణమే హాని. అదే మహాదుఃఖం అదే భ్రాన్తి(మైకం) అదే వికారము.) అన్న ప్రకారం ఒక క్షణకాలంకూడా సర్వేశ్వరుడిని అనుసంధించకుండా ఉండటం ఆత్మకి నాశాన్ని కలిగిస్తుందికనుక, ప్రతిదినమూ అనుసంధించంచేత ఆత్మను ఉజ్జీవింపచేయటం కొఱకే. ఆవిధంగా ఆత్మ ఉజ్జీవించటానికి అనుసంధించేటప్పుడు ఏదో ఒకలాగ అనుసంధిస్తే సరిపోవునా అంటే (ఏవం) మొదటిసారి అనుసంధించినపుడు ఎంత ఆర్తితో, ఏ ప్రకారంగా అనిసంధించేడో వాటిలో ఏమీ తగ్గకుండా (అనుస్మరేత్) "ప్రత్యహం" అంటే "ప్రతిదినము" అని అర్థం. అందులో ఒకరోజుకి ఒకసారి అనుసంధింస్తే సరిపోతుంది అని భావించకుండా ప్రతిరోజూ ఎల్లవేళలా అనుసంధించవలెను అని "అనుస్మరేత్" అనే పదం చూపుతున్నది. (ద్వయం అర్థానుసన్ధానేన సహసదైవం వక్తా) అని శరణాగతిగద్యలో 19వ చూర్ణికలో చెప్పిన ప్రకారంగా మేలుకొనియున్నప్పుడు విచ్ఛేదం లేకుండా అనుసంధించవలెను అని భావం.

3. మూడవ చూర్ణికకి అవతారిక: – శరణాగతి నిష్ఠ పొందినవాడు అర్చిరాదిమార్గంలో పోయి, పొందే విత్యవిభూతిని, అక్కడున్న విశేషాలనీ ఈ చూర్ణిక చెప్పుతున్నది.

వ్యా. – (చతుర్దశభువనాత్మకమ్) భూః, భువః, సువః, మహః, జనః, తపః, సత్యమ్ అనే ఊర్ధ్వలోకాలు ఏడున్ను, అతన, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాల అనే అధోలోకాము ఏడున్ను మొత్తం పధ్నాలుగు లోకాలుగా ఉండటం. ఈవిధంగా ఉండేది ఏది? అంటే, (అణ్డమ్) అటువంటి లోకాలన్నింటికీ స్థానమై యాభైకోట్ల విస్తీర్ణం గల అండము. (దశగుణితోత్తరం చ ఆవరణసప్తకమ్) "దశగుణితోత్తరమ్" అనేదాన్ని "ఉత్తరోత్తర దశగుణితమ్" అని చెప్పుకోవాలి. ఒక ఆవరణానికి తరువాతి ఆవరణం పదింతలు(పదిరెట్లు) అయి, ఈవిధంగా పదింతలుగానున్న ఈ ఆవరణానికి దానితరువాతి ఆవరణందానికి పదింతలుగాఉండి, ఇదే క్రమంలో తరువాతితరువాతి ఆవరణములు పదింతలు పదింతలుగా ఏడు ఆవరణములు గలదై. ఇది కార్యకారణజాతం అతీత్య" అన్నపదాలతో అన్వయిస్తుంది. ఏడు ఆవరణలు ఏవి అంటే జల, అగ్ని, వాయు, ఆకాశ, అహంకారం, మహాన్, అవ్యక్తం అనే ప్రకృతియైన ఇవి. (సమస్తమ్) ఇంతవరకు చెప్పినది ఆవరణలతో

కార్యకారణజాతమతీత్య పరమవ్యోమశబ్దాభిధేయే బ్రహ్మాదీనాం వాఙ్మనస-అగోచరే శ్రీమతి వైకుంఠే దివ్యలోకే, సనక, విధి, శివాదిభిరపి అచిన్త్యస్వభావైశ్వర్యైః నిత్యసిద్ధైః

కూడిన ఒక అండంగురించినది.

194. "అణ్డానాంతు సహస్రాణాం సహస్రాణ్యయుతాని చ। ఈదృశానాం తథా తత్ర కోటికోటిశతాని చ॥"

(వి.పు. 2-7-27)

(ఆ ప్రకృతిలో ఇటువంటివి ఎన్నోకోటిలక్షల అండాలు ఉన్నవి అని సారార్థం) అని శ్రీవిష్ణుపురాణంలోనూ, "ఎణ్మీదియన్ట పుఱవణ్డమ్- అసంఖ్యేయమైన బాహ్యమైన అండములు" అని (తి.వా.మొ.6-9-5) తిరువాయ్ మొకిలోకూడా చెప్పినట్లు అనేకములైన కోటానుకోట్ల అండాలలో ఉన్న సమస్తలోకాలనూ. (కార్యకారణజాతమ్) వీటిలో ఒక్కొక్క తత్త్వము మరొకదానిచేత సృష్టించబడే కార్యవస్తువై, అదేవిధంగా ప్రతి తత్త్వము మరొకదానిచేత సృష్టింపబడిన కార్యవస్తువులై ఉండే లెక్కకి మించిన (అసంఖ్యేయమైన) వస్తువులసంఘాతమును. (అతీత్య)

195. "ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోర్జున । మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే॥" (గీ.8-16) (కుంతీపుత్రుడవైన అర్జునా! బ్రహ్మలోకంవరకూ ఉన్న లోకాలన్నీ నశించేవే. నన్ను పొందినపిదపమాత్రం తిరిగి జన్మ లేదు.) అని గీతలో చెప్పినప్రకారం పుణ్యపాపకర్మలు తొలగనంతవరకూ జన్మమరణాలు తిరిగి తిరిగి కలుగుతూండే ప్రకృతికార్యమైన ఈ లీలావిభూతికి మరొకసారి తిరిగి రాకుండా దాటిపోయి.

దీనిని దాటిపోయి పొందే దేశం ఎలా ఉంటుంది? అంటే (పరమ) దీనితరువాత ఏమియు లేదు అని చెప్పదగి ఉన్నది ఈ దేశం. (వ్యోమశబ్దాభిధేయే)

104. సైషా భార్గవీ, వారుణీ విద్యా పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా । (తై. భృ.6)

(వరుణునిచేత భృగువునకు చెప్పబడిన ఈ వారుణీవిద్య అన్నమయాదులను దాటి పరమాత్మయందు ప్రతిష్ఠితమైనది) అని కర్మవశమైన ఈ లీలావిభూతివలె "ఇరుళ్ తరు మాఞాలమ్ - అజ్ఞానమునే కలిగించు మహాలోకంలో-మహాసంసారంలో" అని తి.వా.మొ.10-6-1లో చెప్పినట్లు కాకుండా, "తెళి విశుమ్బు- నిర్మలమైన ఆకాశంలో" అని (తి.వా.మొ.9-7-5)లో చెప్పినట్లు ఎల్లవేళలా జ్ఞానమనే తేజస్సును వృద్ధిపొందించేదిగా ఉంటుంది. ఈ విధంగా ఉన్నటువంటి ఈ దేశం పరిచ్ఛిన్నంగా ఉంటుందా అంటే, (బ్రహ్మాదీనాం వాఙ్మనసాగోచరే) అల్పజ్ఞానం గలవారమూ, అశక్తులమూ అయిన మనవలె కాక, జ్ఞానంలోనై, శక్తిలోనూకూడా చాల గొప్పవారైన బ్రహ్మరుద్రాది దేవతలకికూడ వాక్కుకిగాని, మనస్సుకిగాని అందనిదై ఉంటుంది. ఈ విధమైన దేశానికి పేరేమి? అంటే (శ్రీమతి వైకుణ్ఠే దివ్యలోకే) శ్రీవైకుంఠమని పేరు కర్మవశ్యమైన లీలావిభూతిలోలాగ (విభవ, అర్చావతారాల్లో) కైంకర్యైశ్వర్యం ఉన్నప్పటికీ, దానికి విచ్ఛేదాలు కలుగుతూండటం లేని కైంకర్యైశ్వర్యమును ఎల్లవేళలా పొందుతూన్న దేశం. "కుంఠ"శబ్దం విచ్ఛేదాలని చెప్తూంటుంది. "వైకుణ్ఠ"శబ్దం విచ్ఛేదాలు లేని దేశం అని అర్థాన్నిస్తుంది. ఈ లీలావిభూతివలె జీవుడు కర్మచేత కప్పబడకపోవటంతో అతడి జ్ఞానం, శక్తి మొదలైన గుణాలకు అవిచ్ఛిన్నతగల దేశం అని భావం. (దివ్యలోకే) లీలావిభూతివలె కర్మవశ్యులైన మనుష్యులతో నిండిన లోకంగాకుండా, కర్మవశులు కానివారితో నిండిన దేశంగా ఉన్నది. ఇంతవరకూ దేశంతాలూకు గొప్పదనం చెప్పబడింది. ఇక "వానవర్ నాడు- నిత్యసూరుల పరవిభూతి (శ్రీవైకుంఠం)" అని తి.వా.మొ.3-9-9లో ఆళ్వారు సాదించినట్లుగా, ఈ దేశపు అధిపతులుగా ఉండే నిత్యసూరులను "ఆపూరితే" అన్నంతవరకూ ఉన్న వాక్యంచేత చెప్పుతున్నది. (సనకవిధి శివాదిభిరపి అచిన్త్యస్వభావైశ్వర్యైః) బ్రహ్మ ధ్యానమొక్కదానిలోనే మునిగియుండి సృష్టి, స్థితిసంహారములైన కర్మలో అభినివేశం లేనివారు గనుక, "బ్రహ్మభావనానిష్ఠులు" అని చెప్పబడే సనకులు, సనందనులు, సనత్కుమారులు అనబడే మునులు, సృష్టి, స్థితి, సంహారములనే కర్మలలో పూర్తిగా అభినివేశమున్నవారుగనుక, "కర్మభావనానిష్ఠ"లైన బ్రహ్మ, శివుడు మొదలైన దైవాలుకూడా తలుచుకొనటానికి(ఇలా ఉంటుంది అని అనుకోవటానికి) కూడ సాధ్యంకాని మహాత్మ్యములు గలవారుఈ నిత్యసూరులు. (నిత్యసిద్ధైః) ఈ లోకంలో కర్మబంధములు గలవారై

అనన్తైః భగవదానుకూల్యైకభోగైః దివ్య పురుషైః మహాత్మభిః ఆపూరితే, తేషామపి ఇయత్పరిమాణం, ఇయదైశ్వర్యం ఈదృశస్వభావమితి పరిచ్ఛేత్తుమ్ అయోగ్యే దివ్య

ఒకప్పుడు ముక్తినిపొందిన ముక్తులవలె ఏదో ఒకప్పుడు పరమాత్ముడిని పొందినవారుకాక, సర్వకాలాల్లోనూ ఎప్పుడూకూడా సర్వేశ్వరుడి అనుభవాన్ని పొందుతున్నవారు గనుక నిత్యసూరులని పేరు పొందినవారు. (అనన్తైః) ఈవిధంగా ఉండే నిత్యసూరులకు ఇంతమంది అని ఒక సంఖ్యలేదు అంటే లెక్కలేనంతమంది అని అర్థం. "అన్తమ్" అనేపదం నాశాన్నికూడా సూచిస్తుంది గనుక వీరికి నాశము లేదు అని చెప్పుతున్నట్టుగాకూడ చెప్పవచ్చు. (భగవదానుకూల్యైకభోగైః) ఎల్లప్పుడును భగవదనుభవమే తమకి సమస్తముగా గలవారు ఈ నిత్యసూరులు. (దివ్యపురుషైః) కర్మభూమియైన ఈ లోకంలో ఎప్పటికిని కర్మవశ్యులై జన్మించనివారు వీరు అని అర్థం. (మహాత్మభిః) మొదటి చూర్ణికలో "తత్ప్రాప్తయే" అనే పదాన్ని వివరించినపుడు 14వ పేజీలో ఉట్టంకించబడిన 176వ ప్రమాణమైన స్తోత్రరత్న శ్లోకముప్రకారమును, "ఒరు మానొడియుమ్ పిరియాన్- ఒకక్షణకాలంలో ఒకభాగమైనా విడిచి ఉండడు" అని తి.వా.మొ.10-7-8లో చెప్పినట్లుగను, సర్వేశ్వరుడుకూడా వీరితో క్షణకాలవిశ్లేషాన్నికూడా సహించలేని గొప్పదనం గలవారు వీరందరూ. (ఆపూరితే) శూన్యంగా ఏమాత్రపు స్థలభాగంకూడా ఉండకుండా పూర్తిగా వీరిచేత నిండియున్న దేశమీ శ్రీవైకుంఠం. ఈ దేశం బ్రహ్మ మొదలైనవారిచేత ఇంతమాత్రము అని దాని విస్తీర్ణతగాని మాహాత్మ్యంగాని చెప్పబడటానికి తగినట్లుగా ఉంటుందా? అంటే - వారిచేతకూడా పరిమితి చెప్పబడటం సాధ్యంకాదు అంటున్నారు తరువాత- (తేషామపి) తమని ఇతరులు ఇటువంటివారు, ఇంత గొప్పవారు అని పరిమితితో చెప్పటానికి సాధ్యంకానివిధంగానున్న వీరికి కూడ. (తేషామపి) అసంఖ్యాకంగా ఉన్న వారిలో ఎవరైనా ఒకరిచేత ఇంతది , ఇటువంటిది అని చెప్పటానికి సాధ్యమౌతుందా అంటే, వారిలో ఎవరిచేతాకూడా పిరిమితులతో చెప్పబడటానికి సాధ్యంగాకుండా ఉంటుంది. ఈ పదం "పరిచ్ఛేత్తుం అయోగ్యే" (పరిచ్ఛేదించటానికి సాధ్యంకాని లోకంలో) అన్నపదాలతో అన్వయిస్తున్నది. ఈవిధంగా పరిచ్ఛేదించటానికి సాధ్యం కాకుండా ఉన్న అంశాలు ఏవి? అంటే, (ఇయత్ పరిమాణం) పొడవు, వెడల్పు, ఎత్తు వైశాల్యం మొదలైన మితులు ఇంత, ఇంత అని చెప్పటానికి సాధ్యంకాకుండా ఉన్నది అని అర్థం. (ఇయదైశ్వర్యమ్) ఇందులోనున్న సంపద ఇంత అనిగాని ఇంతమాత్రం అనిగాని చెప్పటానికి సాధ్యంకాదు అని భావం. (ఈదృశస్వభావం) దీని గొప్పదనాలు ఇటువంటివి అని చెప్పసాధ్యంకానివి అని భావం. (ఇతి పరిచ్ఛేత్తుం అయోగ్యే) పొదవువెడల్పులు, సంపద, గొప్పదనం మొదలైనవాటిలో ఇటువంటిది అని ఏవిధంగానూ పరిచ్ఛేదించి చెప్పటానికి సాధ్యం కాదు అని అర్థం. (దివ్యావరణశతసహస్రావృతే)ఈలోకంలో కనబడే ప్రాకారాలకంటే, చాలి విశేషమైనవై, అప్రాకృతమైన నూరువేల ప్రాకారాలు గలది ఆ దేశం. ఏవిధమైన దుఃఖంగాని కష్టంగాని లేనటువంటి ఈ దేశంలో ప్రాకారాలెందుకు? అంటే,

196. "పురం హిరణ్మయీం బ్రహ్మా వివేశాపరాజితా(మ్)" తై.ఆర.1-28)

(అపరాజిత అని పేరుగల సువర్ణమయమైన నగరంలో బ్రహ్మం ప్రవేశించినది) అని వేదంలో చెప్పబడినట్లుగా, సావలోకచక్రవర్తియైన పరమాత్మ వేంచేసియున్న రాజధానిగనుక, నగరానికి తగిన లక్షణాలన్నీ దీనికీ కావాలి. అంతే కాక,

197. తతస్త్వహం చోత్తమచాపబాణదృక్సిద్ధోఽభవం తత్ర స యత్ర లక్ష్మణః ।
అతన్ద్రిభి ర్జ్ఞాతిభిరాత్తకార్ముకై ర్మహేన్ద్రకల్పం పరిపాలయంస్తదా ॥ (రా.అ.87-23)

(ఆ తరవాత, (లక్ష్మణుడిమీద అతిశంకగల గుహుడనే) నేను మంచి వింటిని బాణాలను ధరించి, (నామీదకూడా అతిశంకతో) సావధానులై, ధనుర్ధారులైన నా వారితోకలసి మహేంద్రుడివంటి రాముడిని లక్ష్మణుడికి దగ్గరగా నిలిచి రక్షిస్తూన్నాను.) అని శ్రీరామాయణంలోనూ, "మల్లాణ్డ తిణ్తోళ్ మణివణ్ణా ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు- చాణూరాది మల్లులను జయించిన దృఢమైన భుజములు గలవాడా! నీ ఎఱ్ఱని శ్రీపాదాల సౌందర్యానికి, తిరుక్కాప్పు-

ఆవరణశతసహస్ర-ఆవృతే, దివ్యకల్పకతరు- ఉపశోభితే, దివ్యోద్యానశతసహస్రకోటిభిః ఆవృతే, అతిప్రమాణే, దివ్యాయతనే, కస్మింశ్చిత్ విచిత్ర (దివ్య) రత్నమయే దివ్యాస్థానమణ్డపే, దివ్య రత్నస్తంభశతసహస్రకోటిభిః ఉపశోభితే దివ్యనానారత్నకృతస్థలవిచిత్రితే, దివ్యాలంకారా-లంకృతే, పరితః పతితైః పతమానైః పాదపస్థైశ్చ నానాగంధవర్ణైః దివ్యపుష్పైః శోభమానైః దివ్యపుష్పోపవనై రుపశోభితే, సంకీర్ణపారిజాతాది కల్పద్రుమోపశోభితైః అసంకీర్ణైశ్చ కైశ్చిత్ అన్తస్థపుష్పరత్నాదినిర్మితదివ్యలీలామణ్డప శతసహస్రకోటిశోభితైః సర్వదా అనుభూయమానై రపి అపూర్వవదాశ్చర్యమావహద్భిః క్రీడాశైలశతసహస్రైరలంకృతైః, కైశ్చిత్ నారాయణ

రక్షణ", "పల్లాణ్డుమ్ పరమాత్మనై చ్చూక్న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే – ఎన్నో సంవత్సరాలు భగవానుడిని చుట్టూచేరి మంగళాశాసనం చేసే భాగ్యాన్ని పొందుతారు " అని తిరుప్పల్లాణ్డులోనూ చెప్పినట్లు సేన మొదలైనవి లేకపోయినప్పటికీ, అమితమైన ప్రేమచేత అతిశంకిస్తున్నవారై, రక్షించేవాడైన సర్వేశ్వరుడినే రక్షించుకొనేవారుగదా అక్కడున్న నిత్యసూరులు. అందుచేతనే అక్కడ ఎన్నో ప్రాకారాలుండటంలో దోషమేమీ లేదుగదా! ఈవిధంగా రక్షించటానికి ఎన్నో ప్రాకారాలున్నా, భోగ్యతలేకుండానే ఉంటుందా? అంటే, (దివ్యకల్పకతరూపశోభితే) ఈ లీలావిభూతిలోనున్న స్వర్గాది ప్రదేశాల్లో ఉన్న కల్పకవృక్షంలాగకాకుండా, అప్రాకృతమైన కల్పకవనములతో చాల భోగ్యంగా ఉంటుంది. (దివ్యోద్యానశతసహస్రకోటిభిరావృతే) పిరాట్టిమారులకున్నూ, శ్రీవైకుంఠనాథుడికిన్నీ క్రీడించటానికి తగిన అనేకమైన నందవనములతో పరివృతమైనది. (అతిప్రమాణే) ఇంత వెడల్పు, పొడవు, ఎత్తు అని చెప్పటానికి సాధ్యంకానివిధంగా ఉంటుంది. (దివ్యాయతనే) ఈవిధంగా నున్న శ్రీవైకుంఠమనే భగవానుడి రాజధానిలో.

(కస్మింశ్చిత్) ఆ నగరంలో ఒకచోట (విచిత్ర రత్నమయే) పలురకాలైన ఆశ్చర్యకరమైన, రత్నాలు పొదగబడిన. (దివ్యాస్థానమణ్డపే) అందరికీ దర్శనమిచ్చే దివ్యమణిమంటపంలో. (దివ్యరత్నస్తంభశతసహస్ర-కోటిభిరుపశోభితే) ఎన్నో వేలమాణిక్యములతోచేసిన స్తంభాలతో అలంకరించబడినదై. (దివ్యనానారత్నకృతస్థల విచిత్రితే) పలువిధములైన అప్రాకృత మానిక్యములచేత నిండిన ఆశ్చర్యకరమైన ప్రదేశములు గలదియై. (దివ్యాలంకారాలంకృతే) దివ్యమైన చాందినీ, దానిని నిలబెట్టే సాధనము, స్తంభములచేత నిలబెట్టబడిన శయ్యాది అలంకారములచేత అలంకరించబడినదై, (పరితఃపతితైః) నాలుగుదిశలలోనూ విస్తరించి (పతమానైః) పడుచున్నటు వంటి (పాదపస్థైశ్చ) చెట్లపైగల (నానాగంధవర్ణైః) పలువిధములైన సుగంధములతో, వర్ణములలో నున్న (దివ్యపుష్పైః శోభమానైః) ఇటువంటి అప్రాకృతమైన పుష్పములచేత శోభించుచున్న ప్రకాశించుచున్న (దివ్యపుష్పోపవనైః ఉపశోభితే) నగరంలో నాలుగుప్రక్కలా నిండుగా నిలచియున్న వృక్షసంఘాతములచేత (సంకీర్ణపారిజాతాది కల్పద్రుమోపశోభితైః) పారిజాతము, సంతానము,హరిచందనము మొదలైన నిండుగానున్న వృక్షములతో కూడిన సామాన్యమైన కల్పకవృక్షములచేత ప్రకాశిస్తున్న (అసంకీర్ణైశ్చ కైశ్చిత్) ఒకదానితో ఒకటి కలిసిపోయి విడదీయటానికి సాధ్యంకానివిధంగా లేని అనగా విడివిడిగానున్న కొన్ని వృక్షములచేత (అంతస్థపుష్పరత్నాదినిర్మిత దివ్యలీలామణ్డపశతసహస్రకోటి శోభితైః) వృక్షములవరుసలలో అమరియున్న పుష్పమండపములు, మానిక్యమండపములు మొదలైన అనేకక్రీడాస్థలములచే అలంకరింపబడిన (సర్వదా అనుభూయమానైరపి అపూర్వవదాశ్చర్యమావహద్భిః) సర్వదా అనుభవించియున్నను, ఎప్పటికప్పుడే నిత్యనూతనముగా అనుభవించినట్లు ఆశ్చర్యకరమైయున్నట్టి. (క్రీడాశైలశతసహస్రాలంకృతైః) అనేకసహస్రములైన క్రీడాపర్వతములచే అలంకరించ బడినదై (కైశ్చిత్ నారాయణదివ్యలీలా అసాధారణైః) కొన్ని నందవనములు పెరియపిరాట్టి(లక్ష్మీదేవి) మొదలైన

దివ్యలీలాసాధారణైః సాధారణైశ్చ కైశ్చిత్ శుకశారికామయూరకోకిలాదిభిః, కోమలకూజితైః ఆకులైః దివ్యోద్యాన శతసహస్రకోటిభిః ఆవృతే. మణిముక్తాప్రవాళకృతసోపానైః దివ్యా-మలామృతరసోదకైః దివ్యాండజవరైః అతిరమణీయదర్శనైః అతిమనోహరమధురస్వరైః (ఆకులైః) అన్తస్థముక్తామయ దివ్యక్రీడాస్థానోపశోభితైః దివ్యసౌగంధికవాపీశతసహస్రైః దివ్యరాజహంసావళీవిరాజితైః ఆవృతే నిరస్తాతిశయ- ఆనందైకరసతయా చ ఆనన్త్యాచ్చ ప్రవిష్టాన్ ఉన్మాదయద్భిః క్రీడోద్దేశైః విరాజితే, తత్రతత్రకృతదివ్యపుష్పపర్యంకోపశోభితే, నానా

పిరాట్టిమారుల అందమైన క్రీడలకే తగినదైయుండును. "పద్మవనాలయా" (తామరలతటాకమును వాసస్థానముగా గలది) అని లక్ష్మీదేవిని ఇచ్చట చెప్పుట మిగతా పిరాట్టిమారులకును ఉపలక్షణము. (సాధారణైశ్చ కైశ్చిత్) ఇంకా మరికొన్ని నందవనాలు పెరుమాళ్ళు పిరాట్టిమారులు ఇద్దరికిని సాధారణమైనవిగా ఉంటాయి. (శుకశారికా-మయూరకోకిలాదిభిః) చిలుకలు, శారికలు., (కోకిలలో ఒకరకమైన చిన్నపక్షులు. వీటిని పూవై అని తమిళంలో అంటారు.) నెమళ్ళు, కోకిలలు మొదలైన పక్షులచేత. వీటిలో శుకం అనే పదం పచ్చటి చిలుకలని చెప్తుంది. శారిక అంటే పూవై అనబడే ఒకరకమైన కోకిలని చెప్తుంది. ఆదిశబ్దంచేత హంసలు, కురుగుపక్షులు మొదలైన నానారకములైన పక్షులను చెప్తున్నది. (కోమలకూజితైః ఆకులైః)మధురమైన స్వరముగల పక్షులతో నిండియున్న. (దివ్యోద్యాన శతసహస్రకోటిభిః ఆవృతే) ఇటువంటి నూరువేలకోట్ల తోటలచేత పరివేష్టితమైనదై. (మణిముక్తాప్రవాళ కృతసోపానైః) ముత్యములు, రత్నములు, పగడములు మొదలైనవాటిచేత ఏర్పాటు చేయబడిన అందమైన సోపానములతోనున్న, (దివ్యామల అమృత రస ఉదకైః) అప్రాకృతములు, దోషరహితములును అమృతమువలె నిండుగానున్న జలములతోనున్న జలప్రదేశములు చుట్టును గల. ఈ లీలావిభూతిలో మనము చూచుపదార్థములు దోషములుగలవి, నశించుస్వభావము గలవిగను ఉండును. అచ్చటనున్న సమస్తమును అప్రాకృతములు గనుక, దోషరహితములును నాశము లేనివిగను ఉండునని దివ్యశబ్దము చెప్పుచుండుటచే పలుసారులు ఈ దివ్య అను పదము ప్రయోగించబడుచున్నది.

(దివ్యాణ్డజవరైః) అప్రాకృతమైన విశేషమైన పక్షులచేత. (అతిరమణీయదర్శనైః) కంటికి అందంగా కనబడేవి, (అతిమనోహరమధురస్వరైః) చాలమనస్సుకు ఆహ్లాదకరమైన స్వరముల మాధుర్యముగల. ఈ రెండును పక్షులకు విశేషణము. ఇక జలప్రదేశములన వర్ణిస్తున్నారు- (అన్తస్థముక్తామయదివ్యక్రీడాస్థానుపశోభితైః) లోపలయున్న ముత్యములచేత కట్టబడిన క్రీడాస్థలములతో ప్రకాశించుచున్నవై, (దివ్యసౌగంధికవాపీశతసహస్రైః) అప్రాకృతమైన ఎఱ్ఱకలువలుగల జలములతో నిండియున్న నూరువేల కొలనులతో (దివ్యరాజహంసావళీవిరాజితైః ఆవృతే) చుట్టును వెనుక చెప్పబడిన కొలనులు శుద్ధసత్వముగల రాజహంసల వరుసలతో ప్రకాశించుచున్న (నిరస్తాతిశయ ఆనందైకరసతయా చ), ఇంతకంటె ఎక్కువైనది మరొకటి లేని ఆనందమై, అంతులేని భోగ్యతగలదియై యుండుటచే (ఆనన్త్యాచ్చ) అనంతమగుటచేతను, (ప్రవిష్టానున్మాదయద్భిః) అచటికి ప్రవేశించినవారిని భోగ్యతచే చాల అభినివేశముపొందునట్లు చేయు, (క్రీడోద్దేశైః విరాజితే) ఇటువంటి క్రీడాప్రదేశములతో ప్రకాశించుచున్నదై (తత్ర తత్ర కృతదివ్యపుష్పపర్యంకోపశోభితే) ఆయాస్థలములలో చేయబడిన పుష్పశయ్యలచేత అలంకరింపబడినదై (నానాపుష్పాసవాస్వాదమత్తభృంగావళీభి రుద్గీయమాన దివ్యగాంధర్వేణ ఆపూరితే) పలురకములైన పుష్పములలోనున్న తేనెను త్రాగి, దానిచే మత్తెక్కియున్న తుమ్మెదలగుంపులచేత పాడబడుచున్న మంచి గానముచేత నిండియున్నదై (చందనాగరుకర్పూరదివ్యపుష్పావగాహిమందానిలాసేవ్యమానే) చందనము, అగరు, కర్పూరము అందమైన పూవులు - వీటిలో ప్రవేశించి అక్కడి సువాసనలను తోడ్చుకొని వస్తున్న చల్లని మలయమారుతముచేత

పుష్పాసవాస్వాదమత్తభృంగావలీభి రుద్గీయమాన దివ్యగాంధర్వేణ ఆపూరితే, చందనాగరు-కర్పూరదివ్యపుష్పావగాహిమందానిలాసేవ్యమానే, మధ్యే(దివ్య)పుష్పసంచయవిచిత్రితే, మహతి దివ్యయోగపర్యంకే అనంతభోగిని, శ్రీమద్వైకుంఠైశ్వర్యాది దివ్యలోకం ఆత్మకాన్త్యా విశ్వం ఆప్యాయన్త్యా, శేషశేషాశనాది సర్వపరిజనం భగవతః తత్తదవస్థోచితపరిచర్యాయాం ఆజ్ఞాపయన్త్యా, శీలరూపగుణవిలాసాదిభిః ఆత్మానురూపయా శ్రియాసహ ఆసీనం, ప్రత్యగ్రోన్మీలితసరసిజసదృశనయనయుగళం, స్వచ్ఛనీలజీమూతసంకాశం అత్యుజ్జ్వల పీతవాససం, స్వయాప్రభయా అతినిర్మలయా అతిశీతలయా స్వచ్ఛయా మాణిక్యాభయా

విశేషించబడి, (మధ్యే పుష్పసంచయవిచిత్రితే) మధ్యన చెదరిన పూవులతో ఆశ్చర్యకరమైనదైయున్న. వెనుకటి మూడు వాక్యఖండములును తరువాతి మూడు వాక్యఖండములతో అన్వయిస్తాయి. (మహతి దివ్యయోగ(భోగ)పర్యంకే)పెద్దదైన దివ్యమైన భోగపర్యంకమ(శయ్య)యిన, (అనన్తభోగిని) శ్రీఅనంతునిమీద. భోగశబ్దము పాముశరీరాన్ని చెప్తుంది. "భోగీ" అంటే పాము. శ్రీశేషుడనే పాముమీద అని అర్థం.

ఈ విధంగానున్న శయ్యమీద పెరియపిరాట్టియైన లక్ష్మీదేవితోకూడి ఎలా వేంచేసియున్నాడో తరువాత చెప్తున్నారు. (శ్రీమద్వైకుంఠైశ్వర్యాది దివ్యలోకం) ఇటువంటి ఐశ్వర్యంగల వైకుంఠమనే దివ్యలోకాన్ని. (ఆత్మకాన్త్యా) తన తేజస్సుతో. (విశ్వం ఆప్యాయయన్త్యా) అంతటికీ అందాన్ని తెచ్చి (శేషశేషాశనాది సర్వపరిజనం) అనంతుడనే ఆదిశేషుడు, సర్వేశ్వరుడి శేషప్రసాదాన్ని ఆరగించేవారుగనుక శేషాశనులు అని పేరు పొందిన సేశేశులు అని చెప్పబడే విష్వక్సేనులు మొదలైన దాసులందరిని. (భగవతస్తత్తదవస్థోచిత పరిచర్యాయాం ఆజ్ఞాపయన్త్యా) సర్వేశ్వరుడికి ఆయా అవస్థలకి తగిన కైంకర్యాలలో నియమింస్తూన్నటువంటిదై. "తేవిమారావార్ తిరుమకళ్ పూమియేవ మన్ఱమరర్ ఆట్చెయ్‌వార్– తన అందానికీ గొప్పతనానికీ తగియున్న దేవేరియైన లక్ష్మీదేవియు, సమస్తమైన విభూతికిని అభిమానియైన భూదేవిన్నీ, ఆపైన నప్పిన్నపిరాట్టిన్నీ నియోగిస్తూండగా కైంకర్యం చేసేటటువంటి నిత్యసూరులు" అని తి.వా.మొ. 8–1–1లో ఆళ్వారు సాదించేరుగదా!. (శీలరూపగుణవిలాసాదిభిః ఆత్మానురూపయా) శీలగుణంచేత ఉపలక్షణపద్ధతిలో చెప్పబడిన సౌందర్యాది దివ్యాత్మగుణాలు, "రూపగుణ" అని చెప్పబడిన సౌందర్యాది రూపగుణాలు, విలాసం అనబడే కోమలత్వాదులచేత సర్వేశ్వరుడికి చాల చక్కగా అమరిన (శ్రియాసహాసీనమ్) లక్ష్మీదేవితో కలసి వేంచేసియున్న (సర్వేశ్వరుడిని) (ప్రత్యగ్రోన్మీలిత సరసిజసదృశనయనయుగళం) అప్పుడే వికసించుతున్న తామరపూష్పంవలె ఉన్న దివ్యనేత్రద్వయం గల, స్వచ్ఛనీలజీమూతసంకాశం) స్వచ్ఛమైన వర్షాకాలమేఘంవలె ఉన్నటువంటివానిని. (అత్యుజ్జ్వలసీతవాససం) చాలా ఉజ్జ్వలంగా వెలిగిపోతున్న తిరుపీతాంబరమును ధరించినవాడిని (స్వయా ప్రభయా) తన కాంతి(తేజస్సు) చేతనే. తరువాతి నాలుగు పదాలూ ఆ ప్రభతాలూకు గొప్పతనాన్ని చెప్తున్నాయి. (అతినిర్మలయా స్వచ్ఛయా)చాలా స్వచ్ఛంగా ఎట్టి మాలిన్యమూ లేకుండానున్న, (మాణిక్యాభయా) మాణిక్యంవంటి కాంతిగలది ఆ ప్రభ. (కృత్స్నం జగత్ భాసయంతం.) అటువంటి కాంతిచేత లోకాన్నంతటినీ ప్రకాశింపజేస్తున్న సర్వేశ్వరుడిని. తరువాతి పదం సర్వేశ్వరుడి లావణ్యమనే తిరుమేనిసౌందర్యాన్ని వర్ణిస్తున్నది. (అచింత్యదివ్యాద్భుత) ఆ లావణ్యం ఎవరిచేతనూ ఊహించటానికి కూడా అందనిదీ, అప్రాకృతమైనదీ, అత్యాశ్చర్యకరమైనదీ. (నిత్యయౌవన స్వభావలావణ్యమయ అమృతసాగరం) ప్రాకృతశరీరాలకి ఉన్న ముసలితనంవంటి అవస్థలు లేనిదై, ఎల్లప్పుడూ యౌవనప్రాయంలోనే ఉండి సహజమైన లావణ్యంతో నున్న తిరుమేని సౌందర్యమనే అమృతసాగరం అయినవాడిని. (అతిసౌకుమార్యాత్ ఈషత్ప్రస్విన్నవదాలక్ష్యమాణ లలాలటఫలకదివ్యాలకావళీ విరాజితం) చాల మృదువైనదిగనుక చిగురువలె ఉండే నుదురుమీద దోబూచులాడుతున్న ముంగురులతో (కేశపాశాలచేత) వెలిగిపోతున్నాడు ఆయన. తరువాత

కృత్స్నం జగత్ భాస్యన్తం అచిన్త్యదివ్య అద్భుత- నిత్యయౌవనస్వభావలావణ్యమయామృత-

ఉన్న ఏడు పదాలతో ఎనిమిదవ వాక్యఖండం యామునులు ప్రసాదించిన స్తోత్రరత్నం 33,34,35శ్లోకాలలో ఉన్నదే. "వాటి అర్థాన్ని స్తోత్రభాష్యంలో చూడవలెను" అని పెరియవాచ్చాన్‌బిళ్ళై సాయించేరు. వారి స్తోత్రరత్నభాష్యాన్ననుసరించి వాటి అర్థం ఇక్కడ వ్రాయబడుతున్నది. (ప్రబుద్ధ ముగ్ధాంబుజచారులోచనం) అని ఆరంభించి (ఉన్నసం) అనే పదంవరకూ "కోళిత్తైత్తామరై" (తి.వా.మొ. 9-10-9) అనే పాశురంలో నమ్మాళ్వారులు వర్ణించిట్లు తిరుముఖంలో నున్న అవయవాల సౌందర్యపు చేర్తిని అనుభవిస్తున్నారు. (ప్రబుద్ధ) దాసులతో కలిసి ఉండటంచేత వికసించినవి ఆ దివ్యనేత్రాలు. (ముగ్ధ) కళ్ళలో ఒక అసాధారణమైన కొత్తదనాన్ని చెప్తున్నది. తిరుప్పావైలో "కిణ్కిణియై చ్చెయ్‌త తామరైప్పూప్పోలే అఙ్గణిరణ్డుమ్ కొణ్డు" అని చెప్పినట్లుగా అప్పుడే వికసించడం ప్రారంభమైన తామరవంటి కొత్తదనం చెప్పబడుతున్నదని చెప్పవచ్చు. "పేదుఱు ముకమ్ చెయ్‌తు- తనకి కలిగిన ప్రీతిని ముఖంలో కనిపించుతూ" అని తి.వా.మొ. 9-9-9లో చెప్పినట్లు దాసులతో చేరటంచేత కలిగిన ఆనందాతిశయంవల్ల కలిగిన క్రొత్త అందాన్ని చెప్పుతున్నదని అనవచ్చు. (అంబుజచారులోచనం) తామరవంటి అందమైన దివ్యనేత్రాలుగలవాడిని. ఇటువంటి తామరని ఉపమానంగా చెప్పటం కుదరకపోవటం చేత ఆ తామరకంటె అందంగా ఉండే ఉపమేయమైన నేత్రాలనే చెప్తున్నారు.

"పాపం హరతి యత్ పుంసాం స్మృతం సంకల్పనామయమ్।
తత్ పుణ్డరీకనయనం విష్ణోర్ద్రక్ష్యామ్యహం ముఖమ్ ॥ (వి.పు. 5-17-4)

(ఏ తిరుముఖమండలం తలుచుకొనగానే మనుష్యులపాపన్ని తొలగించుతుందో, ఆశ్రితుల సంకల్పానుసారంగా ఏర్పాటు అవటం, తామరలవంటి దివ్యనేత్రాలుగలదిన్నీ అయిన విష్ణువుయొక్క ఆ తిరుముఖమండలాన్ని నేను దర్శించబోతున్నాను.) అని దాసులు ఆశించే దివ్యనేత్రాలుగదా! (సవిభ్రమభ్రూలతమ్) దగ్గరగా ఉండే లతవంటి కనుబొమలు గలవాడిని. "మన్నియ శీర్ మదనన్ కరుప్పుచ్చిలైకొల్ - సౌందర్యాదిగుణములుగల మదనుడి చెరుకల విల్లుగదా!" అని తి.వా.మొ. 7-7-4లో చెప్పినట్లుగా, దాసులవిషయంలో ప్రేమంతా కనబడే విధంగా దగ్గరగా చేరియున్న భ్రువములు గలవాడిని. "తన్ కైచ్చార్‌ఙ్గమతువే పోల్ పురువమట్టమఴకియ - ఈ కనుబొమలను చూస్తూంటే ముఖంమీద ఉండవలసిన ఈ కనుబొమలు శార్ఙ్గమనేవిల్లుగా చేతిలో ఉన్నాయే అనిపిస్తున్నదట." అని నాచ్చియార్ తిరుమొళి 14-6లో ఆండాళ్ తల్లి సర్వేశ్వరుడి శార్ఙ్గాన్ని ఆయన భ్రువములకు ఉపమానంగా సాదించినదిగదా! (ఉజ్జ్వల అధరం) చాల అందమైన తిరువధరములు గలవాడిని. స్వామియొక్క అధరాలని వర్ణిస్తూ నమ్మాళ్వారు తి.వా.మొ. 7-7-3లో ఇలా అంటున్నారు - వాలియతోర్ కనికొల్? వినైయాట్టియేన్ వల్‌వినైకొల్? కోలన్తిరళ్ పవళక్కొఴున్తొణ్డఙ్గొలో? అఱియేన్, నీలనెడుముకిల్‌పోల్ తిరుమేనియమ్మాన్ తొణ్డైవాయ్ ఏలుమ్ తిశైయుళెల్లామ్ వన్దు తోన్ఱుమ్ ఎన్ ఉయిర్‌క్కే- విలక్షణమైయున్న ఒక (దొండ)పండా? అయ్యో దాన్ని అనుభవించలేని పాపం చేసిన నా అనుభవాన్ని ప్రక్కకి త్రోసివేసేవిధంగా రూపుదాల్చి వచ్చిందా నా పాపం? లేక అందమైన పగడాల తుండమా? తెలియటం లేదు! నీలంగా ఉన్న పెద్దమేఘంవంటి తిరుమేని గల ఆ స్వామియొక్క దొండపండురంగులోనున్న అధరాలు చూసిన దిక్కులన్నీ నా బ్రతుకునే నశింపజేయటానికి వచ్చినట్లు కనబడుతున్నదే" అని ఈ అధరాలకి ఉపమానంగా ఏదీ లేదుగనుక వేటివేటినో చెప్పేరు. (శుచిస్మితం) పరిశుద్ధమైన చిరునవ్వుతోనున్న వాడిని. ఈ చిరునవ్వునే "కోలనఱుమ్ పవళచ్చెన్దువర్ వాయినిడైకోమళవెళ్ళి ముళప్పోల్ శిల పల్లిలక - అందమైన మంచి పగడంవంటి ఎఱ్ఱగానున్న అధరాలలో సుకుమారమైన వెండిదంతాలవలె మెరిసిపోతున్న కొన్ని దంతాలు ప్రకాశిస్తూండగా" అని పెరియాళ్వారు పెరియా.తి.మొ. 1-5-9లోను, "వెణ్ మిన్నుకొల్ అన్ఱి ఎన్నావియడుమ్ అణిముత్తంగొలో- తెల్లని మెరుపేమో! లేక నా ప్రాణాలని బాధిస్తున్న ముత్యాలవరుసా? ఏమో తెలియటంలేదు" అని నమ్మాళ్వారు తి.వా.మొ. 7-7-5లోనూ అత్యభినివేశంతో సాదించేరుగదా! (కోమలగణ్డమ్) అందమైన కపోలాలుగలవాడిని. అనుభవించేవారి మనస్సులను ఆర్ద్రపరుస్తూ

సాగరం అతిసౌకుమార్యాత్ ఈషత్స్వేదవత్ ఆలక్ష్యమాణలలాటఫలకదివ్యాలక- ఆవలీ విరాజితం, ప్రబుద్ధముగ్ధాంబుజచారులోచనం సవిభ్రమభ్రూలతం, ఉజ్జ్వలాధరం, శుచిస్మితం కోమలగణ్డం ఉన్నసం ఉదగ్ర-పీన-అంస-విలంబి-కుండల-అలకావలీ-బంధుర కంబు కంధరం, ప్రియా-అవతంస-ఉత్పల కర్ణభూషణ శ్లథ అలకాబంధ విమర్ద శంసిభిః ఆజానువిలంబిభిర్భుజైః విరాజితం, అతికోమలదివ్యరేఖా అలంకృత ఆతామ్రకరతలం దివ్యాఙ్గుళీయక విరాజితం, అతికోమల నఖావలీ విరాజితం అతి(ను)రక్తాంగుళీభిః అలంకృతం తత్క్షణోన్మీలిత పుణ్డరీక సదృశ చరణయుగళం, అతిమనోహర కిరీట మకుట

అతిమృదువైనవి ఆ కపోలాలు(బుగ్గలు). (ఉన్నసం) ఎత్తుగానున్న ముక్కుగలవాడిని. ఈ నాసికనే "మాట్టుయర్ కఱ్పకత్తిన్ వల్లియో? కొఴున్దో- మొలిచి చుట్టుపక్కలబాగా పెరిగిన అతికోమలమైన కల్పకవల్లియా? లేక దాని చిగురా? ఏమీ తెలియటం లేదు" అంటూ నమ్మాళ్వారు ఈ నాసికతో తమ అనుభవాన్ని తి.వా.మొ. 7-7-2లో సాదించేరు. (ఉదగ్ర-పీన-అంస-విలంబి-కుండల-అలకావలీ-బంధుర కంబుకంధరం) బాగుగా పెరిగి బలముగానున్న భుజములవరకును వ్రేలాడు కుండలములచేతను, ముంగురులచేతను సౌందర్యమును పొందినదిగను, మూడు మడతలతోనున్న కంఠముగలవానిని, (ఆజాను- విలంబిభిః)మోకాలువరకును వ్రేలాడునవి. ఇది పురుషోత్తమలక్షణంకదా! (ప్రియా-అవతంస-ఉత్పల-కర్ణభూషణ- శ్లథ-అలకాబంధ విమర్ద శంసిభిః) లక్ష్మీదేవియొక్క చెవులనెడి నీలోత్పలపుష్పము, కర్ణభూషణములు సర్వేశ్వరుడి కొంచెంగా కదలుతున్న ముంగురులైనవి తాకుతూన్న (చతుర్భిః భుజైః విరాజితం) నాలు దివ్యభుజాలతో ప్రకాశిస్తున్నవానిని.

(అతికోమలదివ్యరేఖాలంకృత ఆతామ్ర కరతలమ్) కోమలములై, చాల అందంగా ఉండే అప్రాకృతమైన రేఖలతో తామరపుష్పం, శంఖం, చక్రం, కల్పకవృక్షం లత,అంకుశం, వజ్రాయుధం అనేవాటిని శ్రీహస్తాలలో కలిగియున్నవాడిని. (దివ్యాఙ్గుళీయకవిరాజితం) దివ్యమైన చేతివ్రేళ్లకు అలంకరించబడిన ఉంగరములతో ప్రకాశిస్తున్నవాడిని. (అతికోమలనఖావళీవిరాజితం) చాలమృదువైన నఖముల వరుసగలవాడిని. (అనురక్తాం-గుళీభిః అలంకృతం) ఎఱ్ఱగానున్న దివ్యమైన వ్రేళ్ళతో అందంగా మెరిసిపోతున్నవాడిని. (తత్క్షణోన్మీలిత పుండరీకసదృశ చరణయుగళమ్) అప్పుడే వికసిస్తున్న తామరపుష్పంవంటి రెండు శ్రీపాదాలుగలవాడిని. (అతిమనోహర.....భూషణైః భూషితం) చూసేవారికి మనస్సుకి ఆహ్లాదాన్ని కలిగించే కిరీటం, మొదలైన తిరువాభరణాలతో అలంకరింపబడినవాడిని. (కిరీట మకుట) కిరీటం మకుటం అనే ఈ రెండూ శిరోభూషణాలలో ఉన్న రెండు వేరువేరుభాగాలని చెప్పవచ్చు. కిరీటానికి మీదిభాగంలో విరాజిల్లుతున్న మణి, పింఛము మొదలైనవి ఉండి కరీటానికే ఒక శోభని తెచ్చే మకుటం అనే పేరుగల ఆభరణవిశేషం. లేదా కిరీటం అనే పేరుగల శిరోభూషణం అని కూడా చెప్పవచ్చు. (చూడా) ఆ శిరోభూషణంమీద పొదిగిన చుట్టు. (అవతంస) శ్రీకర్ణపుష్పం (మకరకుండల) చెవులకి వ్రేలాడే కుండలములు మకరాకారంలో ఉన్నవి. (గ్రైవేయక) కంఠాభరణం, (హార) దివ్యమైన వక్షస్థలంమీద అలంకరించబడే పలురకాలైన హారాలు - ముత్యాలహారం, పగడాలహారం మాణిక్యాల హారం మొదలైనవి (కేయూర) భుజాలకి అలంకరించే కంకణాభరణం. (కటక) ముంజేతులకు అలంకరించే కంకణం. (శ్రీవత్స) మరెవరికీ లేనిదీ ఈయనకే చెందినదీ అయిన వక్షస్థలంమీది పుట్టుమచ్చ. (కౌస్తుభ)వక్షస్థలంమీద ఉన్న నీలమాణిక్యపతకం. (ముక్తాదామ) ముత్యాలహారం, (ఉదరబంధన)నడుముమీదిభాగానికి అలంకరించే ఆభరణం. (పీతాంబర) బంగారురంగులోనున్న పట్టువస్త్రం (కాఞ్చీగుణ) నడుముకు అలంకరించే మొలత్రాడు అనే ఆభరణం. (నూపుర) గజ్జెలు, (ఆదిభిః) ఇటువంటి ఇంకా ఎన్నో ఆభరణాలచేత. (అలంకరించబడినవాడు) "పలపలవే ఆబరణం" అని తిరువాయ్ మొఴి 2-5-6లో ఆళ్వారుచేత వర్ణించబడినట్లుగా ఉన్న ఆభరణాలు. (అత్యన్తసుఖస్పర్శః) ఈ ఆభరణాలన్నీ తిరుమేనిని నొక్కేవీ, గీసుకునేవీ కాకుండా అతిమృదువగా ఉండి సుఖంగా ఉంచేవి. తిరుమేనికి పూవుల అలంకరణవలె ఉండేవి సుఖాన్ని, ఆనందాన్నీ కలిగించేవి. (దివ్యగంధైః) అప్రాకృత

చూడా అవతంస మకరకుండల గ్రైవేయక హారకేయూర కటక శ్రీవత్స కౌస్తుభ ముక్తాదామ ఉదరబంధన పీతాంబర కాఞ్చీగుణ నూపురాదిభిః

అత్యన్తసుఖస్పర్శైః దివ్యగంధైః భూషణైః భూషితం, శ్రీమత్యా వైజయన్త్యా వనమాలయా విరాజితం, శంఖ, చక్ర, గదా అసి శార్ఙ్గాది దివ్యాయుధైః సేవ్యమానం, స్వసంకల్పమాత్ర అవక్లుప్త జగజ్జన్మస్థితిధ్వంసాదికే శ్రీమతి విష్వక్సేనే న్యస్తసమస్త- ఆత్మైశ్వర్యం, వైనతేయాదిభిః

మైన సుగంధాలు గలవిగా ఉండే (భూషణైః భూషితమ్) ఇటువంటి దివ్యాభరణాలుగా రూపుదాల్చినవారు గనుక వీరందినీ దివ్యాభరణాళ్వారులు అని చెప్పటం ఉన్నది. (శ్రీమత్యా వైజయంత్యా వనమాలయా విరాజితం) సుందరమైన వైజయంతి అనే పేరుగల వనమాలతో ప్రకాశిస్తున్నవాడిని. (శంఖ చక్ర గదాసి శార్ఙ్గాది దివ్యాయుధైః సేవ్యమానం) పెల్లుబికే ప్రేమచేత, చెరుపే దగ్గరకు రాలేకుండా ఉన్నటువంటి పరమపదంలోకూడా "ఎప్పుడు ఏ ప్రమాదకరమైన చెరుపు ఎదురౌతుందో" అనే భయంతో ఎల్లవేళలా యుద్ధసన్నద్ధములై ఉండిన శంఖం, చక్రం, నందకమనే ఖడ్గం, శార్ఙ్గమనే ధనుస్సు, గద – ఈ పంచాయుధాది దివ్యాయుధాలై ఉన్న నిత్యసూరులచేత పరివేష్టించబడి మంగళాశాసనం చేయబడుతున్నవానిని.

తరువాతి వాక్యఖండంతో నిత్యసూరులలో శ్రేష్ఠులైన విష్వక్సేనులనబడే సేనముదలియారుల వైలక్షణ్యాలని సాదిస్తున్నారు. (స్వ సంకల్పమాత్ర అవక్లుప్త జగజ్జన్మ స్థితి ధ్వంసాదికే) తలుచుకున్నంతమాత్రంచేతనే స్థావరజంగమ రూపమైన సమస్తపదార్థాలనీ సృష్టించటం, రక్షించటం, సంహరించటం మొదలైన సమస్తకార్యాలనీ చేయగలవారిని. "జగత్"అని స్థావర(కదలని) జంగమ(కదలుతూండే)పదార్థాలతో నిండిన అండంలో ఉండే వస్తువులు ఇక్కడ ఈ పదంచేత చెప్పబడుతున్నాయి. అండం, దానికంటే ముందరిదైన ప్రకృతి, మహత్తు మొదలైనవాటిని సృష్టించే సమష్టిసృష్టి సర్వేశ్వరుడు ఒక్కడికే చెందినది గనుక "నిత్యముక్తులకి జగద్వ్యాపారం లభించదు అని చెప్పే బ్రహ్మసూత్రంతో వైరుధ్యం లేదు. వ్యష్టిసృష్టులని బ్రహ్మాదులచేత వీరు చేస్తారని భావం. వీరి(విష్వక్సేనుల) మంత్రంలోకూడా "విశ్వసృజే" (లోకాన్ని సృష్టించేవారికి) అనే పదం ఉన్నది. (శ్రీమతి విష్వక్సేనే) కైంకర్యైశ్వర్యానికి పెట్టిపుట్టిన సేనముదలియారులమీద. (న్యస్త సమస్త ఆత్మైశ్వర్యం) తమయొక్క సమస్తమైన నియమనైశ్వర్యాన్నీ ఉంచినటువంటివాడిని. స్తోత్రరత్నం 42వ శ్లోకంలో ఆళవందారుకూడా వీరి మహత్వాన్ని ఈవిధంగానే సాయించేరు.

పెరియతిరువడి అనే గరుత్మంతుడు మొదలైన నిత్యసూరిసమూహంచేత సేవించబడిన ప్రకారం తరువాతి వాక్యఖండంచేత చూపుతున్నారు. (వైనతేయాదిభిః) వైనతేయుడు అని చెప్పబడే గరుత్మంతుడు మొదలైన నిత్యసూరి జనాలచేత. ఆదిశబ్దంతో ఏనుగు ముఖంగల గజముఖులు (గజాననులు) సింహముఖంగల సింహాననులు మొదలైన పారిషదాద్యులు, కుముదులు, చండులు మొదలైన గణనాయకులు మొదలైనవారు చెప్పబడుతున్నారు. ఇకపైనున్న పదాలు వీరందరి మహత్తులనీ వర్ణిస్తున్నాయి. (స్వభావతో నిరస్త సమస్త సాంసారిక స్వభావైః) ముక్తులవలె ఒకనాటినుంచీ కాకుండా నిత్యులైనవాళ్లు తామున్నంతకాలమంతాకూడా సంసారులకి ఉన్న అన్ని హేయతలలో ఏవీ లేనివాళ్ళు. (భగవత్ పరిచర్యాకరణయోగ్యైః) సర్వేశ్వరుడి తిరువడిగళుల కైంకర్యం చెయ్యటానికి పెట్టి పుట్టినవాళ్ళయి. (భగవత్పరిచర్యైకభోగైః) భగవత్కైంకర్యం తప్ప తమని నిలబెట్టగలిగినది వేరొకటి లేనివారయిన (నిత్యసిద్ధైః) ఎప్పుడూ ఉండేనిత్యసూరులచేత (అనన్తైః) వీళ్ళు 'ఇంతవరకు' అని లెక్కతో పూర్తిచెయ్యాలనుకున్నా కైంకర్యం చెయ్యటంఆపలేనివారు అని భావం. (యథాయోగం సేవ్యమానం) సర్వేశ్వరుడు ఉన్న దశలన్నింటిలోనై వాటికి తగినవిధంగా ఈ నిత్యసూరులచేత సేవింపబడే ఆయనను.

(ఆత్మభోగేన అనుసంహిత పరాదికాల దివ్యామల కోమలావలోకనేన విశ్వం ఆహ్లాదయన్తం) తన కటాక్షంచేత సమస్తచేతనులను ఆనందింపజేస్తున్న అతడిని అని అర్థం. (ఆత్మభోగేన అనుసంహిత) అని సమస్త వస్తువులనూ ఆనందింపచేయటం స్వామియైన తన ప్రయోజనంగా భావించేవాడని చూపుతున్నది. (పరాదికాల) అని ఈ

స్వభావతో నిరస్త సమస్త సాంసారిక స్వభావైః భగవత్ పరిచర్యాకరణ యోగ్యైః భగవత్ పరిచర్యైకభోగైః నిత్యసిద్ధైః అనన్తైః యథాయోగం సేవ్యమానం

ఆత్మభోగేనఅనుసంహితపరాతికాలదివ్యామల కోమల అవలోకనేన విశ్వం ఆహ్లాదయన్తం ఈషత్ ఉన్మీలిత ముఖామ్బుజ-ఉదర వినిర్గతేన దివ్యాననారవిన్ద శోభాజనకేన దివ్యగాంభీర్య ఔదార్య (సౌందర్య) మాధుర్యాది అనవధికగుణగణవిభూషితేన అతిమనోహరదివ్య భావగర్భేణ దివ్యలీలాలాప- అమృతేన అఖిలజనహృదయాన్తరాణి ఆపూరయన్తం, భగవన్తం

అనుసంధానం కాలతత్త్వమున్నంతవరకూ నడుస్తుందని చూపుతున్నది. ఇకతరువాత కటాక్షం గొప్పతనాన్ని మహత్తుని చెప్తున్నది. (దివ్య) చాల విశేషమైన కటాక్షం. (అమల) చేతనులు చేసే దోషాలని తలుచుకొనికూడా కలతచెందని కటాక్షం. అవలోకనశబ్దం కటాక్షాన్ని చెప్తుంది. (విశ్వం ఆహ్లాదయంతం) సమస్తవస్తువులనీ వెనక చెప్పిన కటాక్షంతో ఆనందింపజేస్తున్నవానిని. తరువాత "ఆపూరయన్తం" అన్నంతవరకూ సర్వేశ్వరుడి వాగమృతాన్ని వర్ణిస్తున్నారు. (ఈషదున్మీలిత ముఖాంబుజోదరవినిర్గతేన) మొదట వాగమృతం బయటపడే స్థలాన్నివర్ణిస్తున్నారు. కొంచెంకొంచెంగా విచ్చుకొంటున్న ముఖపద్మం మధ్యనుంచి బయటికి వస్తున్నటువంటి (దివ్యాననారవింద శోభాజనకేన) అందమైన తిరుముఖపద్మానికి, ముఖ్యమైనదిగా ఉన్న తిరువధరములకు ఆభరణంతో అలంకరించినట్లుగా అందంగా ఉండేటట్లున్న మధురమైన ఈ వాగమృతం. (దివ్యగాంభీర్య ఔదార్య మాధుర్యాది అనవధిక గుణగణవిభూషితేన) అందమైన, గంభీరమైనదీ పెద్ద స్వరం, సంపదలని ఉదారంగా ప్రసాదించే స్వభావం, మాధుర్యం మొదలైన దయాది అనంతములైన గుణగణాలచేత అలంకరించబడినదిగా ఉన్న వాగమృతం. (అతిమనోహర దివ్య భావగర్భేణ) మనసును చాలా ఆర్ద్రపరిచేది, అందమైన భావాలుగలదీ అయిన వాగమృతం. (దివ్యలీలాలాపామృతేన) ఇటువంటిమహదానందాన్ని కలిగించే వాక్కులనే అమృతంచేత (అఖిలజన హృదయాన్తరాణి ఆపూరయన్తం) అందరియొక్క మనస్సులను పూర్తిగా నింపేటటువంటి (భగవన్తం నారాయణం) ఈవిధంగా హేయతలకి ప్రత్యనీకుడై కల్యాణగుణాలకి ఏకైకమైన స్థానమైనవాడుగనుక "భగవాన్" అనబడే నారాయణుని. (ధ్యానయోగేన దృష్ట్వా) మనసుతో చూచి సేవించి. "ధ్యానయోగేన దృష్ట్వా" అని యోగశబ్దాన్ని చెప్పటంచేత భక్తియోగాన్ని అనుష్ఠించి దాని ప్రయోజనంగా మనస్సులో కలిగే ప్రత్యక్షసమానాకారదర్శనాన్ని చెప్పినట్లుగా ఉన్నది. "మొదటి చూర్ణికలో "శరణం అనువ్రజేత్" అని ప్రపత్తి చేసినట్లు చెప్పినదానికి ప్రయోజనం లేదా?" అంటే అలా కాదు, ప్రపత్తి చేసినవారికికూడ సర్వేశ్వరుడు ఆవిధంగా మానసికంగా ప్రత్యక్షసమానాకారమైన దర్శనాన్ని ప్రసాదిస్తాడు. దాన్నే చెప్తున్నది అని గ్రహించవలెను. (ధ్యానయోగేన) అన్నది భక్తియోగంచేత మనస్సులో ప్రత్యక్షసమానాకారదర్శనంవలెనే అనిఅర్థం వస్తున్నది. అలాకాకపోతే రెండవ చూర్ణికలో, తన ఆత్మోజ్జీవనానికి ప్రతిదినమూ ఈవిధంగా అనుసంధించవలెను అని చెప్పిన అనుసంధానం పక్వమై రూపుదాల్చిప్రకాశించే సేవని "ధ్యానయోగేన దృష్ట్వా" అని చెప్పినట్లుగా గ్రహించవలెను.

ఇక "ఆశాం వర్ధయిత్వా" అన్నంతవరకూ ఇతడు సర్వేశ్వరుడికి కైంకర్యం సర్వదా చేయాలనే ఆశను వృద్ధిపరిచే ప్రకారం చెప్పబడుతున్నది. (భగవతో నిత్యస్వామ్యం ఆత్మనో నిత్యదాస్యం చ యథావస్థితం అనుసంధాయ) వెనుక 169వ ప్రమాణమైన విష్ణుతత్త్వశ్లోకం ప్రకారం సర్వేశ్వరుడు ఎల్లవేళలా స్వామిగానూ జీవాత్మ ఎల్లప్పటికీ ఆయనకి దాసుడుగానూ స్వభావసిద్ధంగానే ఉన్నటువంటి సంబంధాన్ని తెలిసికొని. ఇక ఈ సంబంధజ్ఞానంచేతనూ, వెనుకచెప్పిన సాక్షాత్కారంచేతనూ కైంకర్యం చెయ్యటానికి కలిగే మనోరథాన్ని వర్ణించబడుతున్నది. (కదా) "ఆరోజు ఎప్పుడు వస్తుందో" అని తొందరతో ఎదురుచూస్తున్నారు. (అహం) తప్పిపోని ఉపాయమైన సర్వేశ్వరుడు వశపడియున్నందున లాభమైన కైంకర్యంచెయ్యటంలో తొందరపడుతున్న నేను. (భగవంతం నారాయణం) నేను నాలస్యాన్ని ఓర్చుకొనలేనివిధంగా ఉన్న కల్యాణగుణాలుగల భగవానుడిగను

నారాయణం ధ్యానయోగేన దృష్ట్వా, (తతః) భగవతః నిత్యస్వామ్యం, ఆత్మనః నిత్యదాస్యం చ యథావస్థితం అనుసంధాయ,

కదా అహం భగవంతం నారాయణం మమ నాథం మమకులదైవతం మమ కులధనం

నాతో సర్వవిధసంబంధములూ గల నారాయణుడు గదా ఆయన! (మమ నాథం) నాకు ప్రాప్యమైన స్వామియైన వాడుగదా! (మమ కులదైవతం) సర్వస్వామిగా కాకుండా "ఎందై, తన్నై, తందై" అని తిరుప్పల్లాండులో చెప్పినట్లు మా కులానికే పరంపరగా వస్తూన్న దైవమైయున్నవాడుగదా ఆయన! (మమ కులధనం) నావంశానికే ఆపదలో ఉపకరించే పెట్టుబడిగానున్న వాడు ఆయన. (మమ భోగ్యం) నాకు అతిప్రియమైన భోగ్యమైనవాడు. (మమ మాతరం) నన్ను కడుపులో పెట్టుకొని నాకు ప్రియమైనదాన్ని చేసేవాడుగదా! (మమ పితరం) సృష్టించిన తండ్రిగా నన్ను పుట్టించినవాడై నాకు హితాన్ని చేసేవాడాయన ! (మమ సర్వం) 99వ ప్రమాణమైన సుబాలోపనిషద్వాక్యంలో చెప్పబడినట్లుగానున్నూ, శరణాగతిగద్య 7వ చూర్ణికలో చెప్పినట్లుగను "శేలేయ్ కన్నియరుమ్ పెరుఞ్జెల్వముమ్ నన్మక్కళుమ్ మేలాత్తాయ్‌తందైయుమ్ అవరే ఇనియవారే – విలక్షణమైన నేత్రములుగల భోగ్యలైన స్త్రీలున్ను, దానికి ఉపకరించే అపరిమితమైన సంపదయు, గుణవంతులైన సంతానమున్నూ, ప్రేమించే తల్లితండ్రులును ఇంకా సమస్తమున్నూ అయినవారు వారే" అని తి.వా.మొ.5-1-8లో నమ్మాళ్వారు సాదించినట్లుగా, ఇక్కడ అనుక్తములైన సమస్తమూ నాకు తానే అయియున్నవాడు ఆయనగదా! (సాక్షాత్కరవాణి చక్షుషా) కొంచెం ముందుగా చెప్పిన ప్రత్యక్షసమానాకారమానసికసాక్షాత్కారంవలె కాకుండా,

198. తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః। దివీవ చక్షురాతతమ్ ॥ (ఋ.అష్ట.1-2-7)

తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే విష్ణోర్యత్ పరమం పదమ్॥(సామ.3-18-2-4)

(విష్ణువుయొక్క ఆ పరమపదాన్ని నిత్యసూరులు సర్వదా సేవస్తూంటారు; ఆ పరమపదం సమస్తాన్నీ ప్రకాశింపజేసేవాడును, పరమాకాశంలో ఉండేవాడున్నూ లోకానికంతటికీచక్షుస్సైనవాడున్నూ అయిన సూర్యుడివలె ప్రకాశమున్నది. విష్ణువుయొక్క ఏ పరమపదం ఉన్నదో, అందులో మేధావులున్ను, స్తుతించటమే స్వభావంగా గలవారును, జాగృతులగానున్నవారును అయిన నిత్యసూరులు ప్రకాశించుచున్నారు) అనే వేదవాక్యం ప్రకారంమున్నూ, "కణ్డు కొణ్డు ఎన్ కణ్ణిణైకళ్ ఎన్ఱుకొలో కళిక్కుం నాళ్ – నా రెండుకళ్ళూ విచ్ఛేదంలేకుండా సేవించుకుంటూ ఆనందించే రోజు ఎప్పుడో గదా!" అని పెరుమాళ్ తిరుమొళి1-1లో సాదించినట్లుగా నేను పరమపదానికి వెళ్ళి ఆయనని ప్రత్యక్షంగా సేవించటమెప్పుడో? (కదాహం భగవత్ పాదాంబుజద్వయం శిరసా ధారయిష్యామి)

199. కదా పునశ్శంఖరథాఙ్కుశకల్పక ధ్వజారవిందాంకుశవజ్రలాంఛనం।

త్రివిక్రమ! త్వచ్చరణాంబుజద్వయం మదీయమూర్ధానమలంకరిష్యతి॥ (స్తో.ర.31)

(త్రివిక్రముడిగా అవతరించిన స్వామీ! శంఖం, చక్రం కల్పకవృక్షం, ధ్వజం, పద్మం, అంకుశం వజ్రాయుధం – వీటిని చిహ్నాలుగా గల నీ శ్రీపాదతామరల ద్వంద్వం నా తలని ఎప్పుడు అలంకరించబోతున్నాయో?) అనిన్నీ "తళిర్‌పురైయుమ్ తిరువడి ఎన్ తలైమేలవే– చిగురులాగ అతికోమలమైన నీ శ్రీపాదాలు నా శిరస్సుని అలంకరించే వేంచేసి యున్నాయి, చూడండి ఎంత ఆశ్చర్యంగా ఉన్నది" (తి.నె.ఆం.1) అనిన్నీ చెప్పినట్లుగా నా స్వరూపానికి తగిన స్వామియొక్క అంతులేని మాధుర్యంగల శ్రీపాదతామరలను నేను శిరసాధరించటం ఎప్పుడో గదా! (కదాహం భగవత్ పాదాంబుజద్వయ పరిచర్యాశయా నిరస్త సమస్తేతరభోగాశః అపగత సమస్త సాంసారిక స్వభావః తత్పాదామ్బుజద్వయం ప్రవేష్యామి) సర్వేశ్వరుడి శ్రీపాదాలకి కైంకర్యం చేయాలనే రుచిచేత ఇతరవిషయాలని అనుభవించాలనే గాఢమైన కోరిక తొలగినవాడనై, రాగం (హేయమైన విషయాలమీది ఆశ) ద్వేషం(మంచి విషయాలమీద వ్యగ్రత) మొదలైన సమస్తలోకవ్యవహారపుఅలవాట్లు తమంతట తాముగా నజంచిపోయి, నేను ఎప్పుడు ఆ శ్రీపాదద్వంద్వాన్ని పొందుతానో? (కదా మాం భగవాన్ స్వకీయయాతిశీతలయా

మమ భోగ్యం మమ మాతరం మమ పితరం మమ సర్వం సాక్షాత్కరవాణి చక్షుషా, కదా అహం భగవత్ పాదాంబుజద్వయం శిరసా ధారయిష్యామి (సంగ్రహిష్యామి) (కదా అహం భగవత్పాదాంబుజద్వయపరిచర్యాచరణయోగ్యః (తదేకభోగః) తత్పాదౌ పరిచరిష్యామి) కదా అహం భగవత్ పాదామ్బుజద్వయపరిచర్యాశయా నిరస్త సమస్తేతర భోగాశః అపగత సమస్త సాంసారికస్వభావః తత్పాదాంబుజద్వయం ప్రవేష్యామి, కదా మాం భగవాన్ స్వకీయయా అతిశీతలయా దృశా అవలోక్య స్నిగ్ధగంభీరమధురయా గిరా పరిచర్యాయాం ఆజ్ఞాపయిష్యతి- ఇతి భగవత్పరిచర్యాయాం ఆశాం వర్ధయిత్వా, తయైవ ఆశయా తత్ప్రసాద- ఉపబృంహితయా భగవంతం ఉపేత్య, దూరాత్ ఏవ-భగవంతం శేషభోగే శ్రియాసహాసీనం వైనతేయాదిభిః సేవ్యమానం 'సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయ నమః' ఇతి ప్రణమ్య, ఉత్థాయ, ఉత్థాయ పునః పునః ప్రణమ్య, అత్యన్త సాధ్వసవినయావనతః భూత్వా, భగవత్పారిషదగణనాయకైః, ద్వారపాలైః కృపయా స్నేహగర్భయా దృశా అవలోకితః భూత్వా,

---

దృశా అవలోక్య స్నిగ్ధ గంభీర మధురయా గిరా పరిచర్యాయాం ఆజ్ఞాపయిష్యతి) పరమపురుషుడు తన అతిచల్లని నేత్రములతో కటాక్షించి ప్రీతిగల, గంభీరమైన, మధురమైన వాక్కులతో "ముకప్పే కూవి ప్పణికొళ్ళాయ్ - నీ సమక్షానికి పిలచి నాచేత కైంకర్యాన్ని స్వీకరించు" అని తి.వా.మొ.8-5-7లో ఆళ్వారులు సాయించినట్లుగా కైంకర్యంలో నన్ను నియమించటం ఎప్పుడు? (ఇతి భగవత్పరిచర్యాయాం ఆశాం వర్ధయిత్వా) అని ఈవిధంగా భగవత్కైంకర్యంమీద ఆశని పెంచి.

(తయైవ ఆశయా తత్ ప్రసాదోపబృంహితయా భగవంతం ఉపేత్య) సర్వేశ్వరుడియొక్కకృపచేత మున్ముందు ఒడ్లు తెంచుకొని పెరుగుతున్న ఆ ఆశతో ఆయనని సమీపించి. (దూరాదేవ భగవంతం శేషభోగే శ్రియా సహాసీనం ప్రణమ్య) "దూరాదేవ" అనే పదం ఈ వాక్యం చివరనున్న "ప్రణమ్య" అన్న పదంతో అన్వయించుతున్నది. "దూరంనుంచే ప్రణమిల్లి" అని అర్థం. ఎవరిని ఎలా నమస్కరించటం? అన్నవిషయాన్ని మిగతా పదాలు తెలుపుతున్నాయి. ఎవరికి ప్రణామంచెయ్యటం అంటే (భగవన్తం శేషభోగే శ్రియా సహాసీనం) తిరువనంతాళ్వానుల ఒడిలో లక్ష్మీదేవితో కలసి వేంచేసియున్నవాడిని, పెరియతిరువడి అనే గరుత్మంతుడు మొదలైన నిత్యసూరులచేత ఎల్లప్పుడూ సేవించబడే భగవానుడిని. ఎలా ప్రణామం చెయ్యాలి? అంటే (సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయ నమః ఇతి ప్రణమ్య, ఉత్థాయ, ఉత్థాయ, పునః పునః ప్రణమ్య) "పరివారమంతటితో చేరియున్న శ్రీమన్నారాయణుడికి సమస్కారం" అని దూరంగానే దండంపెట్టి. ఆతరువాతకూడా సర్వేశ్వరుడి దగ్గరకి చేరేంతవరకూ అత్యార్తిచేత మళ్ళీ మళ్ళీ ప్రణామం చేస్తూ వెళ్ళి. (అత్యన్తసాధ్వసవినయావనతో భూత్వా, భగవత్ పారిషదగణనాయకైః ద్వారపాలైః కృపయా స్నేహగర్భయా దృశావలోకితః భూత్వా) మిక్కిలిగానున్న మనోభయంచేత బట్టలను దగ్గరగా ముడుచుకొనటం, నోటిని కప్పుకొనటం మొదలైనవి చేస్తూ తలని వంచి నమస్కరించి, సర్వేశ్వరుడి పారిషదగణాలకి చెందినవారు, గణనాయకులైన సేనానాయకులు, ద్వారపాలకులైన వారిచేత ప్రేమగా,కరుణాపూరితాలైన నేత్రాలతో కటాక్షించబడి. (సమ్యక్ అభివందితైః తైరేవానుమతో భూత్వా భగవంతం ఉపేత్య, శ్రీమతా మూలమంత్రేణ "భగవన్! మాం ఐకాంతిక ఆత్యంతిక పరిచర్యాకరణాయ పరిగృహ్ణీష్వ" ఇతి యాచమానః ప్రణమ్య ఆత్మానం భగవతే నివేదయేత్) మనఃపూర్వకంగా ప్రణమిల్లిన వారిచేత అనుమతించబడి, శ్రీవైకుంఠనాథుడికి దగ్గరగా వెళ్ళిమూలమంత్రమైన తిరువష్టాక్షరాన్ని అనుసంధానం చేసుకొంటూ "సర్వేశ్వరా! దాసుడిని వేరొకదానిలో అభినివేశం చెందకుండా చేసి, కాలమంతాకూడా అంతులేని కైంకర్యం చేయటానికి కటాక్షించవలెను" అని ప్రార్థించేవాడై నమస్కరించి తనను సర్వేశ్వరుడికి సమర్పించుకొనవలె.

సమ్యక్ అభివందితైః తైరేవ అనుమతః భూత్వా, భగవంతం ఉపేత్య, శ్రీమతా మూలమంత్రేణ "భగవన్ మాం ఐకాన్తిక ఆత్యన్తిక పరిచర్యా కరణాయ పరిగృహ్ణీష్వ' ఇతి యాచమానః ప్రణమ్య ఆత్మానం భగవతే నివేదయేత్ ॥

4. తతో భగవతా స్వయమేవ ఆత్మసఞ్జీవనేన (అమర్యాదశీలవతా అతిప్రేమాన్వితేన) అవలోకనేన అవలోక్య, సర్వదేశ, సర్వకాల, సర్వావస్థోచితాత్యన్త శేషభావాయ స్వీకృతః

4. నాలుగవ చూర్ణికకి అవతారిక. వెనుక చెప్పినరీతిలో ప్రార్థించినప్రకారం సర్వేశ్వరుడిచేత స్వీకరించబడిన వాడై కైంకర్యం చేస్తూన్నాడు అంటున్నది ఈ చూర్ణిక.

వ్యా. (తతః) వెనుకటి చూర్ణికలో చెప్పబడినట్లుగా తనని సమర్పించుకొన్నతరువాత. (భగవతా) పరమపురుషుడిచేత. (స్వయమేవ) ఇతడు కోరుకొన్నట్లుగనే (ఆత్మసంజీవనేన అవలోకనేన) ఆత్మని ఉజ్జీవింపజేసే దృష్టితో. ఈరెండు పదాలకీ మధ్యన "అమర్యాదశీలవతా అతిప్రేమాన్వితేన"(అంతులేనిసౌశీల్యంచేతను, చాల ప్రేమతో కూడిన) అనే రెండు పదాలు పాఠాంతరంగా కనబడుతున్నాయి. అవి వ్యాఖ్యానంలో చెప్పబడలేదు. (అవలోక్య) కటాక్షించి. (సర్వదేశ సర్వకాల సర్వావస్థోచిత అత్యన్తశేషభావాయ) అన్నిదేశాల్లో అన్నికాలాల్లోనూ అన్నిదశలలోనూ తగినట్లుగా అంతులేని కైంకర్యంకొఱకు. (స్వీకృతః అనుజ్ఞాతశ్చ) స్వీకరించబడినవాడును, అనుమతించబడినవాడును అయి, (అత్యన్త సాధ్వస వినయావనతః) ఎక్కువగా కలిగిన భయంచేత, వినయంతో దించుకొనిన. ఇదివరకే వచ్చిన ఈ రెండు పదాలున్నూ తిరిగి వ్యాఖ్యానించబడలేదు. (కింకుర్వాణః కృతాఞ్జలిపుటః) స్వరూపానికి తగినట్టుగా చేతులు రెండూ జోడించి అంజలిచేసినవాడై (భగవన్తం ఉపాసీత)

112. "సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" (తై.ఆ.1-2)

(ముక్తుడు సమస్తకల్యాణగుణాలనూ, సర్వజ్ఞుడైన బ్రహ్మముతో కూడ అనుభవించుచున్నాడు) అని చెప్పినట్లుగా శ్రీవైకుంఠనాథుడి జ్ఞాము, శక్తి మొదలైన గుణాలను అనుసంధానంచేసి.

70. "ఏతత్ సామగాయన్నాస్తే । హా వుహా వుహా వు। అహమన్నమహమన్నమహమన్నమ్। అహమన్నాదో ऽహమన్నాదో ऽహమన్నాదః॥ (తై.భృ.10-6)

(ముక్తాత్మ (పరమాత్మని పొంది)ఈ సామను పాడుతున్నాడు-- హా వుహా వుహా వు; నేను పరమాత్మకు అన్నమై యున్నవాడిని; అన్నమైయున్నవాడిని; అన్నమైయున్నవాడిని. నేను (పరమాత్మయొక్క ఆనందమనే) అన్నమును తినువాడను, అన్నమును తినువాడను; అన్నమును తినువాడను) అనే సామగానం చేస్తూ, "అన్దమిల్ పేరిన్బత్తు అడియరోడు ఇరున్దమై - అనంతమైన మహానందంతో దాసులతోకూడి ఉండటం" అని తి.వా.మొ.10-9-11లో నమ్మాళ్వారు సాదించినట్లుగా సర్వేశ్వరుడినిసేవిస్తూన్నాడు అంటున్నారు.

5. అయిదవ చూర్ణికకు అవతారిక:- ముక్తుడికి వెనుకటి చూర్ణికలో చెప్పబడిన అనుభవంవలన కలిగిన ఆనందవెల్లువచేత, మరొకదానిలో దేనిలోనూ ఆసక్తిలేకుండా సర్వేశ్వరుడిని సర్వదా సేవిస్తూన్నాడు అంటున్నది ఈ చూర్ణిక.

వ్యా.- (తతశ్చ) ఆపైన. (అనుభూయమాన భావవిశేషః) సర్వేశ్వరుడి రక్షకత్వం (రక్షించే స్వభావం) మొదలైన గుణాలను అనుభవించినవాడై యుండి.

200. "తద్భావభావమాపన్న స్తతోऽసౌ పరమాత్మనా। భవత్యభేదీ భేదశ్చ తస్యాజ్ఞానకృతో భవేత్॥"(వి.పు.6.7.95)

(పరమాత్మయొక్క స్వభావములవంటి స్వభావములను పొందిన ఈ ముక్తుడు పరమాత్మతో(గుణాలవిషయంలో) భేదం లేనివాడైనాడు (ఇప్పుడు కనబడే) భేదం జ్ఞానంకంటె వేరైన కర్మచేత కలిగినది) అని చెప్పినట్లుగా, సర్వేశ్వరుడి స్వభావాలైన **అపహతపాప్మత్వం**(పాపములు లేనివాడుగా ఉండటం) **విజరత్వం**(ముసలితనం లేనివాడుగా ఉండటం), **విమృత్యుత్వం**(మరణంలేనివాడుగా ఉండటం) **విశోకత్వం**(దుఃఖంలేనివాడుగా ఉండటం) **విజిఘత్సత్వం**(ఆకలి లేనివాడుగా ఉండటం) **అపిపాసత్వం**(దాహంలేనివాడుగా ఉండటం), **సత్యకామత్వం**(స్థిరమైన

అనుజ్ఞాతశ్చ అత్యన్తసాధ్వసవినయావనతః కిఞ్కుర్వాణః కృతాఞ్జలిపుటః భగవన్తం ఉపాసీత॥

5. తతశ్చ అనుభూయమాన భావవిశేషః

నిరతిశయప్రీత్యా అన్యత్కిఞ్చిత్ కర్తుం ద్రష్టుం స్మర్తుం అశక్తః పునరపి శేషభావమేవ

కల్యాణగుణాలు కలిగినవాడుగా ఉండటం) **సత్యసంకల్పత్వం**(విఘ్నములు లేని సంకల్పంగలవాడుగా ఉండటం) అనే ఎనిమిది గుణాలను అనుభవిస్తూన్నవాడై అనే అర్థం చెప్పుకోవాలి. (నిరతిశయ ప్రీత్యా) సాటిగాని ఇంతకంటె గొప్పతనంగాని మరొకదానికి దేనికీలేని ఆనందంచేత. (అన్యత్‌కించిత్ కర్తుం, ద్రష్టుం స్మర్తుం అశక్తః)

201. ఏవముక్తా సముత్పద్య సీతా శశినిభాననా। ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కిఞ్చన ॥(రా.యు. 116-14)

(చంద్రుడితోసమానమైన ముఖముగల సీతాదేవి, హనుమచేత ఈవిధముగా చెప్పబడినదై, మహానందముతో అవరుద్ధయై(గొంతులో అడ్డుపడినట్లుగ) ఏమాటయు చెప్పలేదు) అని చెప్పినట్లుగా, సీతాదేవి రాముడి విజయవార్తని విన్నవెంటనే ఉన్మస్తకమైన ఆనందవెల్లువలో మునిగిపోయి నోటమాటరాక ఉండిపోయినట్లుగా, ఈ ముక్తుడుకూడ అతశయించిన ఆనందంచేత మరొకటి ఏమీ చేయటంగాని మరొకదాన్ని చూడటంగాని, తలుచుకొనటంగాని చేయలేనివాడై, అలాగ కాకుండా,

202. నోపజనం స్మరన్నిదం శరీరం (ఛాం. 8-12-3)

(జనాలకు దగ్గరగానుండే ఈ శరీరాన్ని అతడు చూచుట(తలచుకొనుట) లేదు) అని చెప్పినట్లు "ఈలోకంలో జీవితంలో ఎప్పుడూ చేసే చేతలు, చూపు, తలంపు అనేవాటిని వదలినవాడై" అని అర్థం చెప్పుకోవాలి. (పునరపి శేషభావమేవ యాచమానః) దాసత్వాన్ని ఇదివరకే పొందియున్నప్పటికీ, దాని ప్రీతిచేత అది స్థిరంగా ఉంటుందా అనే సందేహంచేత "మళ్ళా మళ్లా ఈ కైంకర్యభాగ్యం నశించకుండా స్థిరంగా ఉండవలెను" అని కోరి. (భగవన్తమేవ) శ్రీవైకుంఠనాథుడినే. (అవిచ్ఛిన్న స్రోతోరూపేణ అవలోకనేన) విచ్ఛేదంలేని ధారవలె ఉండే దృష్టిచేత (అవలోకయన్ ఆసీత) చూస్తూనే ఉండాలి. దర్శిస్తూనే ఉండవలెను. (అన్యత్ కించిత్ కర్తుం ద్రష్టుం స్మర్తుం అశక్తః) అనే వాక్యఖండానికి

203. "నాశ్నన్తి న పిబన్తి ఏతదేవామృతం దృష్ట్వా తృప్యన్తి" (ఛాం. 3-10)

(వారు తినుటయు లేదు, త్రాగను లేదు. అమృతమైన ఈ పరమాత్ముని దర్శించి ఆనందించుచున్నారు) అని చెప్పినట్లుగా ఈ లోకంలోనున్న అన్నం. పానం మొదలైనవాటిని లెక్కచేయకనే ఎల్లప్పటికిని దర్శించుతూనే ఉన్నాడు అనే అర్థం చెప్పాలి.

6. ఆరవ చూర్ణికకు అవతారిక:- చివరి చూర్ణిక అయిన ఈ ఆరవ చూర్ణికలో "కైంకర్య సామ్రాజ్యానికి పట్టాభిషిక్తుడయ్యే రాజై ప్రీతిగా జీవిస్తున్నాడు" అని చెప్పి పూర్తి చేస్తున్నారు.

వ్యా:- (తతో భగవతా స్వయమేవ ఆత్మసఞ్జీవనేన అవలోకనేన అవలోక్య సస్మితం ఆహూయ) "అమ్మాన్ ఆళ్ళిప్పిరాన్ అవనెవ్విడత్తాన్ యానార్ - చక్రధారియై ఆశ్రితులను అనుభవింపజేసే మహోపకారకుడును, నిరుపాధికస్వామిన్నీ అయిన ఆయన, అపరిచ్ఛిన్నమైన జ్ఞానంగల నిత్యసూరులుకూడా ఇంత అని ఒక పరిమితితో ఆయనను అనుభవించటానికి లేనివిధంగా దగ్గరకి చేరలేనంత విలక్షణుడు; నేనైతే - ఈ విషయంలో కృత్రిమమైన మాటలు మొదలైనవి చెప్పే అతి క్షుద్రుడినైన నేను) అని తి.వా.మొ. 5-1-7లోచెప్పినట్లుగా ఈ చేతనుడు తనకు అనాదికాలంగా ఉంటూవస్తూన్న క్షుద్రత్వాన్ని తలుచుకొని దూరంగా తొలగుతూండగా, సర్వేశ్వరుడు ఏంచేసేడో చెప్తున్నది ఈ వాక్యం. అంటే, అందమైన దివ్యనేత్రాలతో చూసిన చూపుతో ఈ ముక్తుడు పరవశుడైయేటట్లుగా చల్లని చూపుతో "నేనే నాకు ఈశ్వరుడు అని అనాదికాలంగా భావిస్తున్నవాడిని, నేను దేవరవారికి దాసుడిని అని విన్నవించి, ఆశ్చర్యకరంగా నానీడలో చేరిపోవటమైందే" అని అత్యానందంచేత చిరునవ్వుతో,

204. "గుహేన సార్ధం తత్రైవ స్థితోస్మి దివసాన్ బహూన్। ఆశయా యదివా రామః పునః శబ్దాపయేదితి॥"

(రా.అ. 59.3)

యాచమానః భగవన్తమేవ అవిచ్ఛిన్న స్రోతోరూపేణ అవలోకనేన అవలోకయన్ ఆసీత ॥

6. తతో భగవతా స్వయమేవ ఆత్మసఞ్జీవనేన అవలోకనేన అవలోక్య, సస్మిత మాహూయ, సమస్తక్లేశాపహం నిరతిశయ సుఖావహం ఆత్మీయం శ్రీమత్పాదారవింద యుగళం శిరసి కృతం ధ్యాత్వా అమృతసాగరాన్తర్నిమగ్నసర్వావయవః సుఖమాసీత॥

ఇతి శ్రీవైకుంఠగద్యం సమాప్తమ్

భగవద్రామానుజమునిభిరనుగృహీతం

గద్యత్రయం సమాప్తమ్

("రాముడు మళ్ళీ పిలుస్తాడేమో" అనే ఆశతో గుహుడితోబాటుగా అక్కడే ఎన్నోరోజులు ఉన్నాను) అని సుమంత్రుడు వినాలని ఆశించిన అందమైన గంభీరమైన వాక్కుతో ఈ ముక్తుడిని పిలచి. ఇక రాబోయే వాక్యాలు సర్వేశ్వరుడి శ్రీపాదకమలాల శ్లాఘ్యతని భోగ్యత్వాన్నీ చెప్తున్నాయి. (సమస్తక్లేశాపహం) సంసారంలో ఈ జీవుడు అనుభవించిన సమస్తమైన దుఃఖాలనీ తొలగించేది ఈ శ్రీపాదద్వంద్వం. (నిరతిశయసుఖావహం) అంతులేని ఆనందాన్ని ఇవ్వగలది ఈ శ్రీపాదద్వంద్వం. (ఆత్మీయం)పరమపురుషుడైన తనది. (శ్రీమత్) అనంతమైన మాధుర్యంగలది (పాదారవిందయుగళం) శ్రీపాదకమలద్వంద్వాన్ని (శిరసీకృతం ధ్యాత్వా) తన శరస్సుమీద సర్వేశ్వరుడు పెట్టినట్లుగా ధ్యానం చేసి. (అమృతసాగరాన్తర్నిమగ్న సర్వావయవః సుఖం ఆసీత) ఆనందమనే అమృతసాగరంలో పూర్గిఆ ములిగిన సమస్తమైన అవయవములు గలవాడై సుఖంగా ఉంటాడు. ***ఈ గద్యం అంతటితోనూ చెప్పబడిన తాత్పర్యం– సర్వేశ్వరుడినే ఉపాయంగా నిశ్చయించుకొనటమనే ప్రపత్తిని రక్షకంగా స్వీకరించి త్రిగుణమయమైన ప్రకృతిమండలాన్ని వదలి అప్రాకృతమై శుద్ధసత్వమయమైన పరమపదానికి వెళ్ళి నిత్యసూరులసమూహంచేత సేవించబడుతున్న శ్రీవైకుంఠనాథుడిని పొంది, ఆయనని ప్రార్థించి కైంకర్యాన్ని పొంది ఆత్మ ఉన్నంతవరకూ – అంటే నిత్యమూ బ్రహ్మానందంగలవాడై యుంటాడు ముక్తుడైన చేతనుడు.***

శ్రీవైకుంఠగద్యవివరణం సంపూర్ణము.

పెరియవాచ్చాన్బిళ్ళై వ్యాఖ్యానాన్ని అనుసరించి

శ్రీకృష్ణస్వామి అయ్యంగార్ రచించిన గద్యత్రయవివరణానికి

శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యపరమాణువు

శ్రీభాష్యం శ్రీనివాసరామానుజదాసుడు చేసిన ఆంధ్రీకరణము సమాప్తము.